ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
హైదరాబాద్

fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Khammam, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

4-9-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 214 పేజీలు: 10+4 వెల: 6.50

భారత్ అమెరికా బంధం ఏకపక్షమే: ట్రంప్
5లో

పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించిన బెల్జియం

## స్థానిక ఎన్నికలు నవంబరుకు వాయిదా?



### హైకోర్టును గడువు కోరనున్న సర్కార్
### రిజర్వేషన్ల ప్రక్రియలో జాప్యమే కారణం

**హైదరాబాద్,సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** స్థానిక సంస్థల ఎన్నికలు మరింత ఆలస్యం కానున్నాయి. నవంబరు నెలాఖరులో జరిగే అవకాశం ఉందని తెలిసింది. ఈ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్‌ల ప్రక్రియ అమలు ఆలస్యం కానుండడంతో తమకు మరింత గడువు కావాలని హైకోర్టును ప్రభుత్వం అభ్యర్థించనున్నట్టుగా తెలిసింది. ఇప్పటికే బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌లను అమలు చేయాలని భావించిన రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిసి బిల్లును ఆమోదించుకొని రాష్ట్రపతికి పంపించగా ప్రస్తుతం ఢిల్లీలో ఆ బిల్లు పెండింగ్‌లో ఉంది. దీనిపై పలుమార్లు ఢిల్లీకి సిఎం, మంత్రులు, ఎంపిలు వెళ్లి విన్నవించినా, ధర్నా చేసినా ఇప్పటివరకు దానిపై అతీగతి లేదు. దీంతో కోర్టు ఇచ్చిన సమయం ఈ నెలాఖరు వరకు ఉండడంతో రెండు రోజులక్రితం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించి, గత ప్రభుత్వం 50 శాతం రిజర్వేషన్‌లు మించకుండా తెచ్చిన చట్టాలకు సవరణ చేసింది. అందులో పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 285(ఏ), మున్సిపల్ చట్టం 2019 లోని సెక్షన్ 29కు సవరణలు చేస్తూ ప్రభుత్వం ఈ రెండు బిల్లులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి వాటిని >>2

# ఇక 5% 18% శ్లాబులే

### జీఎస్టీలో 12%, 28% శ్లాబులు తొలగిస్తూ సామాన్యులపై పన్నీటి జల్లు కురిపించిన సీతారామన్



సిమెంటు, టీవీలు



సిగరెట్లు

- 90 శాతం నిత్యావసరాలన్నీ 5% శ్లాబ్‌లోకి
- సిమెంట్, టీవీలు 18% లోకి
- ప్రాణాధార, కేన్సర్ ఔషధాలపై జిఎస్టీ నిల్
- లగ్జరీ ఉత్పత్తులు, సిగరెట్, పొగాకుపై 40% పన్ను
- జీవితబీమా, హెల్త్ పాలసీలు జిఎస్టీ నుంచి తొలగింపు
- 22 నుంచి కొత్త శ్లాబ్‌లు అమలులోకి
- జిఎస్టీ మండలి సమావేశం అనంతరం ప్రకటించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** జీఎస్టీలో ప్రవేశపెట్టిన కొత్త సంస్కరణలు ఈనెల 22వ తేదీనుంచి అమలులోనికి రానున్నాయి. ఇకపై జీఎస్టీలో ఉన్న నాలుగు శ్లాబ్‌ల స్థానంలో కేవలం రెండే రెండు శ్లాబ్‌లు ఉంటాయనికేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రకటించారు. కేవలం 5శాతం, 18శాతం శ్లాబులు మాత్రమే ఉంటాయని వెల్లడించారు. దీనితో ఇప్పటివరకూ ఉన్న 12శాతం, 28శాతం శ్లాబ్‌లను రద్దుచేసామన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా సామాన్య మద్యతరగతి జనావళికి ఊతం ఇచ్చే నిర్ణయాలు ఎక్కువ ఉన్నాయి. జీవితబీమాపై పూర్తిగా జీఎస్టీని తొలగించారు. వ్యక్తిగత, ఆరోగ్య, టర్మ్, జీవిత బీమాలపై జీఎస్టీని పూర్తిగా తొలగించిన కేంద్రం తాజాగా సిమెంట్‌పై జీఎస్టీని ప్రస్తుతం ఉన్న 28 శాతంనుంచి 18శాతానికి కుదించారు. 33 ప్రాణాధార ఔషధాలపై జీఎస్టీ పూర్తిగా రద్దుచేసారు. ఎరువులు, వ్యవసాయరంగ ఉత్పత్తులపై ఐదుశాతం మాత్రమే జీఎస్టీ అమలవుతుంది. 56వ జీఎస్టీ మండలి సమావేశం అనంతరం వివరాలను ఆమె మీడియాకు >>2

## నాన్నా! మీ చుట్టూ కుట్రలు చూడండి..



### నన్ను బయటకు పంపడం దానిలో భాగమే

- రామన్నకు, మీకు ప్రమాదం పొంచి ఉంది..
- సిరిసిల్లలో ఓడించాలని హరీష్ మొదట్లోనే పన్నాగం
- విమానంలో రేవంత్ కాళ్లుపట్టుకున్న హరీష్
- సామాజిక తెలంగాణ నా లక్ష్యం..
- మీడియాతో చిట్‌చాట్‌లో కవిత

### బిఆర్‌ఎస్, ఎమ్మెల్సీకి కవిత రాజీనామా
#### సిఎం రేవంత్, హరీష్ కుట్రవల్లే కెసిఆర్‌పై సిబిఐ కేసు: కవిత

**హైదరాబాద్, సెప్టెంబరు 3,ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, హరీష్‌రావు కుట్రల వల్లే కెసిఆర్‌పై సిబిఐ కేసు వచ్చిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. భారత రాష్ట్ర సమితి నుంచి సస్పెండ్ చేసిన నేపథ్యంలో కవిత మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ జాగృతి కార్యాలయంలో >>2

**హైదరాబాద్ సెప్టెంబరు 3,ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితిలోని కొందరు తనపై పనిగట్టుకుని దుష్ప్రచారంచేశారని ఎమ్ఎల్‌సి కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావ్, మాజీఎంపి సంతోష్‌ను ఉద్దేశించి కవిత తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ఇష్ఠాగోష్ఠిగా మాట్లాడారు పార్టీలో ఉంటూ కేవలం డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచనఉన్నవాళ్లు, వ్యక్తిగతలబ్ధి పొందాలనుకునే వాళ్లు మేంముగ్గురం కలిసి ఉండకూడదని ఇలాకుట్రలు చేశారని కవిత ఆరోపించారు. మా కుటుంబం బాగుండొద్దు, మేం విచ్ఛిన్నమైతేనే వాళ్లకు అధికారం వస్తుందని కుట్రలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను, నాన్న, అన్న కలిసి ఉండటం చాలా మందికి ఇష్టం లేదని అన్నారు. దీనిలో భాగంగా మొదటిగా నన్ను బయటకు పంపించారు. అదిక్కడితో ఆగదు. >>2

## చచ్చిన పామును చంపలేం

### పేదల కడుపు కొడితే సుఖం ఎలా ఉంటుంది?



బుధవారం చంద్రుగొండలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

- కాలనాగులాంటి కెసిఆర్‌ను ప్రజలే బొందపెట్టారు
- ఇప్పుడంతా ఇందిరమ్మ రాజ్యమే, ప్రజా పాలనే
- కొత్తగూడెం జిల్లా బెండాలపాడులో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభించిన సిఎం రేవంత్
- ధరణిని తరిమికొట్టి భూభారతిని తెచ్చామన్న సిఎం

**కొత్తగూడెం, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** దొరల పాలనతో విసుగు చెందిన తెలంగాణ ప్రజలు వివేకంతో ఆలోచించి మార్పును కోరుకున్నారని, ఆ మార్పు కారణంగానే దొరలపాలనను పొలిమేరలకు తరిమికొట్టి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, విషం చిమ్మే కాలకూట నాగులాంటి కెసిఆర్‌ను తెలంగాణ ప్రజలు తమ ఓట్ల తీర్పుతో బొందపెట్టారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం చంద్రుగొండలో జరిగిన బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల నోళ్లు నొక్కి కూడబెట్టుకున్న లక్షల కోట్లును పిల్లలకు ఇస్తే... ఆపిల్లలే తిరగబడ్డారని, గొడవలు పడుతూ మనశ్శాంతి లేకుండా ఉన్నారని, ఫామ్ హౌస్‌లు, కోట్లఆస్తి ముట్టజెప్తే ఆతండ్రికి సంతోషం లేదని, కల్వకుంట్ల కుటుంబంలో కలహాలు మొదలయ్యాయని అన్నారు. >>2

### నేను ఎవరివెంట ఉండను, ముందే ఉంటా
#### కవిత వ్యాఖ్యలకు సిఎం రేవంత్ కౌంటర్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 3,ప్రభాత వార్త:** "నేను ఎవరి వెంట ఉండను..ఉంటే ముందే ఉంటా..ప్రజలు తిరస్కరించిన వాళ్ల వెనక నేనెందుకు ఉంటా..నాకు అంతా సమయం లేదని, మీ గొడవల్లోకి మమ్మల్ని లాగొద్దు" సిఎం రేవంత్‌రెడ్డి కవిత మాటలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. >>2

## నిజం ఒప్పుకున్న కవిత

### కాంగ్రెస్‌వి ద్వంద్వ విధానాలు: కేంద్రమంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ప్రపంచంలో అత్యంత పెద్ద కుంభకోణం కాళేశ్వరం స్కాం అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కెసిఆర్ బిడ్డ కవిత కూడా కాళేశ్వరంలో అవినీతి జరిగిందని అంగీకరించిందన్నారు. కాళేశ్వరం విచారణ విషయంలో కాంగ్రెస్ పార్టీ డబుల్ గేమ్ ఆడుతోందన్నారు. అసెంబ్లీలో సిబిఐ విచారణ చేయాలని చెప్పిన కాంగ్రెస్‌ప్రభుత్వం... హైకోర్టులోమాత్రం సరైన వాదనలు విన్పించకుండా బిఆర్‌ఎస్ కు రిలీఫ్ వచ్చేలా చేశారన్నారు. బీఆర్‌ఎస్ నేతలు చేసిన స్కాంల విషయంలో ఎడతెరిపి లేని విచారణలతో జాప్యం చేస్తూ దోషులు తప్పించుకునేలా చేస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ కొనుగోళ్ల అక్రమాలపై నివేదిక వచ్చినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అంశంతోపాటు ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ కేసు, గొర్రెల



బుధవారం కరీంనగర్‌లో జరిగిన సమావేశంలో కేంద్రమంత్రి బండి సంజయ్

స్కాం కేసులను సిబిఐ విచారణకు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు లేఖ రాయడం లేదని ప్రశ్నించారు. నక్సలిజం ఫిలాసఫీ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడితే కాంగ్రెస్ కూటమి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్ రెడ్డి దానికి అనుకూలంగా మాట్లాడటం విడ్డూరమన్నారు. నక్సలైట్లు కాల్చి చంపిన కాంగ్రెస్ నేతల కుటుంబ సభ్యులైన మంత్రి శ్రీధర్ బాబు,పర్ణికారెడ్డి నక్సలిజం ఫిలాసఫీని ఆమోదిస్తారా? అని ప్రశ్నించారు. నక్సలైట్ల విషయంలో కేంద్రం వెరీ క్లియర్ గా ఉందని, వచ్చే మార్చి నాటికి నక్సలిజాన్ని అంతమొందించి తీరుతామని ఉద్ఘాటించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాక తొలిసారి కరీంనగర్ కు వచ్చిన రామచంద్రావుకు బిజెపి శ్రేణులు బుధవారం ఘన స్వాగతం పలికారు.



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్‌ను కలిసిన రాష్ట్ర మంత్రి తుమ్మల

## ఆయిల్‌పామ్‌కు 'మద్దతు' పెంచండి

### కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్‌తో మంత్రి తుమ్మల భేటీ

#### భారీ వర్షాలతో 2.5 లక్షల ఎకరాల్లో పంటనష్టం

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కేంద్ర వైఫల్యం వల్ల యూరియా కొరత వచ్చిందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వానికి ముందు చూపు లేకపోవడంతోదేశవ్యాప్తంగా యూరియా సమస్య ఉందన్నారు. ఈ మేరకు ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన బుధవారం ఒక ప్రకటనలో యూరియా సరైన సమయానికి రాకపోవడం వల్ల రైతాంగం ఆందోళనలో ఉదన్నారు. తెలంగాణలో పంటలకు ఈ నెలలలో ఎరువులు చాలా అవసరం ఉందని స్పష్టం చేశారు. అలాగే వరదల వల్ల సంభవించిన పంట నష్టాన్ని కేంద్ర ప్రభుత్వానికి తెలుపనున్నట్లు చెప్పారు. ప్రస్తుత ఖరీఫ్‌కు 11 లక్షల టన్నులు అడగ్గా, 9.8 లక్షల టన్నులు ఇస్తామని చెప్పారని, కాని ఇప్పటి వరకు 5.20 లక్షల టన్నుల యూరియా >>2



## ముందు హామీలు.. తర్వాత చెప్పులు!

### ఇదీ కాంగ్రెస్ పనితీరు

### రైతుల్లో పెరిగిన యూరియా వేదన

#### కెసిఆర్‌పై రాజకీయ కక్ష సాధింపు తగదు: కెటిఆర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3,ప్రభాతవార్త:** ఎన్నికల ముందు హామీల జాతర, ఎన్నికల తర్వాత చెప్పుల జాతర అన్నట్టుగా కాంగ్రెస్ సర్కార్ పాలన ఉందని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. బుధవారం ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్ రావుతో పాటు 300 మంది >>2

# రెండేళ్లలో ఎస్ఎల్‌బిసి పూర్తి



బుధవారం సచివాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిపిన మంత్రి ఉత్తమ్

### ఎపి అనధికారికంగా వాడుకుంటున్న నీటికి చెక్
### మూడు షిఫ్ట్‌ల్లో పనిచేస్తున్న ఇంజినీర్లు: మంత్రి ఉత్తమ్
### పనుల పునరుద్ధరణపై నేడు సిఎంతో భేటీ

**హైదరాబాద్ సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** శ్రీశైలం ఎడమ గట్టుకాల్వ పనుల పునరుద్ధరణ కోసం హెలీబోర్న్ సర్వేకు చేసి మూడు షిఫ్టుల్లో పనులు వడివడిగా జరపడానికి ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాజెక్టును పూర్తిచేయాలని సంకల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించి త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన ప్రకటించారు. అందులో భాగంగా గురువారం రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం కానున్నట్లు ఆయన తెలిపారు. ఎస్ఎల్‌బిసి పునరుద్ధరణ పనులపురోగతిపై బుధవారం డాక్టర్ బిఆర్ అంబెడ్కర్ సచివాలయం ప్రత్యేక సమీక్షా సమావేశం >>2

## మాజీ సిఎస్ జోషికి హైకోర్టులో చుక్కెదురు

### ఘోష్ నివేదికపై స్టేకు తిరస్కృతి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టుపై పిసి ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టులో సవాల్ చేసిన మాజీ చీఫ్ సెక్రటరీ శైలేంద్ర కుమార్‌జోషి (ఎస్‌కె జోషి)కి చెక్కెదురయ్యింది. పిసి ఘోష్ కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని ఎస్‌కె జోషి చేసిన వినతిని హైకోర్టు బుధవారం తిరస్కరించింది. బిఆర్‌ఎస్ హయాంలో ఎస్‌కె జోషి నీటి పారుదల శాఖలో కీలక హోదాలో పనిచేయడంతో పాటు ఆ తరువాత చీఫ్ సెక్రటరీగా కూడా పనిచేశారు. పదవీ >>2



న్యూఢిల్లీలోని యశోభూమిలో బుధవారం జరిగిన 'సెమికాన్ ఇండియా 2025'లో ప్రదర్శనను తిలకిస్తున్న ప్రధాని మోడీ

# నవంబరుకు వాయిదా?

>> ఆ మోదించుకుంది. ప్రస్తుతం అసెంబ్లీ ఆమోదించిన ఈ రెండు బిల్లులను గవర్నర్ ఆమోదానికి పంపించింది. అయితే, ఈ బిల్లులు కూడా ప్రస్తుతం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.గవర్నర్ న్యాయ సలహా కోసం ఈ బిల్లులను పంపించినట్టుగా తెలిసింది. దీంతో ఈ బిల్లుల ఆమోదానికి మరింత ఆ లస్యం అయ్యే అవకాశం ఉందని సమాచారం. ఒకవేళ రెండు రోజుల క్రితం సవరణలు చేసిన రెండు బిల్లులకు గవర్నర్ ఆమోదంతెలిపినా పంచాయతీరాజ్ శాఖ, మున్సిపల్ శాఖలు అతి తక్కువ సమయంలో బిసిలకు రిజర్వేషన్ కల్పించడం ఇబ్బందిగా మారుతుందని, అందులోభాగంగానే తమకు మరింత సమయం కావాలని ప్రభుత్వం కోర్టును అభ్యర్థించే అవకాశం ఉన్నట్టుగాతెలిసింది. దీంతోపాటు త్వరలో జరిగే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకొని అనంతరం స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికలను నిర్వహించుకోవాలని కూడా ప్రభుత్వం భావిస్తున్నట్టుగా తెలిసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి గెలిపిస్తే రాష్ట్రవ్యాప్తంగా పార్టీలో జోష్ పెరుగుతుందని అది స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం చూపుతుందని కాంగ్రెస్ ఆలోచనగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం కోర్టును అభ్యర్థించడంతో పాటు ఎన్నికల సంఘానికి కూడా లేఖ రాసే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. స్థానిక సంస్థల ఎన్నికల ఆలస్యానికి కారణాలను ఈ లేఖలో ప్రభుత్వం పేర్కొనే అవకాశం ఉన్నట్టుగా సమాచారం. కోర్టు ఇచ్చే అనుమతిపై ప్రభుత్వం ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.



బుధవారం కొత్తగూడెం జిల్లా బెండాలపాడులో ప్రజలను పరామర్శిస్తున్న సిఎం రేవంత్

# కుట్రలు చూడండి..

>> నాన్నా..! మీ చుట్టూ ఏం జరుగుతుందో ఓసారి చూసుకోండి అంటూ హెచ్చరించారు. రేపటి నాడు ఇదే ప్రమాదం రామన్నకు, మీకూ పొంచి ఉంది. భారత రాష్ట్ర సమితిని హస్తగతం చేసుకునే కుట్రలోనే నన్ను బయటకు పంపించారు" అని కవిత వ్యాఖ్యానించారు. హరీష్ ఇంట్లో బంగారం ఉంటే తెలంగాణ అందరింట బంగారు ఉంటుందా అని ఆమె బెలగా ప్రశ్నించారు. బంగారు తెలంగాణ అంటే హరీశ్రరావు, సంతోష్ ఇళ్లల్లో బంగారం ఉంటే అవుతుందా? సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుంటేనే బంగారు తెలంగాణ అవుతుంది కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా బిసిల అంశంపై మాట్లాడుతుంటే పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడుతున్నట్లు చిలువలుపలువలుగా ప్రచారం చేశారని ఆవేదన చెందారు. సామాజిక తెలంగాణకు కట్టుబడి ఉన్నానని పునరుద్ఘాటించారు. దానిలో తప్పేముంది? నా తండ్రి కెసిఆర్ చిటికెన వేలు పట్టుకుని ఓనమాలు నేర్చుకున్నాను,ఆయన స్ఫూర్తితోనే సామాజిక తెలంగాణ అని మాట్లాడాను అని ఆమె అన్నారు. స్వతంత్ర భారతంలో దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని గుర్తుచేసుకొన్నారు. ప్రతి కులాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. అది సామాజిక తెలంగాణ కాదా? నేనేమైనా తప్పు మాట్లాడానా? సామాజిక తెలంగాణ భారత రాష్ట్ర సమితికి అవసరం లేదా? భౌగోళిక తెలంగాణ వస్తే సరిపోతుందా?

**రామన్నా నీ చెల్లెలిగా బుజ్జగించి అడుగుతున్నా..**

రామన్నా నీ తోబుట్టువుగా గడ్డం పట్టుకొని, బుజ్జగించి నేను అడుగుతున్నా. ఒక చెల్లిని, మహిళా ఎమ్‌ఎల్‌సిని నాపై కుట్రలు జరుగుతున్నాయని గతంలో తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ పెట్టి అడిగిన మీరు వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. ఏం జరిగిందో నాకు ఫోన్ చేయరా అన్నా? నేను కూర్చొని ప్రెస్‌మీట్ పెడితేనే న్యాయం జరగలేదంటే మామూలు మహిళా కార్యకర్తకు పార్టీలో అన్యాయం జరిగితే స్పందిస్తారా? నాకైతే అనుమానమే అని ఆమె అన్నారు. హరీష్‌రావు సంతోష్ గురించి ఆలోచించాలని కెసిఆర్‌కు ఆడబిడ్డగా చెబుతున్నా అని ఆమె తెలిపారు. టిఆర్‌ఎస్‌పార్టీ ఏర్పాటును వ్యతిరేకించిన హరీష్‌తెలంగాణ ఉద్యమంలో మొదట్నుంచీ హరీష్‌రావు లేరు. టిఆర్‌ఎస్ పార్టీ పెట్టిన 10 నెలల తర్వాత వచ్చారు. డిప్యూటీ స్పీకర్‌తోరాజీపడి తెలంగాణ ఉద్యమం మనకెందుకని నాన్నను వెనక్కిలాగాడని ఆమె చెప్పారు. సిఎం రేవంత్‌రెడ్డికి హరీష్‌రావు ఎప్పుడో లొంగిపోయారు. ఆయన్ను గమనించుకో రామన్న. సిఎం రేవంత్‌రెడ్డి హరీష్‌రావు ఒకే విమానంలో ప్రయాణించారా?లేదా? చెప్పాలి. ఆ విమానంలో హరీష్‌రావు రేవంత్ కాళ్ళుపట్టుకొన్నారని ఆమె ఆరోపించారు.

**సంతోష్, హరీష్‌రావు గ్యాంగ్ బిఆర్‌ఎస్‌కు పట్టిన జలగలు**

సంతోష్,హరీష్‌రావు గ్యాంగ్ బిఆర్‌ఎస్‌కు పట్టిన జలగలు అని ఆమె అభివర్ణించారు. వాళ్లిద్దరూ మా మంచి కోరుకునే వారు కాదు. హరీష్ సంతోష్ అవినీతి వల్లే కెసిఆర్‌కు సిబిఐ మరక అంటింది. గతంలో పార్టీకి ఒక్క క్షణం చెడ్డపేరు రాగానే హరీష్ రావు వెళ్లి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని కలవలేదా? ఆయన ట్రబుల్ షూటర్ కాదు,బబుల్ షూటర్. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి మాట్లాడి రెండో అభ్యర్థిని పెట్టాలని హరీష్ రావు ప్రతిపాదించారు. ఓ బిజెపి ఎమ్మెల్యే నాకు ఫోన్ చేసి చెబితే కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లానని ఆమె వివరించారు. హరీష్ రావు ట్రబుల్ క్రియేట్ చేసి పరిష్కరించినట్లు నటిస్తారు. 2018 ఎన్నికల్లో 25 మంది ఎమ్మెల్యేలకు హరీశ్ రావు విడిగా డబ్బులు ఇచ్చారు. ఆ డబ్బు కాళేశ్వరం అవినీతిది కాదా? 2009లో కెటిఆర్‌ను ఓడించేందుకు నాడు డబ్బు పంపారు. తెలంగాణ కోసం నేను 2007ఉద్యమంలోకి వచ్చిన నాటినుంచి నేను రోడ్డుపైనే ఉన్నాను. కెసిఆర్‌ఆరోగ్యాన్ని, పార్టీనికాపాడాలని కెటిఆర్ కోరుతున్నాను. ఆరడుగుల బుల్లెట్ ఇవాళ నన్ను గాయపరిచింది రేపు ఎవరిని గాయపరుస్తుందో? అని ఆందోళన వ్యక్తం చేశారు. హరీష్‌రావు కారణంగానే ఈటల రాజేందర్, జగ్గారెడ్డి మొదలైన వారంతా పార్టీ నుంచి బయటకు వెళ్లారు. దుబ్బాక, హుజురాబాద్‌లో పార్టీ ఓటమికి ఆయనే కారణం. హరీష్‌రావు నక్క జిత్తులను గమనించాలి.

**గ్రీన్‌చాలెంజ్ పేరుతో సంతోష్ ధనదాహం తీర్చుకొన్నారు**

కెసిఆర్ నీడలా ఉండే సంతోష్‌కు ధనదాహం ఎక్కువ. హరితహారం మాటున గ్రీన్ ఇండియా ఛాలెంజ్ పేరిట నకిలీ కార్యక్రమం చేపట్టి తన దనదాహం తీర్చుకొన్నారు. నిజామాబాద్‌లో నాఓటమితో ప్రారంభించి. కామారెడ్డిలో కెసిఆర్ ఓటమివరకు కుట్రచేశారు. మాజీ ఎమ్మెల్యేల్లో చాలా మంది సంతోష్ బాధితులు ఉన్నారు.

భారత రాష్ట్ర సమితి సాఫ్ట్వేర్ అయితే తెలంగాణ జాగృతి హార్డ్వేర్. పార్టీకి నాకంట్రిబ్యూషన్‌లేదా? కేవలం హరీష్‌రావు, సంతోషి మాత్రమే ఉందా? మేకవన్నె పులులను పార్టీలోఉంచుకుంటే ఎలాఉంటుందో ఆలోచించుకోవాలి. కెసిఆర్ నిర్ణయాన్ని ప్రశ్నించలేను. మా కుటుంబంలో నలుగురికి ఫోన్ ట్యాపింగ్ నోటీసులువచ్చాయి. కెటిఆర్‌కు సంబంధించిన వారిఫోన్లు కూడా ట్యాప్‌చేశారు. హరీశ్రరావు, సంతోష్, శ్రవణ్ ఫోన్ ట్యాపింగ్ చేయించారు. నేను ఏ పార్టీలోనూ చేరేది లేదు. ఇప్పుడు బాధలో ఉన్నా. రెండు రోజులు విశ్రాంతి తీసుకుని, తర్వాత అందరితోచర్చించి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయంతీసుకొంటాను

**ఎమ్మెల్సీపోచంపల్లి అవినీతిపై సమాచారం బయటపెడుతా**

హరీశ్ రావు, సంతోష్ రావు గ్యాంగులతో అంతర్గతంగా పోరాడానని.. ఇప్పుడు స్వేచ్ఛగా బయటకు వచ్చి పోరాడతానని స్పష్టం చేశారు. తన దగ్గర చాలా సమాచారం ఉందని. ఒక్కొక్కటిగా అన్ని బయటపెడతానని తెలిపారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అవినీతిపై తనకు పల్లా రాజేశ్వర్ రెడ్డి సమాచారం ఇచ్చారని, జనగామ టికెట్‌పై ఇద్దరూ గొడవ పడ్డారని గుర్తు చేశారు. అందుకే పల్లా, పోచంపల్లి అవినీతిపై తనకు సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. ప్రస్తుతం తన దగ్గర ఉన్న సమాచారం బయటపెడితే.. బిఆర్‌ఎస్ నేతలంతా ఇబ్బంది పడతారని తెలిపారు. భవిషత్తుపై తన దగ్గర ఎలాంటి ప్రణాళిక లేదన్నారు. ఎర్రవెల్లి ఫామ్ హౌస్లో జరిగే ప్రతి విషయం కాంగ్రెస్ నేతలకు తెలుస్తోందని కవిత ఆరోపించారు.

## నేడు కామారెడ్డి జిల్లాలో సిఎం రేవంత్ పర్యటన

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కామరెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందర్శించనున్నారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ చేరుకొని వరదల వల్ల కలిగిన నష్టం చూస్తూ పర్యటన చేస్తారు. 44వ జాతీయ రహదారిపై రోడ్లను దెబ్బతిన్న వంతెనలు పరిశీలిస్తారు సిఎం లింగంపేటలో వరదలకు దెబ్బతిన్న లింగంపల్లికుర్దు ఆర్ అండ్ బి బ్రిడ్జ్ పరిశీలిస్తారు. సిఎం బుడిగిడ గ్రామంలో దెబ్బతిన్న పంటపొలాలలోబాదితులతో మాట్లాడుతారు,. కామారెడ్డి మున్సిపాలిటీలో దెబ్బతిన్న రోడ్లను, జిఆర్ కాలనీని సందర్శిస్తారు. అనంతరం కామారెడ్డి ఐడిఒసిలో ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించి వరదనష్టంపై జిల్లాఅధికారులతో సమీక్షిస్తారు.

## 'మద్దతు' పెంచండి

>> ఇచ్చారని వ్యాఖ్యానించారు. తెలంగాణలో యూరియా బ్లాక్ మార్కెట్‌కు ఎక్కడా ఆస్కారం లేదని స్పష్టంచేశారు. తెలం గాణలో భారీవర్షాల ప్రాథమిక అంచనా ప్రకారం 2.5 లక్షలఎకరాల్లో పంటనష్టం జరిగింది. తెలంగాణ రాష్ట్రాన్ని ఆదుకోవాలని కేంద్ర వ్యవసాయ మంత్రిని కోరతామని చెప్పారు.

**కేంద్ర వ్యవసాయ మంత్రిని కలిసిన తుమ్మల**

కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను రాష్ట్ర వ్యవసాయ మంత్రి నాగేశ్వర రావు కలిశారు. ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.25 వేలు కనీస మద్ధతు ధర కల్పించేలా దిగుమతి సుంకాన్ని 44 శాతానికి పెంచాలని విజ్ఞప్తిచేశారు.రాష్ట్రంలోని నారాయణపేట, ములుగు, ఆసిఫాబాద్, సంగారెడ్డి, కొత్తగూడం జిల్లాలను ప్రధాన్ మంత్రీ ధన్ ధాన్య కృషి యోజన పథకంలో చేర్చాలని కోరారు. వ్యవసాయ యంత్రాలు, మైక్రో ఇరిగేషన్ పరికరాలపై ఉన్న 12 శాతం జిఎస్టీని మినహాంచాలని తెలిపారు.

# చచ్చిన పామును చంపలేం

>> ప్రజల ఉసురు పోసుకుంటే ఇలానే ఉంటుందని, గతంలో వారు చేసిన వ్యాఖ్యలను తాము తిప్పికొట్టేందుకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి చూపిస్తున్నామని అన్నారు. కాలకూట నాగులాంటి కెసిఆర్‌ను ప్రజలు బొందపెట్టారని, చచ్చిన పామును తాను మళ్లీ చంపలేనని అన్నారు. నాటి మొట్టమొదటి తెలంగాణ ఉద్యమం ఖమ్మం జిల్లాలోని పాల్వంచలోనే బీజం పడింది. చైతన్యం కలిగిన ఈ జిల్లా ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిగా స్పందించే జిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లా అని అన్నారు. ఈసారి జరిగిన ఎన్నికల్లో అందరూ అండగా నిలబడి కాంగ్రెస్ నాయకులను గెలిపించుకున్నారన్నారు. ఇది ఎన్నికల కోసమో, ఓట్లు అడగటం కోసం ఏర్పాటు చేసుకున్న సమావేశం కాదని, ఒక గూడెంలో పేద ఆడబిడ్డలు గత పదేళ్ల నుంచి కళ్ల కాయలు కాసేలా ఎదురుచూసి డబుల్ బెడ్‌రూం ఇళ్లు వస్తదేమో, ఆత్మ గౌరవంతో తమ బంధువుల ఇళ్ల ముందు, గ్రామంలో ఇతరుల ముందు గౌరవంగా బ్రతకవచ్చని ఆశించారని, కానీ తమ సొంతింటి కల నెరవేరే ఆశ లేదని అనుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను అందించడం జరిగిందన్నారు. పేదల సొంతింటి కలను, ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు 2004లో సోనియా గాంధీ నాయకత్వంలో దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేసి పేదల సమస్యలు తెలుసుకొని సొంతింటి కలను నెరవేర్చారని అన్నారు. నాడు డాక్టర్ వైఎస్ఆర్ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడమే కాదు, ప్రతీ పేద వాడికి సొంతిల్లు ఇచ్చారని అన్నారు. పదేళ్లలో 25 లక్షల ఇళ్లు తెలంగాణ రాష్ట్రంలో పేదలకు అందించారని అన్నారు. నేడు అదే ఒరవడితో తాము ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. తెలంగాణలో పదేళ్ల పాలన చేసిన సీఎంకు సవాల్ విసిరానని, ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామంలో మేము ఓట్లు అడుగుతాం, డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఉన్న గ్రామంలో ఓట్లు అడగమని చెప్పామని, ఆ సవాల్‌కు కట్టుబడి చెప్పిన విధంగా మేం ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చామన్నారు. ఇందిరమ్మ ఇళ్లు లేని గూడెం, తండాలు, మారుమూల పల్లెలు లేవని, అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లు ఉన్నాయన్నారు. మీరు ఊహించినట్లుగానే, మేం ఆశించినట్లుగానే ఇందిరమ్మరాజ్యం వచ్చిందని అన్నారు. ధరణి దెయ్యంలా పట్టుకుందని, దాన్ని తరిమికొట్టేందుకు భూ భారతి తేవాలని ఆలోచించామని, అందుకోసమే రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించడం జరిగిందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమంలో ఎలాంటి తప్పుజరగకుండా, లోపాలు లేకుండా ఉండేందుకు నిరంతరం పొంగులేటి పట్టుదల, కృషితో పనిచేస్తున్నారని అన్నారు. 20నెలల తర్వాత మీ అందరి ముందు చెప్తున్నామని, పొంగులేటికి ఇచ్చిన శాఖలు సమర్ధవంతంగా సాగుతున్నాయని, పేదల సొంతింటి కలను నెరవేర్చామని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాల్లో పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా మాలోతు రాందాస్ నాయక్, ఇల్లందు కోరం కనకయ్య, పినపాక పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హౌసింగ్ ఎండి. విపి గౌతం, అదనపు కలెక్టర్‌లు, మృణాల్ శ్రేష్ట, స్వయం సహాయక సంఘ సభ్యులు, ప్రజలు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరివెంట ఉండను, ముందే ఉంటా

>> బుధవారం మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండలం వేముల గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన ఎస్‌జిడి కార్నింగ్ ఫార్మాస్యూటికల్ గ్లాస్ ట్యూబింగ్ జాయింట్ వెంచర్ ఫర్నేస్ లైటింగ్ ప్రారంభ వేడుకలో మంత్రులు వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణా రావు, దేవరకద్ర శాసనసభ్యులు జి.మధుసూదన్ రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మహబూబ్ నగర్ జిల్లా నూతన పరిశ్రమలకు వేదిక కాబోతోంది అన్నారు. అవినీతి చేసి దాచుకున్న సొమ్ము పంపకాల్లో ఒకరిని ఒకరు సహించుకోలేని పరిస్థితి ఉందని కడుపులో కత్తులు పెట్టుకొని కౌగిలించుకుంటున్నారని అన్నారు. గతంలో ఎవరిని రాజకీయంగా బతకనివ్వకుండా, అనవసర కేసులు పెట్టివారు నేడు వాళ్లలో వాళ్లే తన్నుకునే పరిస్థితి దాపురించిందన్నారు. హరీశ్‌రావు,సంతోష్‌రావు వెనక రేవంత్‌రెడ్డి ఉన్నాడన్న వ్యాఖ్యలకు ఘాటుగా స్పందించారు. ప్రజలు తిరస్కరించిన వారి వెంట తానెందుకు ఉంటానన్నారు. వాళ్లు చేసిన పాపం ఊరికే పోదన్నారు. పాలమూరు నుంచి ఎంపీగా కెసిఆర్‌ను గెలిపిస్తే మన ప్రాంతానికి జిల్లాకు ఏం న్యాయం జరగలేదన్నారు. ఒక ప్రాజెక్టుకూడా పూర్తి కాలేదనితెలిపారు. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతల పథకాన్ని తొక్కి పట్టారని ఆరోపించారు.

**తొలిప్రాధాన్యం పాలమూరుకే..**

పరిశ్రమలకు మహబూబ్‌నగర్ జిల్లా వేదిక కాబోతున్నందుకు సంతోషంగా ఉందనీ సిఎం చెప్పారు. పరిశ్రమలను ముందుకుగా పాలమూరుకే తీసకొస్తానని మంత్రులు, ఇతర జిల్లాల నాయకులు ఏమనుకున్నా ఫర్వాలేదని సీఎం చెప్పుకొచ్చారు. ఒకప్పుడు పాలమూరు జిల్లా వలసలకు మారుపేరనీ, నాటి పాలకులు పేదరికం, వలసలు, సమస్యలను చూపించడానికి ప్రపంచనాయకులను పాలమూరు జిల్లాను చూపించడానికి తీసుకువచ్చేదన్నారు. భవిష్యత్‌లో మనఅభివృద్ధిని,పరిశ్రమలను, యూనివర్సిటీలను, సాగునీటి ప్రాజెక్టులను చూపించేందుకు దేశ విదేశాల నుంచి పర్యాటకులు వచ్చేలా జిల్లాను అభివృద్ధి చేసుకోవాలన్నారు.

# కవిత రాజీనామా

>> మాట్లాడుతూ వివరణ కూడా అడగకుండా ఉరితీశారని ఆమె ఆవేదన చెందారు. బిఆర్‌ఎస్‌పార్టీకి ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తున్నానని ఆమె ప్రకటించారు. కాంగ్రెస్, బిజెపిలో చేరడంలేదని తెలిపారు. జాగృతి నేతలు,బిసి నాయకులు అన్ని వర్గలతో చర్చించిన తరువాత నిర్ణయం తీసుకొంటామని అన్నారు.కెసిఆర్ నుంచే సామాజిక తెలంగాణ ఎజెండా నేర్చుకున్నాను. పని గట్టుకుని నాపై తప్పుడు ప్రచారంచేశారు. కెసిఆర్ లాంటి తండ్రి కోట్లలో ఒక్కరు ఉంటారు. అలాంటి వ్యక్తి నాకు తండ్రిగా ఉన్నారు. అది నా అదృష్టం. ప్రస్తుత పరిస్థితుల కారణంగా నా తల్లితోకూడా నేను మాట్లాడటం లేదు. ఆమెను కలవలేక పోతున్నారు. ఇలాంటి కష్టం ఏ బిడ్డకు రాకూడదు. ఇద్దరు వ్యక్తులు నా కుటుంబాన్ని విచ్చినం చేశారు. నాశనం చేయాలని చూశారు. విధి అనేది ఒక్కటి ఉంది. కచ్చితంగా వారికి కాలమే సమాధానం చెబుతుంది. పదవులు ముఖ్యంకాదని తనకు తెలంగాణ ప్రజలు ముఖ్యమని ఆమె తెలిపారు. అక్రమ కేసులు పెట్టి తిహార్ జైలులో ఐదున్నర నెలలు ఉండి వచ్చాక గతేడాది నవంబర్ 23 నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నో కార్యక్రమాలు చేపట్టానని కవిత తెలిపారు. గురుకులాలు, బిసి రిజర్వేషన్లు, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం అందించాలని పోస్ట్ కార్డు ఉద్యమం చేశామన్నారు. తెలంగాణ తల్లి స్వరూపాన్ని మార్చినపుడు గళమెత్తినట్లు చెప్పారు. బనకచర్ల, భద్రాచలం సమీపంలోని ముంపు గ్రామాల అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించినట్లు కవిత తెలిపారు. సిఎం సొంత జిల్లాలో భూనిర్వాసితులకు అండగా ఉన్నామని చెప్పారు. 47 నియోజకవర్గాల్లో పార్టీ కార్యకర్తలను కలుపుకొని.గులాబీ కండువాలతో అనేక ప్రజాసమస్యలపై మాట్లాడామన్నారు. ఇవన్నీ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు ఎలా అవుతాయని ఆమె ప్రశ్నించారు. ఈ అంశంపై భారత రాష్ట్ర సమితి పెద్దలు పునరాలోచన చేయాలన్నారు.

# ఎస్‌ఎల్‌బిసి పూర్తి

>> నిర్వహించారు. నీటిపారుదల శాఖా ప్రధాన కార్యదర్శి రాహుల్ బొజ్జా,ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్,సలహాదారులు అదిత్యా దాస్ నాద్,లెఫ్టినెంట్ జెనరల్ హర్పల్ సింగ్,సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్, ఇ.ఎన్.సి లు అంజత్ హుస్సేన్, శ్రీనివాస్, రమేష్ బాబులతో పాటు ఆర్ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు,సి.ఇ నల్గొండ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ నెలకు 178 మీటర్ల సొరంగం తవ్వడం లక్ష్యంగా పెట్టుకుని జనవరి 2028 నాటికి పూర్తి చేయనున్నట్లు ఆయన ప్రకటించారు.మొత్తం 44 కిలోమీటర్ల సొరంగమార్గానికి గాను ఇప్పటికే 35 కిలో మీటర్ల సొరంగం తవ్వడం పూర్తి అయ్యిందని మిగిలిన తొమ్మిది కిలోమీటర్ల సొరంగ మార్గం తవ్వడానికి గాను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించ బోతున్నట్లు ఆయన తెలిపారు.అందులో భాగంగా ప్రపంచం మొత్తంలో అత్యాధునిక సాంకేతికతో కూడిన హెలీబోర్న్ సర్వే నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నామన్నారు. నేషనల్ జియో ఫిజికల్ రీసెర్చ్ ఇనిస్ట్యూట్ ద్వారా ఈ సర్వే నిర్వహించ తలపెట్టినట్లు ఆయన తెలిపారు. తద్వారా సొరంగ మార్గం తవ్వకాల సమయంలో ప్రమాదాలను ముందుగానే పసిగట్టి ముందస్తు జాగ్రత్తలు తీసుకునే వెసులుబాటు ఇంజినీర్లకు ఉంటుందన్నారు.నీటిపారుదల సలహా దారుడిగా లెఫ్టినెంట్ జెనరల్ హర్పల్ సింగ్ నియామకం ఈ సొరంగ మార్గం పూర్తికి దోహద పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సొరంగ మార్గం తవ్వకాల సమయంలో గాలి,వెలుతురు ఆవశ్యకతతో పాటు నీటిపారుదల రంగంలో యువ ఇంజినీర్లకు శిక్షణ ఇచ్చే ఆవశ్యకతను ఆయన వివరించారు. ఎటువంటి జాప్యం లేకుండా సత్వరమే సర్వే ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.రెండువైపులా మొదలు పెట్టిన ఎస్‌ఎల్‌బిసి సొరంగ మార్గం తవ్వకాలలో ఒక భాగం నుండి 21 కిలోమీటర్లు పూర్తి కాగా మరో వైపు 14 కిలో మీటర్లు పూర్తి అయిందని మిగిలిన తొమ్మిది కిలోమీటర్లు పూర్తికి మూడు షిఫ్ట్‌లలో పనిచేసేవిదంగా ప్రణాళికలు రూపొందించుకుంటే నిర్ణిత వ్యవధిలో పనులు పూర్తి అవుతాయన్నారు. ఆయా షిఫ్ట్‌లలో యువ ఇంజినీర్లను నియమించి రోజువారీ పురోగతిని రికార్డ్ చేయాలన్నారు. అందుకుగాను యువ ఇంజినీర్లకు శిక్షణతో పాటు ప్రోత్సాహకాలు కల్పించి సొరంగ మార్గం తవ్వకాలలో అనుభవం గడించేలా చూడాలన్నారు.

సవరించిన అంచనాల పరిధిలోనే ప్రాజెక్టును పూర్తి చేయాలని ఆయన ఏజెన్సీలకు సూచించారు. ఎస్‌ఎల్‌బిసి సొరంగ మార్గం తవ్వకాల సమయంలో వస్తున్న నీటిని పంపింగ్ చేయడానికి విద్యుత్ బిల్లులు సంవత్సరానికి 500 నుండి 550 కోట్లు చెల్లిస్తున్నామన్నారు.పైగా పంపింగ్ కోసం వినియోగిస్తున్న మోటార్లు 20 సంవత్సరాలు పూర్తి కావడంతో అదనపు భారాన్ని భరిస్తూ మోటార్లను మార్చాల్సి వస్తుందన్నారు.

ఎస్‌ఎల్‌బిసి ప్రాజెక్టును పూర్తి చేసుకున్నట్లయితే రోజుకు 0.3 టి.యం.సి ల నీటిని 90 రోజుల పాటు అందించవచ్చన్నారు.కాగా శ్రీశైలం నుండి 824 అడుగుల నుండి ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గానికి నీరు వస్తుండగా 840 అడుగుల నుంసి పోతిరెడ్డి పాడు కు నీరు చేరుతుందని ఎస్.ఎల్.బి.సి పూర్తి అయితే అనధికారికంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోతిరెడ్డిపాడు కు తరలించుకు పోయో అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు ప్రాజెక్టును పూర్తి చేసే అంశంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు.

# తర్వాత చెప్పులు!

>> కార్యకర్తలు కెటిఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలం గాణలో ఏర్పడి 22 నెలలు అవుతుంది. ఈ కాలంలో ఒక్కటి మాత్రం జరిగిందని ఏ ఒక్కరిని అడిగినా అప్పుడే బాగుండేది అని అంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వ తీరు అగమ్య గోచరంగా ఉందని అంటున్నారు. ముఖ్యంగా రైతులు ఆందోళనకు గురవుతున్నారు. యూరియా సంక్షోభం తీవ్రంగా ఉంది. రాత్రి పూటనే లైన్లు కడుతున్నారు. ఎన్నికల ముందు హామీల జాతర ఇప్పుడేమో చెప్పుల జాతర అన్నట్టుగా ప్రాథమిక వ్యవసాయ పరపతి కేంద్రాల వద్ద రైతులు చెప్పులు పెట్టి యూరియా కోసం నిరీక్షిస్తున్నారని అన్నారు. భయంకరంగా చెప్పులు కనబడుతున్నాయి. ప్రజలు మా చేతుల్లో మోసపోవాలని కోరుకుంటున్నారని రేవంత్ రెడ్డి నిజాయితీగా ప్రకటిస్తున్న మొనగాడని కెటిఆర్ కీర్తించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ కలిసి బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధ్వజమెత్తారు. 2023 ఎన్నికల్లో మనం ఓవర్ కాన్ఫిడెంట్‌గా పోయాం. ఎక్కడా కూడా బిఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన మంచి పనుల గురించి చెప్పలేదు. ఈ రాష్ట్రానికి ఎంతోచేశాం కానీ.. ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోయాం. సింగరేణి కార్మికులకు కెసిఆర్ చేసిన మేలు ప్రభాకర్‌రావు వివరంగా చెప్పారు. కానీ ఆశ్చర్యం ఏందంటే సింగరేణి బెల్ట్‌లో ఉన్న 13 నియోజకవర్గాల్లో ఓడిపోయాం. ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లంపల్లి, చెన్నూరు మంచిర్యాల, గోదా వరి పరివాహక ప్రాంతంలోని రామగుండం, మంథని, భూపాలపల్లి, ఖమ్మం జిల్లాలోని ఇల్లందు, సత్తుపల్లి, కొత్తగూడెంలో ఒక్క సీట్లోకూడా గెలవలేదు. దాని గురించి ఆలోచించాం. వారసత్వ ఉద్యోగాలు ఇచ్చాం. ఇచ్చిన 10 హామీల్లో 8 హామీలు పూర్తి చేశాం. రెండు పాక్షింగా మిగిలాయాని చర్చించాం. 2023 డిసెంబర్ ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలింది. తర్వాత వచ్చిన కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో కూడా పార్టీకి నష్టం జరిగింది అని కెటిఆర్ పేర్కొన్నారు. 2014కు పూర్వం మన బీళ్లకు గోదావరి, కృష్ణా నీళ్లు రాలేదు. 2014కు పూర్వం తెలంగాణ ప్రాంతం భారతదేశంలో వ్యవసాయ ఉత్పత్తుల్లో 14వ ర్యాంకులో ఉండేది. అదే కెసిఆర్ నాయకత్వంలో గోదావరి, కృష్ణాలో ప్రతి నీటి బొట్టును ఒడిసిపట్టి. నీళ్లను బీళ్లకు మళ్లించారు. 2014 నుంచి వ్యవసాయ ఉత్పత్తుల్లో నంబర్ వన్ స్థానానికి ఎదిగాం అని కెటిఆర్ తెలిపారు.గోదావరిలో సమృద్ధిగా ఎక్కడ నీళ్లు దొరకుతాయో అధ్యయనంచేసి, ఆలోచించి మేడిగడ్డ వద్ద యేడాదంతా నీళ్లు ఉంటాయని.. అక్కడ నీళ్లు ఒడిసిపట్టాలని కెసిఆర్ నిర్ణయించారు. రోజుకు 2టిఎంసిల నీటిని కొండ పోచమ్మ సాగర్‌కు తీసుకొచ్చేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టునిర్మించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇరిగేషన్‌లిఫ్ట్ ఎక్కడుందంటే మన తెలంగాణలో కాళేశ్వరంఉంది. తెలంగాణ పచ్చబడుతుంటే కొందరి కళ్లు ఎర్రబడుతున్నాయి. కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. ఈక్రమంలోనే కాంగ్రెస్,బిజెపి రాజకీయకక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు అని కెటిఆర్ ధ్వజమెత్తారు.

## వారం - వర్జ్యం

04-09-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
ద్వాదశి తె.4.07
ఉత్తరాషాఢ రా.11.40
వర్జ్యం : రా.3.39-తె.5.14
దు.ఉ.10.02-10.52, 2)మ.3.01-3.51
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** నూతన విద్య, ఉద్యోగావకాశాలు లాభిస్తాయి. వాహనాల విషయం మెలుకువతో వ్యవహరించండి.

**వృషభం:** దూరమైన ఆప్తులు దగ్గర అవుతారు. కీలక విషయాలలో సొంత నిర్ణయాలు శ్రేయోదాయకం.

**మిథునం:**సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. సంఘంలో హోదా పెరుగుతుంది.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రమే.

**సింహం:**సహోదర, సహోదరి వర్గం వారికి విశేషంగా సహాయ సహకారాలు అందించవలసి వస్తుంది.

**కన్య :** శ్రమకు ఓర్చి మీ వంతు సహాయం అందిస్తారు. ఉచిత సలహాలు ఇవ్వకండి.

**తుల :**ఆస్తుల విలువ అనూహ్యంగా పెరిగే సూచనలు ఉన్నాయి. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**వృశ్చికం:** కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి. దీర్ఘకాలిక ఋణాలు తీరి ఊరట చెందుతారు.

**ధనుస్సు:** పోటీ పరీక్షలలో అనుకూల ఫలితాలను పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు.

**మకరం:** కళాకారులు సన్మాన, సత్కారాలు పొందుతారు. పారిశ్రామిక రంగాలలో వారికి విదేశీ పర్యటనలు.

**కుంభం:**శ్రమకు అదృష్టం తోడవుతుంది. అనుకూల ఫలితాలు ఎక్కువగా ఉంటాయి.

**మీనం :** సంతాన ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు తీసుకోవలసి వస్తుంది. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఇక 5% 18% శ్లాబులే

>> వివరించారు. కొత్తగా లగ్జరీ గూడ్స్, మత్తు ఉత్ప్రేరకాలు ఉన్న ఉత్పత్తులపై 40శాతం శ్లాబ్ విధిస్తామని నిర్మలా సీతారామన్ ప్రకటించారు. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలను పరిగణనలోనికి తీసుకుని ఈ హేతుబద్ధీకరణచేసినట్లు ఆమె అన్నారు. దీనితోపాటు ఎక్కువ ఉత్పత్తుల్లో దరలు కూడా తగ్గుతాయని ఆమె పేర్కొంటూ కార్మికరంగం, శ్రమ అధికంగా ఉండే సెక్టార్లకు మంచి మద్దతు లభిస్తుందని, రైతులు, వ్యవసాయరంగంతోపాటు హెల్త్‌కేర్‌రంగానికి కూడా ఎంతో మేలు జరుగుతుందని ఆర్థిక మంత్రి వివరించారు. హేతుబద్ధీకరణలో మొత్తం 175 ఉత్పత్తులు అత్యధికంగా వినియోగించేవి ఐదుశాతం శ్లాబ్‌లోకి వస్తున్నాయి. పాలు, పన్నీరు, స్నాక్స్, బ్రెడ్ మరింతచౌక అవుతాయి. హెయిర్ ఆయిల్, టాయిలెట్ సోప్స్, షాంపూలు, టూత్‌బ్రష్‌లు, టేబుల్‌వేర్, కిచెన్‌వేర్‌లు ఇపుడు అన్నీ కూడా ఐదుశాతం శ్లాబ్‌లోకకే వస్తాయి. ఇక యుహెచ్‌టి మిల్క్, పన్నీరు, చెనా వంటివాటితోపాటు అన్ని రకాల భారతీయ బ్రెడ్‌లు, పరాటాలు ఐదునుంచి జీరోశాతానికి వెళతాయి. ఇక కళ్లద్దాలు మాత్రం ఐదుశాతం శ్లాబ్‌లో ఉంటాయి. ఇక 99శాతం ఉత్పత్తులు ప్రస్తుతం 12శాతం శ్లాబ్‌లో ఉన్నవి కూడాకొత్తగా ఐదుశాతం శ్లాబ్‌లోకి వస్తున్నట్లు ఆమె చెప్పారు. మెంథాల్, ఎరువులు, హస్తకళా ఉత్పత్తులు, మార్బుల్, గ్రానైట్‌బ్లాక్‌లు కూడా ఈ శ్లాబ్‌లోకి వస్తాయి. అదనంగా 33 ప్రాణాధార మందులు, ఔషధాలు కూడా 12శాతంనుంచి పూర్తిగా జీరోశాతానికి మారాయి. ప్రస్తుతం 28శాతం శ్లాబ్‌లో ఉన్న 99శాతం ఉత్పత్తులు 18శాతం శ్లాబ్‌లోకి వచ్చాయి. వీటిలో ఎయిర్ కండిషనర్లు, టెలివిజన్లు 32 ఇంచ్‌లకు పైబడినవి అన్ని టీవీలు కూడా 18శాతం శ్లాబ్‌లోకి వస్తాయి. డిష్‌వాషింగ్ మెషిన్లు, సిమెంట్, చిన్నకార్లు, 300 సిసికి దిగువన ఉన్నమోటారుసైకిళ్లు అన్నీ కూడా 18శాతం శ్లాబ్‌లోనే ఉంటాయి. ఇక 350 సిసి చిన్నకార్లు, బస్సులు, ట్రక్కులు, అంబులెన్స్‌లు, ఆటో విడిభాగాలు 18శాతం శ్లాబ్‌లోకి వచ్చాయి. చేతితో వడికిన ఫైబర్‌కు 18 నుంచి ఐదుశాతం చేతితో వడికిన నూలుకు 12నుంచి ఐదుశాతం శ్లాబ్ పన్నురేటు వరిస్తుందని ఆర్థికమంత్రి చెప్పారు. ఇక మత్తు ఉత్ప్రేరకాలు, సూపర్ లగ్జరీగూడ్స్‌పై 40శాతం శ్లాబ్ ప్రవేశపెట్టాలని నిర్ణఇంచారు. ఇవి పాన్‌మసాలా, పొగాకు, సిగరెట్లు, బీడీలు, పండ్లరసాలు కాకుండా నాన్ ఆల్కహాలిక్‌పానీయాలు, 350సిసికి పైబడిన మోటారుబైకులు, యాచ్‌లు, హెలికాప్టర్లు అన్నీకూడా 40శాతం శ్లాబ్‌లోకి వస్తాయి. టోకుధరల విలువల్లోకాకుండా జీఎస్టీ పాన్‌మసాలా, పొగాకు ఉత్పత్తులకు రిటైల్ అమ్మకం విలువలపై పడుతుంది. అన్ని టీవీలపైనా 18శాతం పన్ను విధిస్తుండగా ప్రాణాధార మందులు, కేన్సర్ ఔషధాలపై ఎలాంటి జీఎస్టీ ఉండదని ఆర్థిక మంత్రి వివరించారు. ఈ సంస్కరణలు ఆర్థికవృద్ధికి ఎంతో దోహదంచేసేవిగా ఉన్నట్లు కేంద్రమంత్రి వివరించారు.

# హైకోర్టులో చుక్కెదురు

>> విరమణ తరువాత ఆయన నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి ప్రభుత్వ సలహాదారుగా కూడా పనిచేశారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయని సర్కారు నియమించిన పిసి ఘోష్ కమిషన్ నివేదిక ఇవ్వ డం తెలిసిందే. దీనిపై బిఆర్‌ఎస్ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లే ఎస్‌కె జోషి కూడా అభ్యంత రం తెలిపారు. తాను అప్పట్లో కేవలం సలహాదారులగానే పనిచేశానని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం లో తన ప్రమేయం ఎంతమాత్రం లేదని, అయినప్పటికీ తన పాత్ర వుందని పిసి ఘోష్ నివేదికలో చెప్పడం సరైంది కాదని ఎస్‌కె జోషి హైకోర్టుకు తెలిపారు. ఈ నివేదిక ఏకపక్షంగా వుందని, దీనిని వెంటనే రద్దు చేయాలని ఆయన హైకోర్టును కోరారు. కాగా ఎస్‌కె జోషి పిటిషన్‌ను విచారించిన జస్టిస్ ఎకె సింగ్, జస్టిస్ మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా ధర్మాసనం మాజీ చీఫ్ సెక్రటరీ ఎస్‌కె జోషికి పలు ప్రశ్నలు సంధించింది.

# నాంపల్లి కోర్టుకు హాజరైన నాగార్జున, నాగ చైతన్య

## కొండా సురేఖపై పరువు నష్టం దావా కేసు

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** మంత్రి కొండా సురేఖపై దాఖలు చేసిన పరువు నష్టం దావా కేసుకు సంబంధించి సినీనటుడు అక్కినేని నాగార్జున ఆయన తనయుడు నాగ చైతన్యలు బుధవారం నాంపల్లిలోని మనోరంజన్ కోర్టుకు హాజరయ్యారు. నాగ చైతన్య, సమంత విడాకుల వ్యవహారంపై మంత్రి సురేఖ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన నాగార్జున దీనిపై పరువు నష్టం దావా దాఖలు చేయడం తెలిసిందే. ఏడాదికి పైగా ఈ కేసు విచారణ సాగుతోంది. దీనిపై ఇప్పటికే మంత్రి సురేఖపై పోలీసులు కేసు నమోదు చేయడంతోపాటు ఆమె వాంగ్మూలం తీసుకోవడం విదితమే. ఈ కేసుకు సంబంధించి సురేఖ పలుమార్లు కోర్టుకు హాజరు కాగా నాగార్జున కుటుంబ సభ్యులు కూడా హాజరై వాంగ్మూలం ఇచ్చారు. కాగా బుధవారం జరిగిన విచారణను కోర్టు మరోమారు వాయిదా వేసింది.

# కాంగ్రెస్‌ది దండుపాళ్యం బ్యాచ్

## కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు

**మర్కుక్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీది దండుపాళ్యం బ్యాచ్ అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇది ఎత్తుకపోయే బ్యాచ్ తప్ప ఇచ్చే బ్యాచ్ కాదని కెటిఆర్ విమర్శించారు. ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ నేత ఊకంటి ప్రభాకర్‌రావుతో పాటు 300 మంది కార్యకర్తలు కెటిఆర్ సమక్షంలో బుధవారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలను కప్పి కెటిఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ దమ్మున్న నాయకుడు ఉంటే దమ్మిడి లేకున్నా సంక్షేమ పథకాలు ఆగవు. చిత్తశుద్ధి గల ప్రభుత్వం ఉంటే పనులు చేస్తది తప్ప సాకులు వెతకదు. ఈ సన్నాసులకు ప్రభుత్వం నడపడం చేతగాక ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపడం, పదవులు కాపాడుకోవాలనే సోయి తప్ప ఇంకోటి లేదన్నారు. చివరకు కెసిఆర్‌ను తిట్టాలి, అదే వారి పని అని కెటిఆర్ ధ్వజమెత్తారు. బిజెపి ఎంపి రఘునందన్‌రావు పార్లమెంట్‌లో తెలంగాణలో అప్పులు ఎంత అని ప్రశ్న వేసిండు. పదేండ్లలో కెసిఆర్ ప్రభుత్వం చేసినఅప్పు, వదిలిపెట్టిపోయిన అప్పు మూడున్నర లక్షల కోట్లు అని కేంద్రం చెప్పగా అందులో కెసిఆర్ రాక ముందు 72 కోట్ల అప్పు ఉందని, కెసిఆర్ అధికారంలోకి వచ్చాక 2.80 లక్షల కోట్ల అప్పుమాత్రమే ఉందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో స్పష్టంగా చెప్పిందన్నారు. అయినా కాంగ్రెస్ నేతలకు సిగ్గులేదు. ఒకడు ఆరు లక్షలు, ఇంకొకడు ఏడు లక్షలు,ఇంకోడు ఎనిమిది లక్షలు, నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని, ఆధారం,ప్రమాణికం,పత్రం అడిగితే లేదంటారు, ఉపన్యాసాలు అదరగొట్టాలి, మీడియాను మేనేజె చేసుకోవాలి. ఇదే కాంగ్రెస్‌నేతల పనిఅని, వారి మీదికి దృష్టికిరాకుండా డైవర్షన్ గేమ్ ఆడుతున్నారని, కాళేశ్వరం,ఫార్ములారేస్, విద్యుత్ అంశాలమీద సొల్లుపురాణం తప్ప ప్రజలకు పనికొచ్చే పని చేయలేదని కెటిఆర్ నిప్పులు చెరిగారు.



బుధవారం ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వద్ద బిఆర్ఎస్‌లో చేరిన ఖమ్మం జిల్లా నాయకులతో మాట్లాడుతున్న కెటిఆర్

# ప్రజలను మభ్యపెట్టేందుకు కెసిఆర్ కుటుంబం కొత్త నాటకం

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** కెసిఆర్ కుటుంబంలో కొత్త నాటకం మొదలైందన్నారు. కవిత రాజీనామ చేయడం శుభ పరిణామంగా భావిస్తామన్నారు. పదేళ్ల అధికారంలో ఉన్నపుడు ఫైనల్ డివిషన్ మేకింగ్‌లో కవిత ఒకరని, కవిత భాగాన లేకుండా అవినీతి జరిగిందా అన్నారు. కవిత రాజీనామ ఐదేళ్ల ముందు చేసుంటే ప్రజలు అంగీకరించేవారమన్నారు. పదేళ్ల అవినీతిలో కవిత భాగస్వామ్యం అయ్యారని, వాటాల పంపకాల్లో తేడాల వల్లనే కవిత కొట్లాట అన్నారు. సంతోష్ రావు, హరీష్ రావు వెనక ఉండాల్సిన ఖర్మ మాకేంటి? మేము ప్రజల వెంట ఉన్నామని, దోచుకొని దాచుకొని నీతి వ్యాఖ్యలు కవిత మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు సిఎం రేవంత్‌పై అభాండాలు వేయడం సబబుకాదని, వచ్చే ఎన్నికల్లో నాటికి బిఆర్ఎస్ ఉండదన్నారు.కవిత అమెరికా వెళ్లి రాగానే స్టాండ్ ఎందుకు మార్చారని ప్రశ్నించారు. కెటిఆర్‌పై ఎక్కు పెట్టిన బాణం హరీష్ పైకి ఎందుకు మళ్ళిందన్నారు.

## కెసిఆర్ కుటుంబ పంచాయతీతో సిఎంకు ఏం సంబంధం?:విహెచ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** కెసిఆర్ కుటుంబ పంచాయితీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధం ఏమిటని మాజీ ఎంపి వి.హనుమంతరావు ప్రశ్నించారు. బుధవారం మీడియా సమావేశంలో విహెచ్ మాట్లాడారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు సొమ్ముతో బంగారం కొన్నారని కవిత అంటుందని, బంగారం ఎక్కడ ఉందో కవిత చెప్పితే సిబిఐ విచారణ చేయమని సిఎం రేవంత్ రెడ్డిని అడుగుతా అన్నారు.

# కవితను విమర్శించే మహిళానాయకులు నష్టపోతారు: మంత్రి సీతక్క

**హైదరాబాద్,సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** కల్వకుంట్ల కవితవ్యాఖ్యలపై మంత్రి సీతక్క స్పందించారు. బుధవారం మీడియా ప్రతినిధులతో సీతక్క చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కవిత ఎపిసోడ్ పెద్ద రాజకీయ కుటుంబ డ్రామా అని విమర్శించారు. తెలంగాణ జాతిపితా చెప్పుకునే కేసీఆర్ కుటుంబ సమస్యను పరిష్కరించుకోలేని బలహీన పరిస్థితుల్లో ఉన్నదా? అని ప్రశ్నించారు. నలుగురు కుటుంబ సభ్యులను కూర్చోబెట్టి మాట్లాడి సర్దుబాటు చేయలేని స్థితికి చేరుకున్నాడా అని అడిగారు. కాళేశ్వరంలో కేసీఆర్ కుటుంబం అవినీతి బయట పడేసరికి కుటుంబ సభ్యులు గొడవపడి టాపిక్‌ను డైవర్ట్ చేసే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సంతోష్ రావు బినామీగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి వందల కోట్లు సంపాదించారని కవిత ఆరోపించింది. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మునుగోడ్ నన్ను ఓడగొట్టేందుకు వందలకోట్లు ఖర్చు చేశారు. కవిత ఆరోపించిన బినామీ ఆస్తులపై బీఆర్ఎస్ ఎందుకు స్పందించడం లేదు అని ప్రశ్నించారు కేటీఆర్ ప్రోత్సాహం లేనిది కవితను సస్పెండ్ చేయడం సాధ్యమా? అని అనుమానం వ్యక్తం చేశారు.కేటీఆర్‌కు కవిత వెన్నెపోటుదారుడని కూడా పెద్ద డ్రామా అని, మొదట కేటీఆర్‌ను టార్గెట్ చేసిన కవిత ఇప్పుడు హరీష్ రావు, సంతోష్ రావులను టార్గెట్ చేశారని గుర్తుచేశారు. ఈ విషయంలో బీఆర్ఎస్ మహిళానాయకులు జాగ్రత్తగా ఉండాలన్నారు.రేపు మళ్ళీ కేసీఆర్ కుటుంబం మొత్తం ఒక్కటవుతుందని,అనవసరంగా కేసీఆర్,కేటీఆర్‌ల దృష్టిలో పడాలని కవితపై నోరుపారేతే మీకే ఇబ్బందని హితవు పలికారు. కవితను విమర్శించే మహిళానాయకులు కచ్చితంగా నష్టపోతారని జోస్యం చెప్పారు.

# 'ప్రజాశాంతి'లో చేరండి: కవితకు కెఏపాల్ ఆఫర్

**హైదరాబాద్,సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన కల్వకుంట్ల కవిత భవిష్యత్ కార్యాచరణపై సర్వత్రా చర్చ జరుగుతున్న వేళ కవిత తమ పార్టీలో చేరాలని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏపాల్ ఆహ్వానించారు. కవిత ప్రజాశాంతి పార్టీలో చేరి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో పోటీచేయాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు తాజాగా ఆయన ఓ వీడియోను రిలీజ్ చేశారు. తాను బీసీల తరఫున పోరాటం చేస్తున్నానని కవిత చెబుతున్నారని,కవిత చెబుతున్న మాటలు నిజమైతే ప్రస్తుతం బీసీలపక్షాన ఉన్న ఏకైక పార్టీ ప్రజాశాంతిలో చేరాలన్నారు. కవిత ప్రజాశాంతి పార్టీలోకొస్తేను కలిసి తాను బీసీవాదిని బాగా కాదని నిరూపిం చుకోవాలన్నారు. బీజేపీ,బీఆర్ఎస్, బ్రాహ్మణులపార్టీ అని, కాంగ్రెస్ రెడ్డపార్టీ అనే ప్రచారం ఉంది. నిన్ను ప్రజలు నమ్మాలన్నా మీపై ప్రజలకు ఆత్మవిశ్వాసం పెరగాలన్నా గద్దర్ చేరిన ప్రజాశాంతి పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. తత

# సిఎం రేవంత్ కాన్వాయ్ వాహనాలపై 18 చలాన్లు: చెల్లించాలని సిఎంఓ ఆదేశం?

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సిఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌లోని వాహనాలపై పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో వున్న విషయం వెలుగు చూసింది. ఒక రిజిస్ట్రేషన్ నంబర్‌పై ఏకంగా 18 పెండింగ్ చలాన్లు వుండడం గమనార్హం. సిఎం కాన్వాయ్‌లో వాడుతున్న టిజి09 ఆర్ఆర్ 0009 నంబర్ గల వాహనాలపై 18 చలాన్లు వున్నాయి. ఈ జరిమానాల మొత్తం 17,795 రూపాయలుగా ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. ఈ చలాన్లు మితిమీరిన వేగంతో వెళుతుండడం వల్లే వున్నట్లు పోలీసులు చెబుతున్నారు. మరోవైపు దీనిపై సిఎంఓ. కార్యాలయం స్పందించి నట్లు తెలుస్తోంది. సిఎం కాన్వాయ్ వాహనాలపై వున్న పెండింగ్ చలాన్లకు సంబంధించిన నగదును చెల్లించాలని సిఎంఓ. ట్రెజరీ అధికారులను ఆదేశించినట్లు సమాచారం.

# డిజిటల్ అరెస్టు నుంచి సీనియర్ సిటిజన్‌ను కాపాడిన పోలీసులు

**హైదరాబాద్,సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** నిజామాబాద్ పట్టణంలోని వినాయక్ నగర్‌కు చెందిన 78 ఏళ్ల సీనియర్ సిటిజన్‌ను డిజిటల్ అరెస్టు పేరిట సైబర్ నేరగాళ్లు బెదరగొట్టి 20లక్షల రూపాయలను కాజేయాలని ప్రయత్నించగా దీనిపై కుటుంబ సభ్యులు, సన్నిహితుల నుంచి సమాచారం అందుకున్న పోలీసులు ఈ ప్రయత్నాన్ని విఫలం చేశారు. మంగళవారం ఈ ఘటన వెలుగు చూసింది. ఉదయం 11.30 గంటల సమయంలో సదరు సీనియర్ సిటిజన్‌కు ముంబాయి పోలీసులుగా చెప్పుకున్న సైబర్ నేరగాళ్లు సిబిఐ, ట్రాయ్, ఆర్బీఐ పేరిట నకిలీ నోటీసులు పంపి ఫోన్‌లో బెదరగొట్టారు. దీని తరువాత దీనినుంచి బయటపడాలంటే 20 లక్షల రూపాయలు వెంటనే తాము సూచించిన ఖాతాకు బదిలీ చేయాలని ఒత్తిడి చేశారు. ఈ సమయంలో బాధితుడిని వీడియో కాల్‌లో వుంచి బంధించారు. ఆది నిజమని నమ్మిన బాధితుడు బ్యాంకులో వున్న బంగారం నగలను కుదువ పెట్టేందుకు స్నేహితుడిని సంప్రదించగా ఆయన దీనిపై పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై వెంటనే రంగంలో దిగిన పోలీసులు బాధితుడికి ధైర్యం చెప్పి సైబర్ నేరగాళ్ల ఆటకట్టించారు. ఈ తరహా మోసాలపట్ల అన్ని వర్గాల వారు అప్రమత్తంగా వుండాలని, ఎక్కడైనా ఎవరికైనా అనుమానం అనిపిస్తే వెంటనే 1930 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించి సహాయం పొందాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయెల్ తెలిపారు.

# పెద్దకేసులపై దృష్టి పెట్టండి

## సమీక్షా సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం

**హైదరాబాద్,సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో కీలకంగా పని చేస్తున్న నాలుగు ఎస్ టి ఎఫ్ (స్టేట్ టాస్క్ ఫోర్స్) టీములు పని తీరును మరింత గా మెరుగు పరచాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసిం అన్నారు. బుధవారం అబ్కారీ భవన్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌ల పనితీరుపై డైరెక్టర్ సమీక్ష నిర్వహించారు.ప్రధానంగా డ్రగ్స్, గంజాయితోపాటు నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌పై ప్రత్యేకంగా నిఘా పెట్టి, పట్టుకోవాలని సూచించారు. నిన్న ఖమ్మంలో పట్టుకున్న గంజాయి కేసు, మొన్నా సూర్యపేటలో నకిలీ మద్యం తయారీ ముఠా గుట్టు రట్టు చేసినట్లుగా మరిన్ని కేసులు ఛేదించాలని సూచించారు.సూర్యపేటలో లభ్యమైన నకిలీ లిక్కర్ తయారీ కేసులో సంబంధం ఉన్న నిందితులందరిని అరెస్టు చేయాలని డైరెక్టర్ ఆదేశించారు.31 మందిలో 11 మందిని అరెస్టు చేశారని మిగిలిన వారిని కూడ అరెస్టు చేయాలని ఎస్ టిఎఫ్‌టీం అధికారులను సూచించారు.గత నెలతో పోలిస్తే కేసుల సంఖ్య తగ్గాయని అన్నారు. రోడ్డు ట్రాన్స్ పోర్ట్ తనిఖీ కేంద్రాల వద్ద ఎక్సైజ్ శాఖ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేస్తే కొంత ఉపయోగం ఉంటుందన్నారు.ఈ కేంద్రాలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే విషయాలను తయారు చేయాలని అన్నారు.అనుమతి లేని కల్లు దుకాణాలను మూసి వేయాలని, తరుచుగా తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. పోలీసుల రీతిలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు కూడ దాడులను ముమ్మరం చేయాలని అన్నారు.అనంతరం నకిలీ లిక్కర్ కేసు పట్టుకున్న ఎస్టిఎఫ్‌టీమ్‌కు రూ.50వేల రివార్డును అందించారు. సోర్స్ ద్వారా వచ్చిన సమాచారాన్ని దాతవ్యంగా వినియోగించుకుంటే మంచి ఫలితాలు వస్తాయని, ఇలాంటి కేసులోని సూర్యపేటలో నకిలీ లిక్కర్ తయారీ కేసును ఎస్టిఎఫ్ఏ టీమ్ పట్టుకోవడంతో మంచి కేసు వెలుగులోకి వచ్చిందన్నారు. మంచి పనితీరు కనబరిచి మరిన్ని క్యాష్ రివార్డులు అందుకోవాలని సూచిస్తూ అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌తోపాటు అసిస్టెంట్ కమిషనర్ ప్రణవీ, అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర బాబు, ఏ టీమ్ లీడర్ అంజి రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# సిద్ధయ్యలాగా హరీశ్‌రావు పని చేశారు: నిరంజన్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబరు 3ప్రభాతవార్త:** వీరబ్రహ్మం చరిత్రలో సిద్ధయ్యలాగ కేసీఆర్ ఏది చెపితే అది హరీశ్‌రావు చేశారు అని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పార్టీకి హరీశ్‌రావు గొప్ప సంపద, ఆయన ట్రబుల్ షూటర్ అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టును కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తర్వాత సభలో హరీశ్‌రావు అధికార పక్షాన్ని అద్భుతంగా చెడుగుడు ఆడుకున్నాడు. 30 సార్లు ఆటంకం కలిగించినా అన్ని విషయాలను వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం డొల్లతనాన్ని ఎండగట్టారు. ఎవరి ప్రయోజనం నెరవేర్చడానికో, ఎవరికి బలం చేకూర్చడానికో కొంత మంది హరీశ్‌రావును టార్గెట్ చేసి మాట్లాడడం విడ్డూరంగా ఉంది. ఆశ్చర్యకరంగా ఉంది. ఈ సందర్భంలో కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీకి ఎవరైనా సరే తెలంగాణను ప్రేమించే వారు, ప్రత్యేకంగా బీఆర్ఎస్ నేతలు రక్షణ కవచంగా ఉండాల్సిన సందర్భం ఇది. బీఆర్ఎస్‌పై చేస్తున్న కుట్రపూరిత ఆరోపణలరకు తావ్వికుండా చీల్చి చెండాల్సింది పోయి, ఖండించాల్సింది పోయి వారికి ఊతమిచ్చే విధంగా మాట్లాడడం బాధాకరమని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ 2000లో పార్టీ ప్రారంభించినప్పటి నుంచి హరీశ్‌రావు ఉన్నారు. ఎదురు చెప్పకుండా, ప్రశ్నిం చకుండా వీరబ్రహ్మం చరిత్రలో కేసీఆర్ ఏది చెపితే అది సిద్ధయ్యలాగ హరీశ్‌రావు చేశారు. పార్టీ కలర్ కోసం బేగం బజార్ పోయి రంగులు తీసుకొచ్చింది ఆయనే. జలదృశ్యంలో దిమ్మె కట్టించింది హరీశ్‌రావే.. అక్కడ్నుంచి ప్రస్థానం మొదలుపెట్టారు. ఇవాళ శాసనసభలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా క్రమశిక్షణ కలిగిన పార్టీ వర్కర్‌గా పని చేస్తున్నారు. ప్రజల కోసం పని చేశారు హరీశ్‌రావు. విరామం లేకుండా పని చేశారు. ఆయన పనితీరును గతంలో ఇప్పుడు మాట్లాడుతున్న వారు కూడా ప్రశంసించారు. ఇవాళ రివర్స్ గేర్ చేసి ఆలయనను తులనాడి మాట్లాడడం మనసు ఎలా ఒప్పుకుంటుంది అని నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు.

# ఎస్‌బిఐ లిటిగేషన్ లోనూ పెద్దది

## హైకోర్టు వ్యాఖ్య

**హైదరాబాద్, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** దేశంలోనే అతిపెద్ద బ్యాంకుగా గుర్తింపు తెచ్చుకున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) లిటిగేషన్‌లోను కూడా అతి పెద్దదేనని హైకోర్టు వ్యాఖ్యానించింది. హైదరా బాద్‌లోని కుత్బుల్లాపూర్‌కు చెందిన ఒక రైతు , షాపూర్ నగర్‌కు చెందిన మరొకరికి అనుకూలంగా 2018లో డెట్ రికవరి ట్రిబ్యునల్ (డీఆర్‌టీ) ఆజారీ చేసింది. అయితే ఈ విధంగా విడుదల చేసిన ఆదేశాలు చట్టవిరుద్ధమైన వని, వాటిని కొట్టివేయాలని కోరుతూ ఎస్‌బీఐ ఏడేండ్ల తర్వాత పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై జస్టిస్ మౌసమీ భట్టా చార్య, జస్టిస్ గాడి ప్రవీణ్ కుమార్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్య చేసింది. డీఆర్‌టీ ఆదేశాలపై పిటిషన్ దాఖలులో జాప్యానికి కారణా లేమిటో తదుపరి జరిగే విచా రణలో చెప్పాలని ఎస్‌బీఐని ఆదేశించింది.

# తెలంగాణ కేడర్ నుండి ఐఏఎస్ శివశంకర్ రిలీవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** ఎట్టకేలకు తెలంగాణ కేడర్ నుండి ఐఏఎస్ అధికారి లోతేటి శివశంకర్ రిలీవ్ అయ్యారు. తదుపరి ఏపీ కేడరుకు బదిలీ అయ్యారు. మరోపక్క శివశంకర్‌ను ఎపి కేడర్‌కు పంపాల్సిందిగా పరిపాలనా ట్రైబ్యునల్, తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లాలని భావించిన కేంద్రానికి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ఆ ప్రయత్నాన్ని విరమించుకుంది. హైకోర్టు ఆదేశాలు అమల్లో ఉన్న నేపథ్యంలో క్యాట్ ఉత్తర్వుల మేరకు కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఎట్టకేలకు దిగివచ్చి శివశంకర్‌ను తెలంగాణ కేడర్ నుంచి రిలీవ్ చేసి, ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు పంపేందుకు అంగీకరించింది. ఈ మేరకు ఆయనను వెంటనే రిలీవ్ చేయాల్సిందిగా తెలంగాణ సీఎస్ రామకృష్ణారావుకు క్యాట్ నుంచి ఆదేశాలు అందాయి. దీంతో బుధవారం శివశంకర్‌ను తెలంగాణ సర్కార్ రిలీవ్ చేసింది. కాగా, 2013కు చెందిన ఐఏఎస్ అధికారి లోతేటి శివశంకర్ స్వస్థలం విజయనగరం జిల్లాలోని ధర్మవరం. అయితే, ఆయన హైదరాబాద్లో ఉన్న తన మామయ్య ఇంట్లో ఉండి సివిల్ సర్వీసెస్‌కు ప్రిపేర్ అయ్యారు. అదేవిధంగా యూపీఎస్సీ దరఖాస్తు ఫారంలో పర్మనెంట్ అడ్రస్‌గా కూడా హైదరాబాదే ఇచ్చారు. రాష్ట్ర విభజన సమయంలో కేడర్ నిర్ణయించేటప్పుడు చిరు నామా ఆధారంగా శివశంకర్‌ను తెలంగాణకు కేటాయిం చారు. అయితే, ఆ నిర్ణయాన్ని ఆయన సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా ధర్మాసనం స్టే ఇచ్చింది. ఆయన ఏపీ క్యాడర్లో గత 11 ఏళ్లు పని చేశారని దీపక్ ఖండేకర్ ఆధ్వర్యంలోనిఏకసభ్య కమిషన్ సిఫారసు మేరకు శివశంకర్‌ను తెలంగాణకుపంపారు. ఇదే విష యంపై శివశంకర్ క్యాట్ను ఆశ్రయించగా, గతేడాది ఫిబ్ర వరి 28న ఆయనకు అనుకూలంగా తీర్పు వచ్చింది. క్యాట్ ఉత్తర్వుల్ని సవాల్ చేస్తూ డీవోపీటీ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేయగాచ హైకోర్టు కూడా క్యాట్ ఉత్తర్వులనే సమర్థిస్తూ జులై3న తుది తీర్పును వెలువరించింది.

# సిఎం రేవంత్‌కే కాదు .. ఎపి సిఎంకు, ప్రధాన మంత్రికి కూడా కెసిఆరే టార్గెట్

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాటాడారు. రైతులకు కనీసం యూరియా సరఫరా చేయలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది, రేవంత్ రెడి కేసులు, కమీషను అంటూ డ్రామాలు చేస్తున్నాడని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల కంటే కేసీఆర్ను ఎక్కువగా తలుచుకునే రేవంత్ రెడే అని విమర్శించారు. బడి పిలల ముందు కూడా కేసీఆర్ మీద చిలర వ్యాఖ్యలు చేసున్నాడని మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్ పేరు తలచుకుంటేనే ఆయనకి నిద్ర పడుతుందని ఎదేవా చేశారు. కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పారీ మీద జరుగుతున్న కుట్రల వెనుక సీఎం రేవంత్ ఒక్కడే కాదు..ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ,ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఉన్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ మానసికంగా దెబ్బతీసి రాజకీయంగా వాడుకోవాలనేది వారి ఉద్దేశ్యమన్నారు. కెసిఆర్ మళ్ళీ గెలిస్తే దేశంలో కీలకంగా మారుతాడనే భయం అందరిలోనూ మొదలైందన్నారు.

# ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలపై మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష



**హైదరాబాద్,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ బుధవారం రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్టు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రులలో మౌలిక సదుపాయాల కల్పన పై,హాస్పిటల్ లలో ఎక్విప్మెంట్ పనితీరుపై చర్చించారు.ప్రభుత్వ హాస్పిటల్ లలో భాగంగా గాంధీ ఆసుపత్రి బ్రాండింగ్ పై చర్చ ప్రభుత్వ ఆసుపత్రులలోశానిటేషన్ , ఆపరేషన్ థియేటర్ల ఏర్పాటు ,ఎక్విప్ మెంట్ విని యోగం పై మంత్రి ఆరా తీశారు.ఎమర్జెన్సీ ఎక్విప్ మెంట్ లను వెంటనే రిపేర్లు చేయాలని మంత్రి ఆదేశించారు.8 ఏండ్లు దాటిన ఎక్విప్‌మెంట్‌లను స్క్రాప్ చేయాలని మంత్రి ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో హెల్త్ సెక్రటరి డా. క్రిస్టినా చోంగ్తూ ,హెల్త్ కమిషనర్ సంగీత సత్యా నారాయణ,ఫణీంద్ర రెడ్డి ,ఆరోగ్య సిఈవో ఉదయ్ కుమార్ ,హెచ్‌వోడిలు రవీంద్ర కుమార్ ,అజయ్ కుమార్ ,ఉన్నతాధికారులు వాణి , విమల థామస్‌లు పాల్గొన్నారు.

# రేవంత్, హరీష్ కుమ్మక్కు

## వారిద్దరు ఒకే ఫ్లైట్‌లో వచ్చింది నిజం

## కవిత కొత్తగా చెప్పిందేమి లేదు

## బిజెపి ఎంపి రఘునందన్‌రావు

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్, మాజీ మంత్రి హరీశ్ కుమ్మక్కయ్యారని గతంలోనే తాను చెప్పానని మెదక్ బిజెపి ఎంపి రఘునందన్ రావు అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రేవంత్‌రెడ్డి, హరీష్‌రావు విషయంలో కవిత కొత్తగా చెప్పిందేమీ లేదని సెటైర్ వేశారు. ఆమెను ఎట్టిపరిస్థితుల్లో బిజెపిలో చేర్చుకునే ప్రసక్తేలేదని స్పష్టంచేశారు. వచ్చే ఎపిసోడ్‌లో బిఆర్ఎస్ బడా నేతల అవినీతి బయటపెడితే బాగుంటుందన్నారు. రేవంత్, హరీశ్ ఒకే ఫ్లైట్లో వచ్చారన్నది పచ్చి నిజం అన్నారు. మెదక్‌లో నన్ను ఓడించడానికి కుట్ర చేశారు. ఈవిషయం నేనుగతయేడాది మార్చి 22న చెప్పానన్నారు. వాళ్ల కుటుంబ, అవినీతి పంచాయితీల కోసం మేము మాట్లాడమని అన్నారు. కవిత చెప్పిన మోకిల ప్రాజెక్టు అవకతవకల గురించి విచారించాలని డిమాండ్ చేశారు. పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి అవినీతిపై సిఎం, ఏసిబి స్పందిం చాలన్నారు. పార్టీలో ఉన్నప్పుడు వాళ్ల అక్రమాలపై ఎందుకు చర్యలు తీసుకోలేదంటూ ప్రశ్నించారు. జెడ్‌పి అధ్యక్షుడిగా నన్ను ఎవరు ఓడించారో గతంలో కెసిఆర్‌కు చెప్పానని అన్నారు. ఆరోజుఎలాంటి చర్యలు తీసుకోలేదు. మెదక్ ఎంపి ఎన్నికల్లో ఇబ్బందిపెట్టాలని చూసినట్లు గతంలోనే చెప్పానని, కవిత ఇంకా వేరే విషయాలు కూడా మాట్లాడితే బాగుందేదన్నారు. ఆమెమాటలతో భారత రాష్ట్ర సమితి అవినీతి పునాదుల మీద విస్తరించబడిందని తేలిందన్నారు.

# థర్మల్ విద్యుత్‌కు తీరనున్న బొగ్గు కొరత

## ఐదేళ్లలో 2 బిలియన్ టన్నుల బొగ్గు నిల్వ

## డిమాండ్ 1.8 బిలియన్ టన్నుల అంచనా

## హెచ్చు తగ్గులను అధిగమించేందుకు బఫర్ స్టాక్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** దేశంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూసేందుకు కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ప్రణాళికను రూపొందించింది.ఇందులో భాగంగా వచ్చే 2030-32 నాటికి దేశ వ్యాప్తంగా 1.8 బిలియన్ టన్నుల నుండి 2.5 బిలియన్ టన్నుల (బిటి) దేశీయ థర్మల్ బొగ్గు నిల్వను నిర్మించాలని కేంద్రం యోచిస్తోంది. 2027 నాటికి 1.4 బిలియన్ టన్నుల బొగ్గు నిల్వలను మరియు 2030 నాటికి 1.5 బిలియన్ టన్నుల బొగ్గు నిల్వలను నిర్మించాలనే లక్ష్యంతో ఉంది. అయితే, 2030 నుండి 2040 వరకు సులభంగా అందుబాటులో ఉన్న బొగ్గు నిల్వ ప్రణాళికను కూడా రూపొందించనుంది. అనూహ్యంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను తీర్చడానికి వివిధ రాష్ట్రాలు ఇప్పుడు కొత్త వాటిని నిర్మించడం లేదా ఉన్న థర్మల్ విద్యుత్ యూనిట్లను విస్తరించడం వంటి వాటికి తిరిగి వెళుతున్నందున ఈ ప్రణాళికలో కూడా మార్పులు చేయబడ్డాయి. దాదాపు అర డజను రాష్ట్రాలు 15 గిగావాట్ల కొత్త థర్మల్ విద్యుత్ యూనిట్లను ప్లాన్ చేస్తున్నట్లు బొగ్గు మంత్రిత్వ శాఖ సీనియర్ కార్యదర్శి ఒకరు వెల్లడించారు. బొగ్గు మంత్రిత్వ శాఖ అంచనాల ప్రకారం, 2030నాటికి బొగ్గు డిమాండ్ 1.5 బిలియన్ టన్నుల నుండి 1.8 బిలియన్ టన్నులకు దగ్గరగా ఉంటుందని అంచనా వేసింది. ఏవైనా ఆకస్మిక డిమాండ్ హెచ్చుతగ్గులను ఎదుర్కోవడానికి అంచనా డిమాండ్ కంటే 0.5 బిలియన్ టన్నుల నుండి 1బిలియన్ టన్నుల కంటే ఎక్కువ బఫర్ స్టాక్‌ను ప్లాన్ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

2030 నాటికి పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారాలక్ష్యంగా పెట్టుకున్న 500 గిగావాట్లను తాకిన ప్పటికీ, మూలశక్తి వనరు అవసరం అవుతుందని లెక్కకడుతోంది. ఈ దశాబ్దం చివరి నాటికి 350 గిగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను 1.5 బిలియన్ టన్నుల బొగ్గు తీర్చగలదని అంచనా వేసింది. ఈ ఏడాది గరిష్ట విద్యుత్ డిమాండ్ 240 గిగావాట్లను తాకింది. బొగ్గు ఉత్పత్తిలో దాదాపు 30 శాతం వాటా ప్రైవేట్ యాజమాన్యంలోని క్యాప్టివ్ మరియు వాణిజ్య గనుల నుండి వస్తుందని మంత్రిత్వ శాఖ ఆశిస్తున్నట్లు వర్గాలు తెలిపాయి. ఈ దశాబ్దం చివరి నాటికి మిగులు సామర్థ్యంతో, అప్పటికి బొగ్గు ఉత్పత్తిని నిలిపివేయవచ్చని మంత్రిత్వ శాఖ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.


SPONSORED BY OFFICE OF THE DEVELOPMENT COMMISSIONER (HANDICRAFTS) MINISTRY OF TEXTILES, GOVT. OF INDIA

MINISTRY OF TEXTILES

CONDUCTED BY M/S SAI SADGURU HANDICRAFTS PRODUCER COMPANY LIMITED, HYDERABAD

INDIAS FINEST CRAFTS DIRECTLY FROM THE CRAFTSMEN

EMBROIDERY, CROCHET GOODS, HAND PRINTED TEXTILES, WOODWARES, ARI WORK, ZARI WORK, WOODEN CRAFT, TERRACOTA etc.


EXHIBITION

FREE ENTRY

FROM 01.09.2025 TO 10.09.2025

TIME: -12:00 PM TO 9:00 PM

AT DILKUSHA FUNCTION HALL, BEHIND GOVT. PRINTING PRESS, FIRE STATION WALI GALI, NEW MALAKPET. AKBARBAGH. HYDERBAD - 500036


DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-2
1st Floor, Triveni Complex, Hotel Palace Heights Building, Abids, At Hyderabad.

O.A. No.267 of 2025

Summons under sub-section (4) of Section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Union Bank of India,
And
M/s Laxmi & Company and others

To: 1) M/s Laxmi & Company, rep by its Mg Partner Mrs K Nagarani, C/o No. 141, Palm Meadows, Kompally, Jeedimetla Village, Quthbullapur, Ranga Reddy, Telangana- 500014.
2) Mrs K Nagarani, W/o Srinivas, Major, Female, Plot No.119, Ramky Pearl, Kukatpally, Hyderabad- 500072, T.S.
3) Mr Malka Manasa, Partner, M/s Laxmi & Co, Major, Female, W/o Ashok Kumar, H No. 1-36, Bandampalli, Rangampalle, Appannapet, Peddapalli District, TS- 505172.
4) Mr Prahlad Pasunuri, M/s Manashree Warehousing Infra Pvt Ltd, H.No. 8-2-293/82/NL/228, Plot No.228, MP & MLA Colony, Jubilee Hills, Hyderabad- 500033- TS.
5) Mr Malka Ravinder, Director, M/s Manashree Warehousing Infra Pvt Ltd, # 1-4-160/1/9 10/601, Manik Enclave, Sainikpuri, Secunderabad- 500094- T.S.
6) Mr Jinna Srinivas Reddy, MD, M/s Manashree Warehousing Infra Pvt Ltd, Villa No.141, Spendid Aparna Palm Meadows, Gundlapochampally, Kompally, Ranga Reddy, 500014, T.S.
7) Mr Malka Manasa, Major, Female, W/o Ashok Kumar, Pent House, Top Floor, Priyanka Residency, Manick Enclave, Sainikpuri, Hyderabad- 500094.
8) M/s Manashree Warehousing Infra Pvt Ltd, H.No.1-4-160/1/9, 10/601, Manik Sai Enclave, Sainikpuri, Secunderabad, 500094, T.S.

...Defendants.

SUMMONS THROUGH SUBSTITUTED SERVICE

Whereas, O.A. No.267 Of 2025 is listed before Registrar, DRT-2 on : 11-08-2025.
Whereas the Honourable Tribunal-2, is pleased to issue summons/ notice, on the said Application U/s 19(4) of the Act, the above O.A filed against you for recovery of debt of Rs.8,16,16,281/- in accordance with Sub-section (4) of the Section 19 of Recovery of Debts Due to the Banks and Financial Institutions Act, 1993, you the defendants are directed as under :
i. To show cause with in thirty days of the service of the summons to you, why relief prayed should not be granted;
ii. To disclose particulars of the assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the Original Application;
iii. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application pending hearing and disposal of the Application for attachment of the properties;
iv. You shall not be transferred by way of sale, lease or otherwise except in the ordinary course of his business any of the assets over which security interest created and / or other assets and properties specified or disclosed under serial no. 3A of the Original Application without prior approval of the Tribunal;
v. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or Financial Institutions holding security interest over such assets.
You are also directed to file written statement with a copy thereof furnished to the Applicant and to appear before the Registrar, Debts Recovery Tribunal-2, on 19-09-2025 at 10-30 A.M, failing which the Application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 11th Day of August 2025.
Signature of the Officer Authorized to issue summons.



DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD-2
1st Floor, Triveni Complex, Hotel Palace Heights Building, Abids, At Hyderabad.

O.A. No.266 of 2025

Summons under sub-section (4) of Section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Union Bank of India,
And
M/s Madhava Storage and others

To: 1) M/s Madhava Storages, rep by its Mg Partner Mrs Pushpalatha Pasunuri, H.No. 8-2-293/82/NL/228, Plot No.228, MP & MLA Colony, Jubilee Hills, Hyderabad-500033-TS.
2) Mrs Pushpalatha Pasunuri, W/o Pasunuri Prahlad, Major, Female, H.No. 8-2-293/82/NL/228, Plot No.228, MP & MLA Colony, Jubilee Hills, Hyderabad- 500033- TS.
3) Mr Malka Ravinder, Director, M/s Manashree Warehousing Infra Pvt Ltd, Flat No.601, (Pent House), Priyanka Residency, # 1-4-160/1/910/601, Manik Enclave, Sainikpuri, Secunderabad-500094-T.S.
4) Mr Jinna Srinivas Reddy, Managing Director, M/s Manashree Warehousing Infra Pvt Ltd, Villa No.141,Spendid Aparna Palm Meadows, Gundlapochampally, Kompally, Ranga Reddy, 500014, T.S.
5) M/s Manashree Warehousing Infra Pvt Ltd, rep by its Managing Director, # 1-4-160/1/9 10/601, Manik Enclave, Sainikpuri, Secunderabad- 500094- T.S.
6) Mrs Jinna Srilatha, Partner, M/s Madhava Storage, Villa No.141, Spendid Aparna Palm, Meadows, Gundlapochampally, Kompally, Ranga Reddy, 500014, T.S.
7) Mr Prahlad Pasunuri, M/s Manashree Warehousing Infra Pvt Ltd, H.No. 8-2-293/82/NL/228, Plot No.228, MP & MLA Colony, Jubilee Hills, Hyderabad- 500033- TS.

...Defendants.

SUMMONS THROUGH SUBSTITUTED SERVICE

Whereas, O.A. No.266 Of 2025 is listed before Registrar, DRT-2 on : 11-08-2025.
Whereas the Honourable Tribunal-2, is pleased to issue summons/ notice, on the said Application U/s 19(4) of the Act, the above O.A filed against you for recovery of debt of Rs.7,45,87,484/- in accordance with Sub-section (4) of the Section 19 of Recovery of Debts Due to the Banks and Financial Institutions Act, 1993, you the defendants are directed as under :
i. To show cause with in thirty days of the service of the summons to you, why relief prayed should not be granted;
ii. To disclose particulars of the assets other than properties and assets specified by the Applicant under serial number 3A of the Original Application;
iii. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the Original Application pending hearing and disposal of the Application for attachment of the properties;
iv. You shall not be transferred by way of sale, lease or otherwise except in the ordinary course of his business any of the assets over which security interest created and / or other assets and properties specified or disclosed under serial no. 3A of the Original Application without prior approval of the Tribunal;
v. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or Financial Institutions holding security interest over such assets.
You are also directed to file written statement with a copy thereof furnished to the Applicant and to appear before the Registrar, Debts Recovery Tribunal-2, on 19-09-2025 at 10-30 A.M, failing which the Application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this the 11th Day of August 2025.
Signature of the Officer Authorized to issue summons.

వార్త

తోటివారితో మంచిగా జీవించు. నీ మంచితనాన్ని తోటివారికి పంచు. మంచితనం నిన్ను ఎల్లప్పుడూ కాపాడుతుంది.

-టాల్‌స్టాయ్

# ఉపశమనం లేదా?


ఈ భూమ్మీద 71 శాతం జలరాశులుంటే మిగతాదంతా భూభాగమే. ఇలాంటి చోట ప్రకృతి విధ్వంసాల సమయంలో భూభాగం మీదకొచ్చే జలాలు సృష్టించే విలయాలు అన్నీఇన్నీ కావు. ప్రకృతి ప్రకోపాలు పరాకాష్ఠకు చేరినప్పుడు మానవాళికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జరిగే నష్టాలు చెప్పనలవి కాదు. క్లౌడ్‌బరస్ట్, భూకంపాలు, వరదలు, తుఫాన్లు అన్నీ ఒక్కటొక్కటిగా మీద పడ్తున్నాయి.ప్రకృతి విధ్వంసాలు జరిగినప్పుడల్లా మానవ తప్పిదాలను ప్రభుత్వ వైఫల్యాలను గుర్తు చేసుకొని నిందిస్తుంటాం. కానీ వాటి దుష్ఫలితాలపై మానవాళి ఏమాత్రం పట్టించుకోవడం లేదనే చెప్పాలి. ఇటీవల కాలంలో ప్రకృతి విలయాలు హెచ్చుమీరిపోయాయి. 2024లో జులై 30న కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌లో కొండచరియలు మీదపడి ఆ గ్రామంలో 420మంది ప్రాణాలు కోల్పోయారు. ఆఫ్రికాలోని సూడాన్‌లో కూడా ఇలాంటి ఘోర విపత్తు సంభవించింది. మర్రాహ్ పర్వత శ్రేణుల సమీప గ్రామంపై విరిగిపడిన కొండచరియల కారణంగా'తరసిక్' అనే గ్రామం యావత్తు కొట్టుకుపోయింది. వెయ్యి మందికిపైగా సజీవ సమాధి అయ్యారు. ఆ విపత్తులో ఒకే ఒక్కడు బయటపడ్డాడంటే అదేదో దైవసంకల్పమేననిపిస్తోంది. భారీవర్షాలు ఆ ప్రాంతానికి కొత్తకాకపోయినా ఇలాంటి ప్రాణనష్టంలో ఇదే ఎక్కువ. పురాతన అగ్ని పర్వత ప్రాంతం ఇది. తీవ్ర కరువు ప్రబలడంతో అక్కడి వాసులు కేవలం గడ్డితినే బతుకుతున్నారని గతంలోనే ఐక్యరాజ్యసమితి తల్లడిల్లింది. వారిపై ఈ ఘోర విపత్తు కక్షగట్టినట్లుంది. ఇదేదో ఒక ప్రాంతానికో ఓ దేశానికో ఓ రాష్ట్రానికో సంబంధించిన విషయం కానందున ప్రపంచం యావత్తు ఆలోచించదగినవే. మరు భూముల్లో మృతదేహాలు కూడా కానరాని విపత్తులకు వగచి లాభం లేదు. పెను విపత్తులొస్తాయని గుర్తించే స్థాయికి శాస్త్ర విజ్ఞానం ఎదిగినా కూడా వాటి నుంచి భద్రత కల్పించుకోగల స్థాయిలో జనం ఆలోచించడం లేదేమోననిపిస్తుంది. చాలా సందర్భాల్లో ఎప్పుడూ తారసిల్లని జలప్రళయం సంభవిస్తోంటే కష్టాలను, కన్నీళ్లని మింగేసి ఆకాశం కేసి చూసి దేవుడి కృపాకటాక్షాల కోసం ఎదురుచూడటమే అవుతుంది. ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక సహాయాలు ఏమూలకీ సరిపడవు. అంతర్జాతీయ సమాజాలు అన్నివేళలా స్పందించి స్నేహ హస్తమందించే స్థితి లేదు. మొన్న ఆగస్టు 31న తూర్పు అఫ్ఘానిస్థాన్‌లోని పక్టికా ప్రావిన్స్‌లో సంభవించిన భూకంప ప్రకోపానికి 1400మంది మట్టిపాలయ్యారు. అక్కడ భూకంప తీవ్రతను తట్టుకునే గృహ నిర్మాణాలు అరుదు. వారి ఆర్థిక స్థితి అంతకన్నా ఎదగనివ్వవు. అఫ్ఘానిస్థాన్ ప్రపంచంలోనే అత్యంత క్రియాశీల భారత్ ప్లేట్‌లకు, యురేషియన్ ప్లేట్లకు మధ్య ఉంది. కనుక భూకంపాలనెదుర్కోవడం తప్పనిసరి పరిస్థితి ఆ దేశంలో ఉన్న రాజకీయ అస్థిరతతో జనం మంచి ఆర్థిక పరిస్థితులకు దూరంగాఉంటారు. అక్కడి పాలకులు తాలిబన్‌లు అంతర్జాతీయ సమాజానికి అందుబాటులో లేనందున బయటి నుంచి వచ్చే సహాయ సహకారాలు బహు తక్కువగా ఉంటాయి. 1998లో అఫ్ఘానిస్థాన్ భూకంపంలో నాలుగువేల మంది ప్రాణాలు కోల్పోయారు. జపాన్, టర్కీ వంటి దేశాలు పాటిస్తున్న భూకంపాల నుండి రక్షణ కల్పించే భవన నిర్మాణాలు చేపట్టడం ఒక ఎత్తయితే ఐక్యరాజ్యసమితి ఆర్థిక దాతృత్వ ఫలాలను అందుకోవడం మరో ఎత్తు. ఈ రెండూ అఫ్ఘాన్‌లకు దూరమే.భారతదేశంలో కనీసం 16రాష్ట్రాలు, హిమాలయ పర్వతశ్రేణుల్లో రెండు కేంద్రపాలిత ప్రాంతాలు ఈశాన్య ప్రాంతంలోని పర్వతప్రాంతాలు, పశ్చిమ కనుమల ప్రాంతాలన్నీ కొండచరియలు విరిగిపడే అవకాశాలున్న ప్రాంతాలేనని జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో తేలింది. అయితే అక్కడ చేపట్టాల్సిన భద్రతా చర్యలపై ఇంకా పరిశోధనలు చేయాల్సిన అవశ్యకత ఉంది.హిమాలయ ప్రాంతాల్లో చెట్లనుఅధిక స్థాయిలో కొట్టిపడేయడం వల్ల మట్టి వర్షాలకు కొట్టుకుపోయి కొండచరియలు విరిగిపడుతున్నాయన్న ఆందోళన ఉంది. ఆ కారణం చేతనే వరదతోపాటు బురద పంట పొలాల్లోకి, ఇళ్లల్లోకి చేరుతోంది. ఆప్రాంతంలో పర్యావరణం నాశనమౌతోంది. ఈ విషయం తెలిసినా అక్కడ ప్రభుత్వాలు తగిన జాగ్రత్తలు పాటించడం లేదు. ప్రయివేటు వ్యక్తులు సైతం తమ ఆర్థిక అవసరాల కోసం అడవులను నరికి వేస్తున్నారు. విపత్తులకు సంబంధించి ముందస్తు ప్రణాళికలేవీ ఆయా ప్రభుత్వాల వద్దలేకపోవడం చింతించాల్సిన విషయం. ఉత్తరాది రాష్ట్రాలతోపాటు తెలుగు రాష్ట్రాలు కూడా ప్రకృతి ప్రకోపానికి విలవిల్లాడుతున్నాయి. ఉత్తరాఖండ్‌లో సంభవిస్తున్న 'క్లౌడ్'బరస్ట్‌లు ఆ ప్రాంత వినాశనానికి దారితీస్తోంది. ఎన్నో ఇళ్లు కూలి ప్రాణనష్టం సంభవిస్తోంది. జమ్మూకాశ్మీర్ రాష్ట్రాలలో విశేషమైన ప్రాణనష్టం వాటిల్లింది.జమ్మూకాశ్మీర్‌లో పాతికేళ్లుగా కనీవినీ ఎరుగని వర్షాలు కురుస్తున్నాయి. జమ్మూకాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ వర్ష బీభత్సానికి 50మందికి పైగా చనిపోయారు. పంజాబ్ పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. ఉత్తరాది వర్షాల స్థాయిని గమనిస్తే గత యేడాది కన్నా 74 శాతం ఎక్కువ వర్షపాతం నమోదైందని వాతావరణ సమాచారం కేంద్రం అంచనా. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ఎన్నడూ లేని విధంగా ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తోంది. తెలంగాణలోని నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ప్రకృతి విధ్వంసం అంతా ఇంతా కాదు. క్లౌడ్‌బరస్ట్‌లో కుంభవృష్టి కురుస్తోంది. ఎక్కడికక్కడ జనజీవనం స్తంభిస్తోంది.పంటలన్నీ నీట మునిగాయి. అసాధారణ ప్రకృతి వైపరీత్యాల నుంచి చాకచక్యంగా బయటపడే ప్రణాళికలతో ప్రభుత్వాలు తమ ప్రజల్ని కాపాడుకోవాలి.

దేశభక్తులెప్పుడూ దేశం కోసం తాము మరణిస్తామంటారు. కాని ఎవరినైనా చంపుతామని మాత్రం అనరు.



బర్ట్రండ్ రస్సెల్

తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.



శామ్యూల్ జాన్సన్

## ప్రజావాక్కు



### స్థానిక యువతకు కొత్త అవకాశాల దారులు

స్థానికకోటాకు సంబంధించిన రాష్ట్ర నియమాలను సుప్రీం కోర్టు సమర్థించడం ఒక ముఖ్యమైన తీర్పు. విద్యా సంస్థలు లేదా ఉద్యోగాలలో స్థానిక విద్యార్థులకు ప్రాధాన్యత ఇచ్చే విధానాలను రూపొందించే అధికారం రాష్ట్రాలకు ఉందనే సూత్రాన్ని ఇది బలోపేతం చేస్తుంది. ఈ నిర్ణయం స్థానిక యువతకు అవకాశాలను నిర్ధారిస్తుంది కాబట్టి, అనేక ప్రాంతీయ సమూహాలు ఈ నిర్ణయాన్ని స్వాగతించే అవకాశం ఉంది.అయితే, ఇది స్థానిక ప్రయోజనాలను జాతీయ సమైక్యత అన్ని పౌరులకు సమాన అవకాశాలతో సమతుల్యం చేయడం గురించి చర్చలకు కూడా దారి తీయవచ్చు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### మాతృభాషలో విద్యకు ప్రాధాన్యమివ్వాలి

భారత విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో, వారి ఆలోచన శక్తి,సృజనాత్మకత,సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈపరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం.విద్యపరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా,విద్యార్థుల మేధో వికాసానికి దోహదపడేలా ఉండాలి. ప్రపంచంలోని ఉత్తమ విద్యా విధానాలు వ్యక్తిత్వ వికాసం, స్వతంత్ర ఆలోచన, సృజనాత్మకతకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. భారత విద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. మాతృభాషలో విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి.

- సి.హెచ్. సాయిరుత్విక్, శ్రీకాకుళం

### అమెరికానే ఆధారమా?

మన దేశంలోవిద్యనుండి ఉద్యోగంవ్యాపారం అన్నీ రంగాలు అమెరికా పై ఆధారపడుతున్నాయి. మన దేశంలో చదివి విదేశంలో ఉద్యోగం. మన దేశంలో గ్రాడ్యుయేట్ అమెరికాలో ఉన్నత విద్య. అమెరికాలో వరుడితోనే వివాహం. ఇలా ప్రతిదీ అమెరికాపై ఆధార పడుతున్నాం. వ్యాపార ఎగుమతులు దిగుమతులకు కూడా ఆ దేశంపైనే విపరీతంగా ఆధారపడిన మనంఇప్పుడు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అనే పరిస్థితిలో ఉన్నాం.కావునా ఇకనైనా అమెరికాపై అతిగా ఆధారపడవద్దు.

- సి. శేషగిరి, సికింద్రాబాద్

### ప్రకృతి విలయం

ఈ మధ్య విరామం లేకుండా కుండ పోతగా కురిసిన వర్షాలకు ప్రజా జీవనం అతలాకుతలమై పోయింది. ఆస్తులు, పంటలు బాగా దెబ్బతిన్నాయి. తెలంగాణ జిల్లాలలో ఇళ్ళు నీట మునిగిపోగా రహదారులన్నీ పాడయి పోయాయి. ఎక్కడ చూసినా గుంతల మయమే. ఇళ్ళల్లోకి విషపు పురుగులు ప్రవేశించాయి. రోగాలు చుట్టు ముట్టాయి.ఆసుపత్రులు ఖాళీ లేకుండా పోయాయి. బీద బిక్కి చేతిలో డబ్బులు లేక విలవిల్లాడి పోయారు. కొందరు నీటి ప్రవాహంలో కొట్టుకు పోయి మరణించారు. ఎన్.డి.ఆర్ ఎఫ్. ఎస్.డి.ఆర్. ఎఫ్. దళాలు చేతనయినంత సహాయం చేసాయి. ఇటువంటి ప్రకృతి ప్రళయాలు సంభవించినప్పుడు వాటిని ఒడుపుగా తట్టుకొని పైన ఉదహరించిన ఉపద్రవాల నుండి సురక్షితంగా బయటపడే మార్గాలను అన్వేషించి ఆచరణలో పెట్టవలసిన గురుతర బాధ్యత కేవలం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### నిజాయితీకి తూట్లు

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ విద్యావ్యవస్థలో రెగ్యులర్, ఎం.టి. ఎస్, పార్ట్ టైం, కాంట్రాక్ట్, గెస్ట్ అని ఐదు రకాల నియామకాలతో ప్రభుత్వం ద్వారా తరగతులు నడుస్తున్నాయి. అందరు చేసేది పనిఒకటే.కాని వేతనాల వ్యత్యాసం కొండకు కొమ్మకు ఉన్నంత ఉంటుంది. వీరిలోనే అన్ని రకాలఉన్నత విద్యావంతులున్నప్పటికీ గౌరవ మర్యాదల్లో కూడా చాలా వ్యత్యాసముంటుంది. ఏదో ఒకరూపంలో పనిచేయించుకొని పబ్బంగడుపుకొనే ధోరణే తప్ప మానవతా దృక్పథంతో ఆలోచించేవారు లేరు.అంతే కాదు గెస్ట్ లెక్చరర్ల వంటికొన్ని నియామకాలలో తమ కనుకూలురను నియమించు కొని నిజాయితీకి తూట్లు పొడిచారు.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

### తగ్గిన పేదరికం..

భారత్‌లో పేదరికం భారీగా తగ్గిపోయిందని ప్రపంచ బ్యాంకు గణాంకాలు పేర్కొన్నాయి.ఈ లెక్కలు చెప్పిన వారు పట్టణాల్లో గ్రామాల్లో సర్వేలు చేసే చెప్పారా అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వ పథకానికి నోచుకోలేనివారు గంజి నీళ్లకు కష్టపడుతున్నారు. మన దేశం చాలా పేద దేశమని పూర్వ రిజర్వుబ్యాంకు గవర్నరు రఘురామ్ రాజన్ ఈ మధ్యనే అన్నారు. ఈ పేదరి కంలోఉద్యోగం చేసి రిటైర్ అయిన వారు కూడా ఉన్నారు.

- ఎం. రామారావు, హైదరాబాద్

మనవి: ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మానవ అక్రమ రవాణా నిరోధంలో విఫలం!

అక్రమ రవాణాలో బయటపడిన వారిని నేరస్థుల వలే షెల్టర్‌హోమ్‌లలో సంవత్సరాల పాటు నిర్బంధంలో ఉంచడం భావ్యంకాదు. అందుకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిటీ ఆధారిత పునరావాసం కోసం సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయవలసి ఉంది. తద్వారా వారు సమాజంలో కలిసిపోయి జీవించేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ రవాణా బాధిత మహిళలు కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, సహాయక సేవల సమీక్ష, పర్యవేక్షణ, వాటి అమలు కోసం ఏర్పాటు చేసే కమిటీలలో సెక్స్ వర్కర్లు, అక్రమ రవాణా నుండి బయటపడిన వారికి ప్రాతినిధ్యం కల్పించవలసి ఉంది. బాధితులు తమ హక్కులు తిరిగి పొందేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు స్పష్టమైన, పటిష్టమైన విధానాలు, సంస్కరణలతో ప్రభుత్వాలు వీరిని అన్ని విధాల ఆదుకోవలసిన అవసరం ఉంది.



శిరందాసు నాగార్జున

మానవ అక్రమ రవాణా, వ్యభిచారం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోంది. మానవ అక్రమ రవాణా విషయంలో ఆడ, మగ తేడాలేదు. అయితే, ఆడపిల్లలే అధికంగా ఉన్నారని సమాచారం. బాలికలను, మహిళలను వ్యభిచార గృహాలకు తరలిస్తున్నారు. అవయవాల కోసం కూడా మానవ అక్రమ రవాణా జరుగుతోంది. రాష్ట్రంలో మహిళా సెక్స్ వర్కర్లు గణనీయంగా ఉన్నారు. ఓ పక్క అక్రమ రవాణా, మరోపక్క ఆర్థిక పరిస్థితుల వల్ల సెక్స్ వర్కర్ల సంఖ్య పెరుగుతోంది. ఇది చాలా ఆందోళనకరమైన అంశం. ఒక నివేదిక ప్రకారం 2021లో 1,33,447 మంది మహిళా సెక్స్ వర్కర్లతో రాష్ట్రం మొదటి స్థానంలో ఉండగా, 2024లో 1,19,367 మందితో రెండవ స్థానంలో ఉంది. మానవ అక్రమరవాణా, వ్యభిచారం నిరోధించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఈ అంశాన్ని ప్రభుత్వాలు ఏవీ తీవ్రంగా పరిగణిస్తున్నట్లు కనిపించడంలేదు. ఇందుకోసం రాష్ట్రంలో ఓ పటిష్టవంతమైన వ్యవస్థలేదు. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల్లో మానవ అక్రమరవాణా నిరోధక యూనిట్స్ (యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఏహెచ్‌టీయూ)లను ఏర్పాటు చేశారు. వాటికి పోలీస్ స్టేషన్ హోదా కల్పించారు. అయితే, ఇప్పటి వరకు ఏ ఒక్క యూనిట్‌లో ఒక్క ఎఫ్ఐఆర్ కూడా నేరుగా నమోదు చేయలేదు. స్థానిక పోలీస్ స్టేషన్‌లు తమ వద్ద ఉన్న పిల్లలు, యువతుల మిస్సింగ్, అక్రమ రవాణా కేసులు ఈ మానవ అక్రమరవాణా నిరోధక యూనిట్స్‌కు బదిలీ చేయవలసి ఉంది. ఆ కేసులను ఏహెచ్‌టీయూలు స్వతంత్రంగా దర్యాప్తు చేపట్టాలి, కానీ వాస్తవ పరిస్థితుల్లో అలా జరగడం లేదు. దాంతో ఆ కేసులు విచారణ నీరుగారిపోతోంది. గత 5 ఏళ్లుగా కనీసం 10 శాతం మంది నిందితులకు కూడా శిక్షలు పడలేదు. శారీరక దోపిడీ లేదాలైంగిక దోపిడీ, బానిసత్వం, దాస్యం లేదా అవయవాలను బలవంతంగా తొలగించడం, పిల్లలు, మానవ అక్రమ రవాణా ముప్పును ఎదుర్కోవడానికి భారతీయ శిక్షాస్మృతి సెక్షన్ 370, 370ఎ ఉన్నాయి. లైంగిక వేధింపులు, దోపిడీనుండి పిల్లలను రక్షించడానికి లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ పోక్సో (పీఓసీఎస్ఓ) చట్టం చేశారు. బాలికలు, మహిళలను అమ్మడం, కొనడం, స్త్రీలు, పిల్లల అక్రమ రవాణాకు సంబంధించి భారతీయ శిక్షాస్మృతిలో నిర్దిష్ట చట్టాలు అనేకం ఉన్నాయి. ఇన్ని చట్టాలు, జీఓలు ఉన్నప్పటికీ ఫలితంలేదు. వాటిని అమలు చేయడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమవుతోంది. బాధిత బాలికలకు, మహిళలకు తగిన రీతిలో పునరావాసం, పరిహారం లభించడంలేదు. 2016 నుండి 2022 వరకు ఆంధ్రప్రదేశ్‌లో 2,460 మందిని అక్రమ రవాణా, వ్యభిచార గృహాల నుంచి రక్షించారు. వారిలో పది శాతం మందికి కూడా పునరావాస సహాయం లభించలేదు. దీని వలన వారు తిరిగి లైంగిక దోపిడీకి గురయ్యే



ప్రమాదం ఉంది. అక్రమ రవాణాదారులకు శిక్ష విధించేరేటు 8 శాతం మించిలేదు.వీరికి అందాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఏవీ అందలేదు. పునరావాస కార్యక్రమాలు, నష్టపరిహారం అందించడంలో ఆ నాటి రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. ముఖ్యంగా నల్సా (నేషనల్ లీగల్ సర్వీస్ అథారిటీ) వారు 2015లో రూపొందించిన పథకం ప్రకారం నరక కూపాల నుంచి విముక్తి పొందిన ప్రతి మహిళకు లేదా బాలికకు లక్ష రూపాయల నుంచి రూ.8 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి. అదేవిధంగా, జీవో ఎంఎస్ నెంబర్ 28ప్రకారం విముక్తి పొందిన బాధితులకు రూ.20 వేలు తక్షణ ఆర్థిక సహాయం అందజేయాలి. కానీ, విముక్తి పొందినవారిలో ఐదు శాతం మందికి మించి ఆర్థిక సహాయం అందలేదు. బాధితులకు రక్షణ కరువైంది. బాధితుల పిల్లలు వివక్షకు గురవడం మరో తీవ్రమైన అంశం. ఇది బాధిత మహిళలకు అయిన గాయాలను ఇంకా తీవ్రం చేస్తోంది. సెక్స్ వర్కర్లను అనధికారిక కార్మికులుగా పరిగణించి, వారికి అందించే అన్ని సంక్షేమ పథకాలు వీరికి కూడా వర్తింపచేయాలని జాతీయ మానవ హక్కుల కమిషన్ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఆ ఆదేశాలు అమలు కావడంలేదు. న్యాయవ్యవస్థ కూడా ఈ బాధిత మహిళలు, బాలికలరక్షణ, వారి పునరావాసం, ఉపాధి వంటి విషయాలలో ప్రత్యేక దృష్టి సారించవలసి ఉంది. సెక్స్ వర్కర్లను, వ్యభిచార గృహాలు, అక్రమ రవాణా నుంచి రక్షించబడినవారి సంక్షేమం కోసం అక్రమరవాణా బాధిత మహిళల రాష్ట్ర సమాఖ్య విముక్తి, హెచ్ఈఎల్‌పీ(సొసైటీ ఫర్ హెల్ప్ ఎంటైర్ లోయర్ అండ్ రూరల్ పీపుల్)వంటి స్వచ్ఛంద సంస్థలు ఎన్నో ఏళ్లగా కృషి చేస్తున్నాయి. బాధిత మహిళల తరఫున పోరాటం చేస్తున్నాయి. అయినా, ప్రభుత్వాల నుంచి తగినంత స్థాయిలో స్పందన రాకపోవడం బాధాకరం. విముక్తి పొందిన బాలికలు, యువతుల సంక్షేమంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టిపెట్టవలసి ఉంది. వారికి న్యాయం, గౌరవం, ఉపాధి, ఆర్థిక భద్రత కల్పించడం వంటి అంశాల విషయమై ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవలసి ఉంది. వ్యభిచారం, అక్రమ రవాణా నుండి బయటపడేవారికి ప్రత్యామ్నాయ జీవనోపాధిని కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక కార్యక్రమాన్ని రూపొందించాలి. దానిని పటిష్టవంతంగా అమలు చేయాలి. వారు మళ్లీ గౌరవప్రదంగా సమాజంలో బతికే వెసులుబాటు కల్పించాలి. వ్యభిచారం,అక్రమ రవాణా నుండి బయటపడిన వారికి రక్షణ, సంక్షేమం, నష్ట పరిహారం కోసం సింగిల్ విండో విధానం ద్వారా వారు ప్రయోజనాలు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసి ఉంది. అక్రమ రవాణాలో బయటపడిన వారిని నేరస్థుల వలే షెల్టర్‌హోమ్‌లలో సంవత్సరాల పాటు నిర్బంధంలో ఉంచడం భావ్యంకాదు. అందుకు ప్రత్యామ్నాయంగా కమ్యూనిటీ ఆధారిత పునరావాసం కోసం సమర్థవంతమైన వ్యవస్థను ఏర్పాటు చేయవలసి ఉంది.తద్వారా వారు సమాజంలో కలిసిపోయి జీవించేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ రవాణా బాధిత మహిళలు కోసంఅమలు చేస్తున్న వివిధసంక్షేమ పథకాలు, సహాయక సేవల సమీక్ష, పర్యవేక్షణ, వాటి అమలు కోసం ఏర్పాటు చేసే కమిటీలలో సెక్స్ వర్కర్లు, అక్రమ రవాణా నుండి బయటపడిన వారికి ప్రాతినిధ్యం కల్పించవలసి ఉంది.బాధితులు తమ హక్కులు తిరిగి పొందేందుకు, ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు స్పష్టమైన, పటిష్టమైన విధానాలు, సంస్కరణలతో ప్రభుత్వాలు వీరిని అన్ని విధాల ఆదుకోవలసిన అవసరం ఉంది. ●

# భారత్, చైనా సంబంధాల్లో కొత్త పరిణామాలు

సి.హెచ్.ప్రతాప్

భారత్, చైనా సంబంధాలు ఎన్నాళ్లుగానో ఉద్రిక్తతలతో, విరుద్ధ సంకేతాలతో నిండిపోయి ఉన్నాయి. సరిహద్దు వివాదాలు, సైనిక ఉద్రిక్తతలు తరచూ ఇరుదేశాల మధ్య ఉద్విగ్న వాతావరణాన్ని సృష్టిస్తుంటే, మరోవైపు వాణిజ్య రంగంలో మాత్రం అపూర్వ స్థాయిలో పరస్పర ఆధారపడుతున్న దృశ్యం కనబడుతోంది. ఇటీవల జరిగిన బ్రిక్స్ సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌ల మధ్య జరిగిన భేటీ ఈ సంబంధాలకు కొత్త ఊపిరి నింపినట్లైంది. ఇరువురు నాయకులు సరిహద్దు సమస్యలను పరిష్కరించేందుకు రాజకీయ స్థాయిలో చర్చలు కొనసాగించాలని అంగీకరించడం, పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరించే సంకేతంగా భావించబడుతోంది. ఈ సమావేశం తక్షణ ఫలితాలను ఇవ్వకపోయినా, రెండు దేశాల మధ్య ఏర్పడిన గోడలను కొంతమేర దాటే ప్రయత్నంగా చూడవచ్చు. అయితే, సరిహద్దు సమస్యల విషయంలో పూర్తి స్థాయి పరిష్కారం ఇంకా అందని ద్రాక్షగా మిగిలిపోవడం సమస్య క్లిష్టతను బయటపెడుతోంది. గల్వాన్ లోయ ఘర్షణతర్వాత ఇరుదేశాల మధ్య ఏర్పడిన అనుమానాలు ఇంకా తొలగిపోలేదు. చైనా తరచూ సరిహద్దు వద్ద కొత్త మౌలిక వసతులు నిర్మించటం, భారతదేశం కూడా తన సైనిక సన్నాహాలను పెంచటం ఇవి పరస్పర నమ్మకానికి పెద్ద అడ్డంకులుగా మారుతున్నాయి.ఇక వాణిజ్య రంగం పూర్తిగా భిన్న దృశ్యాన్ని చూపిస్తోంది. భారత్-చైనా ద్వైపాక్షిక వాణిజ్యం గతే దాదిలోనే 136 బిలియన్ అమెరికన్ డాలర్లను దాటింది. ఇందులో భారత్ చైనాపై అధికంగా ఆధారపడిన దృశ్యం కనిపిస్తోంది. ఔషధాల ఉత్పత్తి, ఎలక్ట్రానిక్స్,



పరికరాల రంగాల్లో చైనా సరఫరాలు భారత్‌కు అనివార్యమవుతున్నాయి. ఈ విరుద్ధతల కలయికే ఇరుదేశాల సంబంధాల అసలు స్వరూపాన్ని ప్రతిబింబిస్తోంది. మోదీ- జిన్‌పింగ్ సమావేశం కనీసం ఈ సంబంధాలను సరైన దిశలో మళ్లించాలనే ఆకాంక్షను వ్యక్తం చేసింది. సరిహద్దు వివాదాలు పరిష్కార దిశగా కదిలితే, వాణిజ్య సంబంధాలు మరింత బలపడటమే కాక, ఆసియా ఖండంలోని శాంతి, స్థిరత్వం, ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయి. భారత్, చైనా ప్రపంచంలో అతిపెద్ద అభివృద్ధి చెందుతున్న దేశాలు కావడంతో, వీరి మధ్య సహకారం లేకుండా ప్రపంచ వేదికపై పెద్ద మార్పులు సాధ్యం కావు. ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలపరచడానికి కొన్ని కీలకమైన చర్యలుఅవసరం. లడఖ్, అక్సాయ్ చిన్, అరుణాచల్‌ప్రదేశ్ వంటి ప్రాంతాల్లో సరిహద్దు స్పష్టతపై స్థిరమైన ఒప్పందం కుదుర్చుకోవాలి. ఇరుదేశాల సైన్యాల మధ్య విశ్వాసం పెంచేందుకు హాట్‌లైన్ లు,సంయుక్త శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలి. భారత్ నుంచి ఎగుమతులను ప్రోత్సహించి, దిగుమతులపై ఆధారాన్ని తగ్గించే విధానాలను చైనా సహకరించాలి.విద్యార్థుల మార్పిడి కార్యక్రమాలు, పర్యాటకాన్ని ప్రోత్సహించడం ద్వారా ప్రజలమధ్య సాన్నిహిత్యం పెంచుకోవాలి. అలాగే వాతావరణ మార్పు, ఉగ్రవాదం, గ్లోబల్ ట్రేడ్ వంటి సమస్యల్లో కలిసి పని చేస్తే రెండు దేశాల ప్రభావం మరింత బలపడు తుంది. అందుకే ఇరుదేశాలు పరస్పర అనుమానాలను పక్కనపెట్టి, విశ్వాస వాతావరణాన్ని పునరుద్ధరించే దిశగా కృషి చేయాలి. సరిహద్దు సమస్యలపై స్పష్టమైన చర్చలు, వాణిజ్యరంగంలో పరస్పర న్యాయమైన విధానాలు, సాం స్కృతిక, విద్యా మార్పిడి వంటి మార్గాల్లో సంబంధాలు మెరుగుపరిస్తే, భారత్-చైనా సంబంధాలు కొత్త శకాన్ని ఆరంభించగలవు. ●

# ఉచిత పథకాలు ఖజానా ఖాళీకి గ్యారంటీలు

పూసాల సత్యనారాయణ

ఎంకి పెళ్లి సుబ్బి చావు కొచ్చింది అన్న చందంగా ఉంది పాలకుల విధానాలు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చుటకు సర్కారీ ఖజానా ఖాళీచేసి అప్పులు కుప్పలుగా చేసి ప్రజల నడ్డివిరుస్తున్నారు. కేంద్రం అప్పు 200లక్షల కోట్లు. కేంద్రం చేసిన అప్పు 140 లక్షల కోట్లు. అప్పుల్లో 70శాతం ప్రధాని చేసింది. విదేశీ పర్యటనల కొరకు 1846 కోట్లు ఖర్చు పెట్టి11 ఏళ్లలో 144 దేశాలు చుట్టివచ్చి గ్లోబల్ లీడర్‌గా ఎదిగాడు. ఆదాయంలో 37శాతం వడ్డీ కట్టవలసి వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రజాదరణ నేతగా ప్రసిద్ధి చెందారు. దేశాభివృద్ధి ముక్కోటి దేవతలెరుగు, అప్పుల్లో మాత్రం పరుగో పరుగు. దేశానికి స్వాతంత్రం వచ్చి 79 ఏళ్లు ఇంకెప్పుడు అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడేది. 'ఇంట గెలిచి రచ్చ గెలవాలి' అదెక్కడా మచ్చుకైనా కానరాదు. లౌకిక రాజ్యంలో దేశ ప్రధాని హిందూ భావజాలంతో పరిపాలన సాగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ప్రతిపక్షాలు దుమ్మెత్తి పోస్తున్నాయి. ఎలక్షన్ కమిషన్‌తో కుమ్మక్కై దొంగ నోట్లతో అధికారం చేబట్టారని తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొనుచున్నాడు. ఇదేకాకుండా పారిశ్రామిక దిగ్గజాలకు 16 లక్షల కోట్లు మాఫీచేశాడని, బ్యాంకు ఖాతాలో మినిమం బ్యాలెన్స్ ఉంచే స్థోమత లేని పేదల నుండి 8500కోట్లు వసూల్ చేసి విమర్శలకు గురి అయ్యాడని సోషల్ మీడియా కోడైకూస్తున్నది. కేంద్రం ఇలా అప్పులు చేసుకొంటూ ప్రజాధనం వృధా చేస్తూనే రాష్ట్రాలు అప్పు చేయవద్దని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. మతానికి అంటిపెట్టుకొని ఉన్న పాలనతో అభివృద్ధి చెందడం అనేది గొంతెమ్మ కోరికే అవుతుంది. అందుకే అన్నాడు అరుణ్ ప్రకాశ్ నావికా దళ మాజీ చీఫ్ 'ఓ పక్క చైనా జపాన్ టెక్నాలజీ, కృత్రిమ మేధస్సుతో యంత్ర రంగాలలో పోటీపడి ఎదుగుతుంటే మనం మాత్రం గుళ్లు, గోపురాలు, మక్కాలు, మసీదులు, చర్చ్‌లు గురుద్వారాలంటూ కాలాన్ని వృధా చేస్తున్నాం' ఇది నగ్నసత్యం. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఒరిగింది ఏమి లేదు. చిల్లి కుండలో పోసిన నీరు లాగా వృధా అవుతుంది. తద్వారా ప్రజాధనం ధనవంతుల చేతికే పోతుంది. ఆర్థిక నియంత్రణ గాడి తప్పి అనేక దుష్పరిణామాలకు దారి తీస్తుంది. అభివృద్ధి హామీలు పక్కకు పెట్టి మతపరమైన రాజకీయాలకు ముందుకు రావడం ప్రతిపక్షాల తీవ్ర విమర్శలకు కారణమవుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ మాటలు ప్రస్తావించవలసి వస్తుంది.'సిరా చుక్కమౌనం వహిస్తే మద్యం చుక్క రాజ్యమేలుతుంది.మేధావులు మౌనం వహించినంత కాలం మూర్ఖులు రాజ్యం ఏలుతారు'యదార్థవాది లోక విరోధి. తెలంగాణ ప్రభుత్వం విషయానికి వస్తే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలముందు ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు చేయలేక ప్రజలలో విశ్వాసం క్రమేణా కోల్పోతుంది.ఈ బలహీనతనుఆసరా చేసుకొని సొంత పార్టీ నాయకులే గాకుండా ప్రతిపక్షాలు చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విరుచుక పడుతున్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ పథకాలలో లక్షల కోట్ల అవినీతి కుంభకోణాలు చోటు చేసుకున్నట్లు వార్తలు చక్కెర్లు కొట్టాయి. బిఆర్ఎస్ ప్రవేశ పెట్టిన పథకాలు ఆదాయానికి మించి ఉండడంతో అవే పథకాలు కొనసాగించుటకు తలకుమించిన భారమై తలలు పట్టుకుంటు




న్నారు. ఖర్చు చేసే ముందు ఆలోచన లేకనే ఈ ఇబ్బందులు. ఆర్థిక క్రమశిక్షణ లేని పనులు రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నాయి. ఆసరా పింఛను పథకాలకు ఆసరా లేకుండా పోయింది. వికలాంగులు,ఒంటరి మహిళలు ఆర్థిక సహాయం అందక లబోదిబో అని మొత్తుకొంటున్నారు. ఇంకో దిక్కు ఆర్టీసీ సంస్థకు లక్షల కోట్ల రూపాయలు మహిళల ఉచిత ప్రయాణాలకు చెల్లించుతున్నారు. తెచ్చిన అప్పులపై వడ్డీకి కూడా సరిపోవడం లేదని పాలకులు చెబుతున్నారు. 'మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె' అన్న చందంగా ఉంది ప్రభుత్వ వైఖరి. బోనాల పండుగకు ప్రభుత్వం కోట్లు ఖర్చు పెట్టీ వేడుకలు చెయ్యడమేమిటి? సంస్కృతి సంప్రదాయం పేరిట ప్రజాధనం వృధాకాక మరేమిటి?ఇది అసమర్థ పరిపాలనకు కొండంత నిదర్శనం.ప్రభుత్వకార్యాలయాలకు, విద్యాసంస్థలకు సొంత భవనాలు ఉన్నాయా? సరిపోయే సిబ్బందిఉన్నారా? అద్దెభవనాలు ఎందుకు? కులభవనాలు కట్టడం అవసరమా? గాడి తప్పిన ఆర్థిక క్రమశిక్షణ పాలకులకు గొడ్డలి దెబ్బ. ప్రభుత్వ ఖజానా ఖాళీచేసి అప్పులు కుప్పలుగా తెస్తే ఆ భారంఎవరు మోయాలి? ప్రజలే కదా? పాలకులు సొంత జేబు నుండి ఖర్చు పెడుతున్నారా?. మేధస్సు ఉపయోగించకుండా చెమట చిందించకుండా ఉచితాలతో లబ్ధిపొందడం అనేది ప్రకృతికి సిద్ధాంతానికి విరుద్ధం. అధికారం కొరకు రాజకీయ నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారు.పనిచేయకుండా కూర్చొని తింటే హిమాలయాలు కూడా కరిగిపోతాయి. సోమరిపోతులుగా తయారై తన కాళ్లపై తాను నిలబడకుండా మానసిక,శారీరిక,వికలాంగులై ప్రభుత్వాలకు గుదిబండగా తయారవుతారు ఇలా అయితే దేశమేగతి బాగుపడాలి?. ఆర్థికవ్యవస్థ విషయంలో అరిస్టాటిల్ చెప్పినది ఆచరణీయం ఆమోదయోగ్యం 'నీవు సంపాదించే దాని కన్న తక్కువ ఖర్చు చేయగలిగితే నిన్ను మించిన ఆర్థిక నిపుణుడు ఉండడు' ఇది పాటించే ప్రభుత్వాలు కనబడితే ఒట్టు పాలనా యంత్రాంగంలో ఆర్థిక నిపుణులు ముఖ్య సలహాదారుల సేవలు ఎక్కడా కనబడవు సెక్రటేరియట్‌లో అనవసరమైన పోస్టులను కలుపు మొక్కల్లా ఏరివేయాలి.ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచితంగా ప్రయాణాలెందుకు? ఒకరి సిగలు ఒకరు పట్టుకొని దారుణంగా కొట్టుకోవడానికా! ఓవర్ లోడ్ చేసుకొని బస్సుప్రసవ వేదన పడి ఆక్సిడెంట్‌లు కావడానికా? కండక్టర్ డ్రైవర్ల పై దాడులు చేయడానికేనా? తగిలించి తమాషా చూసే ప్రభుత్వాలు ఫలితం అనుభవించక తప్పదు. 'పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు తెలంగాణ రాష్ట్రం నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాల తెగులు వేరే రాష్ట్రాలకు క్రమేణా కరోనాలా పాకుతుండడం చూస్తున్నాం. రాష్ట్రాలు అప్పుల పాలై సునామీలా వచ్చేదుష్పరిణామాలు ఎదుర్కోక తప్పదు. తెలంగాణ ప్రభుత్వం అప్పుల ఊబిలో ఎంత లోతు వరకు దిగబడిందో. 2024 మార్చి 31 నాటికి తెలంగాణ ప్రభుత్వం అప్పులు రూ.350520.39కోట్లని ఆర్థిక శాఖ వెల్లడించింది.ఎం.పి రఘునందన్ రావు ప్రశ్నకులిఖిత పూర్వక సమాధానం ఇచ్చింది. 10ఏళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. 314545 కోట్లు అప్పులు చేసినట్లు తేల్చింది. 2014-2015లో రాష్ట్ర అప్పులు 69603.87 కోట్లు. ఉచిత పథకాలు ఎన్నికల ముందు కురిపించే వరాల జల్లులు. ఓటు కోసం వేసే చిక్కువలలు. తాత్కాలిక సంతోషం మాత్రమే శాశ్వత పరిష్కారాలు ముమ్మాటికి కావు. ప్రభుత్వ ఖజానా ఖాళీ కాకుండా అప్పులు చేయకుండా దేశాన్ని ప్రగతి పథం వైపు నడిపాలంటే ప్రజాస్వామ్యం చిగురులు తొడిగేలా ఉండాలంటే ఉచితాలకు బదులు ఉపాధి మార్గాలు చూపాలి. ఆదాయానికి మించి ఖర్చు పెట్టకుండా ఆర్థిక క్రమశిక్షణ పాటించాలి ఉత్పత్తులు ఎగుమతులు విరివిగా పెరగాలి. ఒక్క దేశం పై ఆధారపడకుండా పలు దేశాలతో వాణిజ్య సంబంధాలు పెట్టుకోవాలి. మతానికి సంప్రదాయానికి సంబంధించిన ఖర్చులు చేయకుండా విద్య, వైద్య ,గ్రామీణ ప్రాంతాలలో మౌలిక వసతులపై ఫోకస్ చేయాలి. ఆ దిశగా ప్రభుత్వాలు అడుగులు వేస్తాయని ఆశిద్దాం. ●

# భారత్, అమెరికా బంధం ఏకపక్షమే: ట్రంప్



**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** భారత్, అమెరికాల బంధం ఇప్పటివరకూ ఏకపక్షంగా కొనసాగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. భారత్ పై మొన్నటి వరకు అమెరికా ఎలాంటి సుంకాలు విధించలేదని, భారత్ మాత్రం అమెరికా వస్తువులపై 100 శాతం పన్నులు విధించిందని ఆరోపించారు. దీంతో భారత వస్తువులు అమెరికాలోకి డంప్ అయ్యేవనీ, అమెరికా మాత్రం భారత్ కు ఎలాంటి ఎగుమతులు చేయలేకపోయిందని చెప్పారు. భారత దేశం మనపై ప్రపంచంలోనే అత్యధికంగా సుంకాలు విధిస్తుంటే మనమేమో ఫూలిష్ గా భారత్ పై అసలు సుంకాలే వేయలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఈ సుంకాల వ్యత్యాసం వల్ల భారత వస్తువులు మన మార్కెట్ ను ఆక్రమించాయని, ఆ వస్తువులు ఇక్కడ తయారయ్యే అవకాశం లేకుండా పోయిందని చెప్పారు. భారత్ సుంకాల విధానం కారణంగా అమెరికా కంపెనీలు బయటకు వెళ్లి నిర్మాణాలు చేపడుతున్నాయన్నారు. ఈ మేరకు మంగళవారం ఓవెల్ కార్యాలయంలో ట్రంప్ విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భారత్ పై విధించిన సుంకాలను తగ్గించే అవకాశం ఉందా? అన్న ప్రశ్నకు జవాబిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, అమెరికాల మధ్య ఆర్థిక సంబంధాలు ఇన్నాళ్లూ ఏకపక్షంగా కొనసాగాయని, తాను అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాకే మార్పు వచ్చిందన్నారు. అధిక సుంకాల కారణంగా హార్లే డేవిడ్ సన్ కంపెనీ భారత్‌లో ప్లాంట్‌ను నిర్మించి విక్రయాలు జరపాల్సిన పరిస్థితి వచ్చిందని ట్రంప్ ఆరోపించారు.

తాజాగా తాను విధించిన సుంకాల వల్ల వేలాది కంపెనీలు అమెరికాకు వస్తున్నాయని డొనాల్డ్ ట్రంప్ చెప్పారు.

# రష్యా నుంచి అదనంగా ఎస్-400 క్షిపణుల కొనుగోలు

## చైనా, అమెరికా, పాకిస్థాన్‌కు భారత్ చెక్!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** అమెరికాతో టారిఫ్స్ యుద్ధం, పాక్‌తో ఉద్రిక్తతల వేళ భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన గగనతల రక్షణ వ్యవస్థగా పేరుగాంచిన ఎస్400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్‌ని రష్యా నుంచి మరిన్ని కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. మాస్కోతో చర్చలు ప్రారంభించింది. భారత్ ఇప్పటికే ఎస్400 వ్యవస్థలను ఉపయోగిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే పాకిస్థాన్‌తో ఘర్షణల సమయంలో ఈ ఎస్400 గగనతల రక్షణ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసింది. పాకిస్థాన్ డ్రోన్లు, మిసైల్స్‌తో దాడికి ప్రయత్నించగా ఎస్400 సహాయంతో వాటిని భారత్ విజయవంతంగా కూల్చివేసింది. సరిహద్దుల్లో మోహరించిన ఎస్ 400 మిస్సైల్ సిస్టమ్ అడ్డుకున్న విషయం తెలిసిందే. ఖచ్చితత్వంతో సరిహద్దు నుంచి వైమానిక ముప్పును ఎదుర్కోవడంలో ఈ వ్యవస్థ సమర్థవంతంగా పని చేసిన నేపథ్యంలో భారత్ తన వైమానిక రక్షణ సామర్థ్యాన్ని మరింత విస్తరించేందుకు నిర్ణయం తీసుకుంది. చైనా నుంచి పెరుగుతున్న సైనిక ముప్పును ఎదుర్కొనే లక్ష్యంతో ఎస్400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ వ్యవస్థలను కొనుగోలు చేసేందుకు రష్యాతో ఇండియా 5 బిలియన్ల డాలర్ల ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ ఒప్పందం 2018లో కుదిరింది. ఈ ఒప్పందం కింద మొత్తం ఐదు ఎస్400 వ్యవస్థలను కొనుగోలు చేయాల్సి ఉండగా, కొన్ని కారణాల వల్ల సరఫరాలో జాప్యం జరిగింది. ఈ నేపథ్యంలో భారత్‌కు ఇవ్వాల్సిన మిగిలిన రెండు యూనిట్లను 2026లోగా అందజేసేందుకు కట్టుబడి ఉన్నామని రష్యా ఇటీవలే ప్రకటించింది. ఇప్పుడు ఎస్400 ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్ అదనపు యూనిట్స్ కోసం రష్యాతో భారత్ చర్చలు ప్రారంభించింది. ఎస్ 400 ట్రయాంఫ్ అనేది భూమిపై నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థ. దీన్ని ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి కూడా మోహరించవచ్చు. ఆకాశంలో దూసుకొచ్చే శత్రువుల జెట్స్, రాకెట్లను ఇది భూమిపై నుంచే కూల్చివేయగల సామర్థ్యం వీటికి ఉంది. విమానాలు, మానవరహిత వైమానిక విమానాలు, క్రూయిజ్ క్షిపణులను ధ్వంసం చేస్తుంది. ఇది టెర్మినల్ బాలిస్టిక్ క్షిపణి రక్షణ సామర్థ్యాన్ని కూడా కలిగి ఉంటుంది. సోవియట్ యూనియన్ కుప్పకూలిన తక్షణమే వీటిని 1993లో అభివృద్ధి చేయడం ప్రారంభించారు. మిస్సైల్ స్టోరేజ్ కంటైనర్లు, లాంచర్లు, రాడార్లు ఇలా వివిధ రకాల ఆయుధాలతో దీన్ని తయారు చేశారు. 2007వ సంవత్సరంలో ఇది వినియోగంలోకి వచ్చింది. రష్యాకు చెందిన ఈ ఎస్400 మిస్సైళ్ల సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైళ్ల రక్షణ వ్యవస్థలో మోస్ట్ అడ్వాన్స్‌డ్ ఆయుధాలుగా పేర్కొంటారు. ఎస్400 ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన మొబైల్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్. దీన్ని సులభంగా ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తరలించేందుకు అవకాశం ఉంటుంది. దాన్ని ఓ వాహనంపై అమర్చవచ్చు. ఒకేసారి మల్టిపుల్ టార్గెట్స్‌ని ధ్వంసం చేస్తుంది. ఒకేసారి 36 టార్గెట్‌లను ట్రాక్ చేసే సామర్థ్యం దీనికి ఉంది. అలాగే, 12 టార్గెట్స్‌పై ఒకే సారి దాడి చేస్తుంది. 600 కిలోమీటర్ల దూరం నుంచే ట్రాక్ చేస్తూ.. 400 కిలోమీటర్ల పరిధిలోనే శత్రువుల మిస్సైల్స్‌ను కూల్చే సత్తా వీటి సొంతం. విమానాలు, డ్రోన్లు, క్రూయిజ్ మిసైల్స్, బాలిస్టిక్ మిసైల్స్ ఇలా వేర్వేరు లక్ష్యాలను ఒకేసారి టార్గెట్ చేసి ఛేదిస్తుంది. వీటి రియాక్షన్ టైమ్ చేలా వేగంగా ఉంటుంది. ఎస్400 యాంటీ మిస్సైల్ డిఫెన్స్ సిస్టమ్‌ను ఫైర్ చేసేందుకు ఐదు నిమిషాల్లోనే రెడీ చేయొచ్చు. ఇందులో 3డీ ఫేజ్‌డ్ అరే రాడార్ ట్రాకింగ్ సిస్టమ్ ఉంటుంది. స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ప్రకారం, 2020-2024 మధ్య కాలంలో భారత్ ఆయుధ దిగుమతుల్లో 36 శాతం వాటా రష్యాదే. బ్రహ్మోస్ క్షిపణులు, సుఖోయ్30 ఎంకేఐ యుద్ధ విమానాలు, టీ90 ట్యాంకులు, ఏకే 203 రైఫిళ్ల తయారీ వంటి ఎన్నో కీలక రక్షణ ప్రాజెక్టుల్లో ఇరు దేశాలు దశాబ్దాలుగా కలిసి పనిచేస్తున్నాయి. ఇప్పుడు మరో భారీ డీల్‌కు ఇరు దేశాలు సిద్ధమవడం విశేషం.



# చైనా మిలటరీ పెరేడ్‌కు తండ్రితోపాటు పాల్గొన్న కిమ్ కుమార్తె

**బీజింగ్, సెప్టెంబరు 3:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ తన రాజకీయ వారసురాలు ఎవరనే దానిపై మరోసారి బలమైన సంకేతాలు పంపారు. చైనాలో జరిగిన భారీ సైనిక కవాతుకు ఆయన తన 13 ఏళ్ల కుమార్తె కిమ్ జు యేతో కలిసి హాజరయ్యారు. ఒక విదేశీ పర్యటనకు కిమ్ తన కుమార్తెను వెంట తీసుకురావడం ఇదే మొదటిసారి కావడంతో, తదుపరి పాలకురాలు ఆమే అనే ప్రచారం ఊపందుకుంది. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్‌పై చైనా సాధించిన విజయానికి 80 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీజింగ్‌లో ఈ సైనిక ప్రదర్శనను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు కిమ్ నిన్న తన ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ రైలులో బీజింగ్ చేరుకున్నారు. రైలు దిగే సమయంలో ఆయన వెంటే కిమ్ జు యే కూడా ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కిమ్ తన కుమార్తెను ప్రపంచానికి పరిచయం చేయడం ఇది కొత్తేమీ కాదు. 2022లో తొలిసారిగా ఒక ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగ కేంద్రం వద్ద ఆమె కనిపించారు. ఆ తర్వాత 2023లో జరిగిన మిలిటరీ వ్యవస్థాపక దినోత్సవ పరేడ్‌లో కూడా తండ్రితో పాటు పాల్గొన్నారు. అప్పటి నుంచి పలు కీలక అధికారిక కార్యక్రమాల్లో ఆమె కనిపిస్తూనే ఉన్నారు. భవిష్యత్తులో పాలన తన వారసుల చేతిలోనే ఉంటుందని చెప్పడానికే కిమ్ ఇలా చేస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఆమె వారసురాలు అనే వాదనలకు ఉత్తర కొరియా అధికారిక మీడియా కూడా బలం చేకూరుస్తోంది. మొదట్లో ఆమెను ప్రియమైన కుమార్తెగా పేర్కొన్న మీడియా, ఆ తర్వాత గౌరవనీయ కుమార్తెగా అభివర్ణించడం మొదలుపెట్టింది. దేశంలో అత్యున్నత గౌరవం ఉన్న వ్యక్తులకు మాత్రమే ఈ విశ్లేషణాన్ని వాడతారు. కిమ్ కూడా అధికార పగ్గాలు చేపట్టడానికి ముందు గౌరవనీయ కామ్రేడ్‌గా పిలవబడ్డారు. ఈ పరిణామాలన్నీ వారసత్వ ప్రచారాన్ని బలపరుస్తున్నాయి. అయితే, ప్రస్తుతం కిమ్ జు యే వయసు 13 సంవత్సరాలే కావడంతో, వారసత్వ మార్పిడికి ఇంకా చాలా సమయం ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. దక్షిణ కొరియా నిఘా వర్గాల సమాచారం ప్రకారం, కిమ్‌కు ముగ్గురు సంతానం కాగా, వారిలో కిమ్ జు యే రెండో సంతానం. అయినప్పటికీ, ఆమెకే పాలనా పగ్గాలు దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి.

# మళ్లీ నవ్వులపాలయిన పాక్ ప్రధాని షరీఫ్



**బీజింగ్, సెప్టెంబరు 3:** పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌ను పాత ఇబ్బందే మళ్లీ వెంటాడింది. అంతర్జాతీయ వేదికపై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఎదుట ఆయన మరోసారి నవ్వుల పాలయ్యారు. మూడేళ్ల క్రితం జరిగిన ఘటనే పునరావృతం కావడంతో ఆయన ఇబ్బంది పడిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. చైనాలో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా షెహబాజ్ షరీఫ్, పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇద్దరు నేతలు చర్చలు ప్రారంభించేందుకు సిద్ధమవుతుండగా, షెహబాజ్ తన ఇయర్‌ఫోన్‌ను చెవికి సరిగ్గా పెట్టుకోవడానికి చాలా ఇబ్బంది పడ్డారు. అది పదేపదే జారిపోతుండటంతో ఆయన అసహనానికి గురయ్యారు. షెహబాజ్ అవస్థను గమనించిన పుతిన్, ముసిముసిగా నవ్వుతూ తన ఇయర్‌ఫోన్‌ను తీసి దాన్ని ఎలా పెట్టుకోవాలో చేతి సైగలతో చూపించారు. ఈ ఘటనతో పాక్ ప్రధాని తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. సరిగ్గా ఇలాంటి ఘటనే 2022లో ఉజ్బెకిస్థాన్‌లో జరిగిన సదస్సులోనూ చోటుచేసుకుంది. అప్పుడు కూడా పుతిన్ ఎదుటే షెహబాజ్ తన ఇయర్‌ఫోన్‌తో కుస్తీ పడ్డారు. అధికారులు సహాయం చేయడానికి ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆ వీడియో కూడా అప్పట్లో విపరీతంగా వైరల్ అయింది. 'బీజింగ్‌లో షెహబాజ్ హెడ్‌ఫోన్ జారిపోవడం చూసి పుతిన్ నవ్వారు. మళ్లీ అదే జరిగింది' అని ఓ నెటిజన్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. చైనా పర్యటనలో షెహబాజ్ షరీఫ్‌కు ఇదొక్కటే కాదు, మరికొన్ని ఇబ్బందికర సంఘటనలు కూడా ఎదురయ్యాయి. ప్రధాని నరేంద్ర మోదీ, పుతిన్‌తో కలిసి నడుస్తుండగా షెహబాజ్ ఒంటరిగా పక్కన నిలబడి ఉన్న వీడియో కూడా వైరల్ అయింది.

# ఆ ముగ్గురూ అమెరికాపై కుట్రపన్నుతున్నారు: ట్రంప్

**వాషింగ్టన్, సెప్టెంబరు 3:** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ఆరోపణలు చేశారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్‌లతో కలిసి జిన్‌పింగ్ అమెరికాకు వ్యతిరేకంగా కుట్ర పన్నుతున్నారని ఆయన తీవ్రంగా విమర్శించారు. చైనా నిర్వహించిన భారీ సైనిక పరేడ్‌కు పుతిన్, కిమ్ హాజరు కావడంపై ట్రంప్ మండిపడ్డారు. బుధవారం ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు వ్యతిరేకంగా మీరు కుట్ర పన్నుతున్నప్పుడు, వ్లాదిమిర్ పుతిన్, కిమ్ జోంగ్ ఉన్‌లకు దయచేసి నా హృదయపూర్వక శుభాకాంక్షలుతెలియజేయండని ఆయన వ్యంగ్యంగా పోస్ట్ చేశారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో చైనా స్వాతంత్రం కోసం అమెరికా సైనికులు తమ రక్తాన్ని ధారపోశారని, ఆ త్యాగాలను జిన్‌పింగ్ ప్రభుత్వం గౌరవిస్తుందో లేదో చూడాలని ప్రశ్నించారు.

చైనా విజయం కోసం ఎందరో అమెరికన్లు ప్రాణాలర్పించారని, వారి ధైర్యసాహసాలను, త్యాగాలను చైనా గుర్తుంచుకోవాలని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు.

# గనుల యజమాని నన్ను ప్రలోభ పెట్టాలనిచూసారు

## మధ్యప్రదేశ్‌లో న్యాయమూర్తి సంచలన ప్రకటనలు

**భోపాల్, సెప్టెంబర్ 3 :** అధికార బీజేపీ ఎమ్మెల్యే ఒకరు ఒక కేసులో తనను ప్రభావితం చేయడానికి, ప్రలోభ పెట్టడానికి నేరుగా సంప్రదింపులు జరిపాడని రాతపూర్వకంగా పేర్కొంటూ, ఆ కేసును విచారించనని ఒక జడ్జి బహిరంగంగా ప్రకటించడం బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో సంచలనం సృష్టించింది. గనుల కంపెనీ యజమాని, బీజేపీ ఎమ్మెల్యే సంజయ్ పాఠక్ కేసు విషయమై తనతో చర్చించడానికి ప్రయత్నించాడని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విశాల్ మిశ్రా ఈ నెల 1న జారీ చేసిన ఉత్తర్వులో పేర్కొని, ఆ పిటిషన్‌ను విచారించడానికి తిరస్కరించారు. జడ్జి నిర్ణయం కోర్టు రూములో బాంబులా పేలి న్యాయవర్గాల్లో సంచలనం సృష్టించింది. అధికార బీజేపీ ఎమ్మెల్యే తనను నేరుగా కలిసి, కేసు విషయమై ప్రభావితం చేయడానికి ప్రయత్నించాడని సిట్టింగ్ జడ్జి ప్రకటించడం ఇదే తొలిసారి. ఈ కేసును చూస్తే మైనింగ్ మాఫియా ఎంత శక్తివంతమైనదో అర్థమవుతున్నది. ఎమ్మెల్యే పాఠక్, ఆయన కుటుంబ సభ్యులకు చెందిన మైనింగ్ కంపెనీలు పలు అక్రమాలకు పాల్పడుతున్నాయని, దీనిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా దర్యాప్తు సంస్థలు కూడా ఏమీ చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ కాట్నీకి చెందిన అశుతోష్ మను దీక్షిత్ ఈ ఏడాది జూన్‌లో హైకోర్టును ఆశ్రయించారు.



# దావణగెరే ఎస్పీపై ఎమ్మెల్యే వ్యక్తిగత విమర్శలు కేసు నమోదు!

**దావణ్‌గేరే, సెప్టెంబరు 3:** కర్ణాటకలో ఓ బీజేపీ ఎమ్మెల్యే మహిళా పోలీస్ ఉన్నతాధికారిపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. దావణగెరె జిల్లా ఎస్పీ ఉమా ప్రశాంత్‌ను ఉద్దేశించి, ఆమె కాంగ్రెస్ నేతల ఇంట్లో 'పెంపుడు కుక్క'లా వ్యవహరిస్తున్నారంటూ హరిహార బీజేపీ ఎమ్మెల్యే బి.పి. హరీశ్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై పోలీసులు కేసు నమోదు చేశారు. స్వయంగా ఎస్పీ ఉమా ప్రశాంత్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం దావణగెరెలోని కేటీజే నగర్ పోలీస్ స్టేషన్‌లో హరీశ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. దావణగెరెలో రిపోర్టర్స్ గిల్డ్ నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఎమ్మెల్యే హరీశ్ మాట్లాడుతూ.. "నేనొక ఎమ్మెల్యేని. కానీ, ఎస్పీ నన్ను ఏదైనా కార్యక్రమంలో చూస్తే ముఖం చిట్లించుకుంటున్నారు. అదే కాంగ్రెస్‌కు చెందిన శమనూరు కుటుంబ సభ్యుల కోసం మాత్రం గేటు వద్ద పడిగాపులు కాస్తున్నారు. అచ్చం వాళ్లింట్లోని పోమరేనియన్ కుక్కలా ఆమె ప్రవర్తన ఉంటోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శమనూరు శివశంకరప్ప ఎమ్మెల్యేగా ఉండగా, ఆయన కుమారుడు ఎస్.ఎస్. మల్లికార్జున్ రాష్ట్ర మంత్రిగా, కోడలు ప్రభా మల్లికార్జున్ దావణగెరె ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కొన్ని సంఘటనలను ఉదాహరణగా చూపుతూ, హరిహరలో జరిగిన ఓ కార్యక్రమంలో ఎస్పీ తనను పట్టించుకోకుండా, అగౌరవంగా వేదికపై కూర్చున్నారని హరీశ్ ఆరోపించారు.

గాంధీ భవన్ వద్ద మండుటెండలో ఎంపీ ప్రభా మల్లికార్జున్ కోసం ఎస్పీ గంటల తరబడి ఎదురుచూశారు. నేనూ ప్రజాప్రతినిధినే, ఆమె కూడా ప్రజాప్రతినిధే. మరి ఈ వివక్ష ఎందుకని ఆయన ప్రశ్నించారు. అధికారంలో ఉన్నవారి అండ చూసుకుంటే మంచిదని ఎస్పీ భావిస్తున్నారని, కానీ ఇదంతా తాత్కాలికమేనని ఆయన వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, ఇటీవల మరో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆర్.వి. దేశ్‌పాండే సైతం ఓ మహిళా రిపోర్టర్‌తో అనుచితంగా ప్రవర్తించడం వివాదాస్పదమైంది. రాష్ట్రంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న మహిళలపై రాజకీయ నాయకులు చేస్తున్న ఇలాంటి వ్యాఖ్యలపై సర్వత్రా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తున్నాం!

## బెల్జియం ప్రధాని అధికారిక ప్రకటన



**బ్రస్సెల్స్, సెప్టెంబరు 3:** ప్రపంచ దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతకు, పాలస్తీనా పట్ల పెరుగుతున్న అంతర్జాతీయ సానుభూతికి అద్దం పడుతూ బెల్జియం పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తామని ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో పాలస్తీనాను పూర్తి స్థాయి దేశంగా గుర్తించనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఇజ్రాయెల్‌పై పన్నెండు కఠినమైన ఆంక్షలను విధించనున్నట్లు కూడా స్పష్టం చేసింది. గాజాలో ఇజ్రాయెల్ బలగాలు జరుపుతున్న దాడులు, అక్కడ నెలకొన్న భయంకరమైన మానవతా సంక్షోభం, అంతర్జాతీయ చట్టాల ఉల్లంఘనలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు బెల్జియం విదేశాంగ మంత్రి మాక్సిమ్ ప్రివోట్ తెలిపారు. ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ప్రివోట్ వెల్లడించిన ఆంక్షలలో ప్రధానంగా ఇజ్రాయెల్ ఆక్రమిత వెస్ట్ బ్యాంక్ ప్రాంతంలో ఉన్న అక్రమ నివాసాల నుంచి దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై నిషేధం విధించారు. అలాగే ఇజ్రాయెల్ కంపెనీలతో ప్రభుత్వ ఒప్పందాలను సమీక్షించడం వంటివి కూడా ఇందులో ఉన్నాయి. తమ ఈ చర్య ఇజ్రాయెల్ ప్రజలకు వ్యతిరేకం కాదని కేవలం ఆ దేశ ప్రభుత్వం అంతర్జాతీయ, మానవతా చట్టాలను గౌరవించేలా ఒత్తిడి తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ నిర్ణయం ద్వారా ఇజ్రాయెల్ సైన్యం, హమాస్ ఉగ్రవాదులపై ఒత్తిడి పెరుగుతుందని బెల్జియం భావిస్తోంది.పాలస్తీనాను దేశంగా గుర్తించింది ఒక్క బెల్జియం మాత్రమే కాదు. ఇప్పటికే ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్, కెనడా, ఆస్ట్రేలియా వంటి పలు పాశ్చాత్య దేశాలు ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనాను దేశంగా గుర్తిస్తామని ప్రకటించాయి. ఈ దేశాలన్నీ కూడా సెప్టెంబర్ 9వ తేదీ నుంచి 23వ తేదీ వరకు న్యూయార్క్‌లో జరగనున్న ఐక్యరాజ్యసమితి సాధారణ సభలో తమ నిర్ణయాన్ని అధికారికంగా ప్రకటిస్తాయి. స్పెయిన్, ఐర్లాండ్, నార్వే వంటి దేశాలు గత ఏడాదిలోనే పాలస్తీనాకు దేశ హోదాను కల్పించాయి. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితిలోని 193 సభ్య దేశాలలో 147 దేశాలు ఇప్పటికే పాలస్తీనాను దేశంగా గుర్తించాయి.

# కర్ణాటకలో మళ్లీ రాజకీయ అలజడి

## పార్టీలు మారుతున్నారంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు



**బెంగళూరు, సెప్టెంబరు 3:** కర్ణాటక కాంగ్రెస్‌లో మరోసారి ముసలం మొదలైంది. పదవుల పంచాయితీ మళ్లీ మొదటికొచ్చింది. అధికారంలోకి రాగానే సీఎం పదవి కోసం డీకే శివకుమార్ సిద్ధరామయ్య తలపడగా మరోసారి అత్యున్నత పదవి కోసం కాంగ్రెస్‌లో కుమ్ములాటలు జోరందుకున్నాయి. సీఎం పదవి నుంచి సిద్ధరామయ్యని తప్పించి ఆ స్థానంలో డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్‌ను కూర్చోబెట్టాలంటూ మెజారిటీ ఎమ్మెల్యేలు గత కొంతకాలంగా డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ వివాదం వేళ డీకే శివకుమార్ బీజేపీలో చేరబోతున్నారన్న ప్రచారం జోరందుకుంది. ఇప్పుడు తాజాగా మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. డీకే, సిద్ధరామయ్య వర్గీయులు పరస్పరం విమర్శలు చేసుకుంటున్నారు. ఒకరిపై ఒకరు మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమవుతున్నారు అని బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు. మాజీ మంత్రి కేఎన్ రాజన్న బీజేపీలో చేరబోతున్నారంటూ ఎమ్మెల్యే హెచ్‌సీ బాలకృష్ణ ఇటీవలే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రాజన్న రాష్ట్ర సహకార మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. రాహుల్ గాంధీ ఓట్ల చోరీ ఆరోపణలపై వ్యతిరేక గళం వినిపించడంతోనే ఆయనను గత నెల పదవి నుంచి తప్పించారు. ఈ నేపథ్యంలో తన తండ్రి రాజన్న పార్టీ మారుతున్నారని ఎమ్మెల్యే బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ, మాజీ మంత్రి తనయుడు రాజేంద్ర రాజన్న తీవ్రంగా స్పందించారు. బీజేపీలో చేరే బృందంలో బాలకృష్ణ ఉన్నారంటూ ఆరోపించారు. సీఎం పదవి కోసం పాకులాడుతున్న నేత (డీకే శివకుమార్‌ను ఉద్దేశించి)వెళ్లబోతున్నారన్నారు.

# సంక్షిప్తంగా..

## లష్కరేకు అందిన నిధులపై దర్యాప్తు



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 3:** పహల్గాం ఉగ్రదాడికి పాల్పడిన లష్కరే సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు పలు దేశాల నుంచి నిధులు అందినట్లు తేలింది. ఈ దాడి ఇన్వెస్టిగేషన్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ వేగవంతం చేసింది. తాజాగా టిఆర్‌ఎఫ్‌కు ఏ దేశాల నుంచి నిధులు అందాయో అన్న వివరాలను వెల్లడించింది. ఇందుకోసం ఉగ్ర మూక చేసిన మొత్తం 463 ఫోన్‌కాల్స్‌ను విశ్లేషించింది. వీటిల్లో ముఖ్యంగా పాకిస్తాన్, మలేసియా, గల్ఫ్ దేశాల నుంచి టిఆర్‌ఎఫ్‌కు నిధులు అందినట్లు గుర్తించింది. టిఆర్‌ఎఫ్‌కు మలేసియాకు చెందిన యాసిర్ హయత్ అనే వ్యక్తి రూ.9 లక్షలు అందించాడు.

## విమానంలో హరహరమహదేవ అంటూ అల్లరి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** విమాన ప్రయాణంలో చోటు చేసుకునే కొన్ని ఘటనలు ప్రముఖంగా వార్తల్లో నిలుస్తుంటాయి. ముఖ్యంగా ప్రయాణికుల ప్రవర్తన చర్చకు దారితీస్తుంటుంది. కొందరు వ్యక్తులు తప్పతాగి వికృతచేష్టలకు పాల్పడుతుంటారు. మరికొందరు తోటి ప్రయాణికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తుంటారు. తాజాగా ఓ వ్యక్తి ఇండిగో విమానంలో హల్‌చల్ చేశాడు. మద్యం మత్తులో మతపరమైన నినాదాలు చేస్తూ తోటి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేశారు. ఢిల్లీ నుండి కోల్‌కతాకు వెళుతున్న ఇండిగో విమానం 6571లో ఓ ప్రయాణికుడు మద్యం మత్తులో గందరగోళం సృష్టించాడు. 31డీ సీటులో కూర్చున్న ప్రయాణికుడు విమానం గాల్లో ఉండగా 'హర హర మహాదేవ' నినాదాలతో హోరెత్తించాడు. క్యాబిన్ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించాడు. అనుచిత వ్యాఖ్యలు చేస్తూ తోటి ప్రయాణికులను ఇబ్బందులకు గురి చేశాడు. దీంతో క్యాబిన్ సిబ్బంది అతడిపై అధికారులకు ఫిర్యాదు చేశారు.

## ఆ మూడు దేశాల బాధితులు ఫ్రీగా భారత్‌లో తిరగొచ్చు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** పొరుగు దేశాల నుంచి వచ్చిన మైనారిటీలకు భారత ప్రభుత్వం పాస్‌పోర్టుల విషయంలో ఊరటనిచ్చింది. బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ దేశాల్లో మతపరమైన పీడనను భరించలేక భారత్‌కు వచ్చిన మైనారిటీలు (హిందూ, సిక్కు, బౌద్ధ, జైన, పార్సీ, క్రిస్టియన్ మతస్తులు) మన దేశంలో పాస్‌పోర్టుగానీ, ఎలాంటి ట్రావెల్ డాక్యుమెంట్లుగానీ లేకుండా ఉండేందుకు కేంద్ర హోంశాఖ అనుమతినిచ్చింది. అయితే గత ఏడాది అమల్లోకి వచ్చిన సిటిజన్‌షిప్ అమెండ్‌మెంట్ ఆక్ట్ ప్రకారం, 2014 డిసెంబర్ 31 కంటే ముందు పాక్, ఆఫ్ఘన్, బంగ్లాదేశ్‌ల నుంచి భారత్‌కు వచ్చిన మైనారిటీలకు మాత్రమే పాస్‌పోర్టు లేకున్నా నివాసం ఉండే అవకాశం ఉంటుంది. కానీ 2014 తర్వాత కూడా వచ్చిన చాలామంది మైనారిటీల పరిస్థితి దయనీయంగా మారుతుంది. అందుకే కొత్తగా అమల్లోకి వచ్చిన 'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్ - 2025' కింద తాజా ఆదేశాలు జారీచేశారు.

# పెర్‌ఫ్యూమ్ ఇకపై దేశీయంగా తయారీ..

## ఉత్తరాఖండ్‌లో యువతకు శిక్షణ



**డెహ్రాడూన్, సెప్టెంబర్ 3:** పర్ ఫ్యూమ్ అనగానే మనకు గుర్తొచ్చేది ఫ్రాన్స్ రాజధాని పారిస్ మాత్రమే. అయితే ఇకపై దేశీయ సువాసనలను ప్రపంచానికి పరిచయం చేయడానికి ఉత్తరాఖండ్‌లోని స్కూల్ ఆఫ్ పర్‌ఫ్యూమరీ ఇన్‌స్టిట్యూట్ సిద్ధమైంది. దేశంలో పర్‌ఫ్యూమ్‌ల తయారీని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఉత్తరాఖండ్‌లోని స్కూల్ ఆఫ్ పర్‌ఫ్యూమరీ ఇన్‌స్టిట్యూట్ పలు చర్యలు తీసుకుంటోంది. పర్‌ఫ్యూమ్‌లను తయారు చేసే విధానంపై యువతకు శిక్షణనిస్తోంది. పర్‌ఫ్యూమ్‌ల తయారీలో ఏఏ మొక్కలను వాడాలనే విషయంపై వారికి తరగతులు నిర్వహిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పర్‌ఫ్యూమ్‌లకు మంచి డిమాండ్ ఉండడంతో యువత దీనిని ఉపాధిగా కూడా చేసుకోవచ్చని సూచించారు. తాము తయారు చేస్తున్న ఉత్పత్తులకు త్వరలో అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తమ ఇన్‌స్టిట్యూట్ నేతృత్వంలో తయారు చేసిన పర్‌ఫ్యూమ్‌లను ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించారని అన్నారు. అయితే దేశీయంగా సంప్రదాయంగా వేల సంవత్సరాల నుంచి పరిమళాలను తయారుచేస్తున్నారు. దీనికి ప్రధాన కేంద్రం ఉత్తరప్రదేశ్‌లోని కనౌజ్.

### కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య డీల్‌తో

## కమిషన్ నివేదిక లోపభూయిష్టం

### బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య జరిగిన డీల్ వల్లే కమిషన్ నివేదిక లోపభూయిష్టంగా ఉందని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. బీహార్ ఎన్నికల కోసం ఖజానా చోరీ జరిగిందని, సూటికేసులు అందాక బిఆర్ఎస్ కోర్టుకు వెళ్లి ఉపశమనం పొందిందన్నారు. విచారణ కోసం సిబిఐకి ఇస్తున్నట్లు కొత్త నాటకానికి తెర లేపిందన్నారు. ప్రభుత్వం కాంగ్రెస్ వ్యవహారం తెలిసే బిజెపి ముందు నుంచి సిబిఐకి ఇవ్వాలని డిమాండ్ చేసిందన్నారు. రేవంత్ కమిషన్ వేస్తే రాహుల్ గాంధీ కమీషన్ దండుకోవాలని చూస్తున్నారన్నారు. కెసిఆర్, హరీష్ రావును కాపాడుతుంది రాహుల్ గాంధీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఏజీ న్యాయస్థానంలో ఎవరి కోసం వాదిస్తున్నారనే అనుమానం ప్రజలకు కలుగుతుందన్నారు. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ప్రభుత్వం సిబిఐ విచారణ కోరిందన్నారు. పిసి ఘోష్ కమిషన్ నివేదికపై రాష్ట్ర హైకోర్టులో ప్రభుత్వ అడ్వకేట్ జనరల్ బలమైన వాదనలు వినిపించకపోవడంవల్లనే టిఆర్ఎస్ నాయకులు కెసిఆర్‌కి, హరీష్‌రావుకి ఉపశమనం కలిగిందన్నారు.

## 20 శాతం అదనపు సీట్లు కేటాయించాలి

### సిఎం రేవంత్‌రెడ్డికి ఎంపి ఆర్.కృష్ణయ్య లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో 100 బీసీ కాలేజీ హాస్టల్‌ను మంజూరు చేయాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రాసిన లేఖను మీడియాకు విడుదల చేశారు. ప్రస్తుత కొనసాగుతున్న హాస్టల్లో 20 శాతం అదనపు సీట్లు కేటాయించాలన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్లగొండ, వరంగల్, కరీంనగర్, సంగారెడ్డి, నిజాంబాద్ జిల్లా హెడ్ క్వార్టర్లలో సీట్లు లభించక వేలాది మంది విద్యార్థులు సీట్ల కోసం ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వెంటనే ప్రభుత్వం స్పందించి డిమాండ్ అధికంగా ఉన్న జిల్లాలలో బిసి కాలేజీ హాస్టళ్లను మంజూరు చేయాలని ఆయన సీఎంకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ జిల్లాలో 10 బాలికల,10 బాలుర హాస్టల్స్ చొప్పున మంజూరు చేయాలని, అలాగే మహబూబ్‌నగర్ జిల్లాలో ఐదు బాలికల, ఐదు బాలుర హాస్టల్స్, సంగారెడ్డి జిల్లాలో ఐదు బాలికల,ఐదు బాలుర హాస్టల్స్,వికారాబాద్ జిల్లాలో ఐదుబాలుర ,ఐదు బాలికల హాస్టల్స్, వరంగల్ జిల్లాలో ఐదు బాలికల, ఐదు బాలుర హాస్టల్స్, నల్లగొండ జిల్లాలో ఐదు బాలికల, ఐదు బాలుర హాస్టల్స్, వరంగల్ జిల్లాలో ఐదు బాలికల, ఐదు బాలుర హాస్టల్స్,మేడ్చల్ జిల్లాలో ఐదు బాలికల,ఐదు బాలురు హాస్టల్స్,రంగారెడ్డి జిల్లాలో ఐదు బాలికల, ఐదు బాలుర హాస్టల్స్‌లను మంజూరు చేయాలని ఆర్.కృష్ణయ్య సిఎంకు విజ్ఞప్తి చేశారు.

## అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

### మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేసిన ఎఐటియుసి నాయకులు

**హైదరాబాద్,సెప్టెంబరు 3,ప్రభాతవార్త:** అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్‌వాడి టీచర్స్ హెల్పర్స్ అసోషియేషన్ (ఎఐటియుసి) రాష్ట్ర అధ్యక్షురాలు సాయిశ్వరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నండూరి కరుణకుమారి,రాష్ట్ర డిప్యూటి జనరల్ సెక్రటరి సీతా మహాలక్ష్మిలు మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు బుధవారం సచివాలయంలో ఆమెకు వినతి పత్రం అందించారు. పోషణ్ ట్రాకర్ యాప్‌లో భాగంగా ఫేస్‌రికగ్నిజేషన్ సిస్టమ్‌ను అమలు చేయడంతో అంగన్‌వాడీలు సేవలు అందించేందుకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. ఐసిడిఎస్ పరిధిలో అంగన్‌వాడీ సేవలు గర్భిణీలకు, పాలిచ్చే తల్లులకు, 6 నెలల నుండి 3 సంవత్సరాల వరకు ఉన్న పిల్లలకు టేక్ హోమ్ రేషన్ (టిహెచ్‌ఆర్) మరియు పోషక సహాయం అందించేవని, అయితే, ఇప్పుడు ఎఫ్ఆర్ఎస్ అమలుతో అనేక మంది లబ్ధిదారులు పోషకాహారాన్ని పొందలేక పోతున్నారు. డిజిటైలేజషన్ ఆమోదించదగ్గదే కాని ఇది బలహీన వర్గాల కోసం ఇబ్బంది కలిగించే సాధనంగా మారకూడదన్నారు. ఎఫ్ఆర్ఎస్ తప్పనిసరి అమలు రద్దు చేయాలని, ఆధార్ లేదా ఫేస్ రికగ్నిషన్ లేకుండా అర్హులైన లబ్ధిదారులు పోషణ పొందేలా చూడాలన్నారు. ఎన్‌హెచ్‌టిఎస్ పోషణ ట్రాకర్ యాప్‌లను ఒకటిగా రూపొందించి సరళతరం చేయాలని మంత్రికి వారు విజ్ఞప్తి చేశారు.

## కాళేశ్వరం అవినీతి బయటపడ్డాక, కెసిఆర్ కుటుంబంలో పంచాయతీ: మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** కాళేశ్వరం అవినీతి బయట పడిన తరువాత కెసిఆర్ కుటుంబంలో పంచాయతీ మొదలైందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. అది కుటుంబ తగాదా అని, కవిత టిఆర్ఎస్‌పై అనేకసార్లు దాడి చేసిందన్నారు. కల్వకుంట్ల కుటుంబంలో ఆరు నెలల నుంచి ఇంటర్నల్ పంచాయతీ జరుగుతుందన్నారు. లక్ష కోట్లు దోచుకున్నాక మాట్లాడడం ఏంటి? అంటూ ప్రశ్నించారు. హరీష్ రావు వెనుక రేవంత్ రెడ్డి ఉంటే కాళేశ్వరంపై విచారణ ఎందుకు చేయిస్తారు, కమిషన్ ఎందుకు వేస్తారు అన్నారు. మీ కుటుంబం దొంగతనం చేసిందని ఒప్పుకుంటున్నావు కదా? కాళేశ్వరం అవినీతిలో హరీష్ రావు, సంతోష్ రావు బాధ్యులని కవిత ఒప్పుకుందన్నారు. వారు మీ కుటుంబ సభ్యులే కదా, మాకేం సంబంధం అనడం ఏమిటన్నారు. పది ఏళ్లలో రాష్ట్ర ఖజానలో వేల కోట్లు ఖూనీ చేశారని, హరీష్ రావు వెనుక రేవంత్ రెడ్డి ఉన్నారనేది గ్లోబల్ ప్రచారం మాత్రమే అన్నారు. కవితని బిఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేయాల్సింది ఇప్పుడు కాదు, లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయినప్పుడే సస్పెండ్ చేయాలి కదా అన్నారు.

## తాటికుంట రిజర్వాయర్‌లో భార్య భర్తలు గల్లంతు

### బోటులో వెళ్లి పరిశీలించిన ఎమ్మెల్యే, ఎస్పీ



**మల్దకల్ ఆగస్టు 3, ప్రభాతవార్త:** మల్దకల్ మండలం తాటికుంట గ్రామంలో చేపల వేటకు వెళ్లిన దంపతులు గల్లంతవడంతో గ్రామంలో విషాదం చాయలు అలుముకున్నాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం సాయంత్రం ఆరు గంటల సమయంలో తాటికుంట గ్రామానికి చెందిన దుబ్బోనీబావి రాముడు (40), భార్య సంధ్య (35) ఇద్దరూ తాటికుంట రిజర్వాయర్ కు చేపల వేట కోసం వెళ్లారు. అయితే రాత్రి తిరిగి ఇంటికి రాకపోవడంతో బంధువులు ఆందోళనకు గురయ్యారు. స్థానికులు వెతికినా ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో వెంటనే అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాలు సంఘటన స్థలానికి చేరుకొని గాలింపు చర్యలు ప్రారంభించాయి. ఇప్పటివరకు దంపతుల ఆచూకీ తెలియకపోవడంతో గ్రామంలో ఆందోళన నెలకొంది. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , జిల్లా ఎస్పీ శ్రీనివాసులు రావు సంఘటన స్థలానికి చేరుకుని రిజర్వాయర్‌లోకి బోటులో వెళ్లి పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో తీవ్ర విషాద సంఘటన జరగడం చాలా బాధాకరం అని తెలిపారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రభుత్వం నుండి వారికి సహాయమందించే విధంగా కృషి చేయడం జరుగుతుంది తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ మురళి, నాయకులు ప్రభాకర్ గౌడ్, అజమ్, చంద్రశేఖర్ రెడ్డి, అధికారులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి ఇద్దరు చిన్నారుల మృతి

**ఊట్కూర్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** ఊట్కూర్ మండలం పరిధిలోని తిమిరెడ్డిపల్లె తండాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు జయమ్మ-పునే నాయక్ దంపతులకు ఇద్దరు కుమారులు అభి, ఆకాష్ నీటి సంపులో జారిపడి ప్రాణాలు కోల్పోయారు. జీవనోపాధి కోసం హైదరాబాద్‌లో కూలీ పనులు చేసుకుంటూ జీవిస్తున్న కుటుంబం, వినాయక నిమజ్జనానికై స్వగ్రామానికి వచ్చింది. ఇటీవల ఇంటి నిర్మాణం కోసం గ్రామంలో కొత్తగా నీటి సంపు తవ్వించగా, అందులో చిన్నారులు జారిపడినట్లు గ్రామస్థులు తెలిపారు.

## స్థానిక సంస్థలలో వికలాంగులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్‌ను కోరిన వికలాంగుల సాధన కమిటీ

**హైదరాబాద్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వికలాంగులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ సభ్యులు టిపిసిసి ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను వికలాంగుల సాధన కమిటీ సభ్యులు కోరారు. బుధవారం గాంధీభవన్‌లో మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ప్రతి మండలానికి కనీసం రెండు ఎంపిటిసి స్థానాల్లో వికలాంగులు ప్రాతినిధ్యం వహించేలా ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకోవాలని వారు కోరారు.

# సమ్మక్కసారక్క జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలి

### మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

**హైదరాబాద్,సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అయిన సమ్మక్క సారక్క వనదేవతల జాతర ఖ్యాతి ఖండాంతరాలు దాటాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్‌శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లు పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలోని దేవాదాయ శాఖ మంత్రి కార్యాలయం కాన్ఫరెన్స్ హాలులో మేడారం మాస్టర్ ప్లాన్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమ్మక్క సారలమ్మ పూజారుల సూచనల మేరకు మేడారం దేవాలయ ప్రాంగణ నూతన డిజైన్‌ను మంత్రులు ప్రత్యేకంగా పరిశీలించారు. డిజైన్లలో చేయాల్సిన మార్పులపై మంత్రులు సూచనలు చేశారు. మేడారం నిర్వహణ పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మహా మేడారం జాతరలోపు పూర్తి చేయాల్సిన పనులను త్వరగా చేపట్టాలని మంత్రులు సూచించారు. భక్తుల సందర్శనార్థం అమ్మవారి గద్దెల ఎత్తు పెంచాలని పూజారులు ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా తగిన మేరకు డిజైన్ల మార్చాలన్నారు. భక్తుల సందర్శనార్థం సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు గోవిందరాజుల గద్దెలు ఒకే వరుస క్రమంలో ఉండేలా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తద్వారా ఎలాంటి జాప్యం లేకుండా సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను భక్తులు దర్శించుకునేందుకు అనువుగా ఉంటుందని మంత్రులు చెప్పారు. గత జాతర అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మరిన్ని ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మక్క సారలమ్మ సేవ కోసం జాతర సమయంలో భక్తులకు సహాయపడేందుకు వాలంటీర్లను నియమించాలన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదాయ బద్ధంగా మేడారం పరిసరాలను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. మేడారం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ మహా మేడారం జాతరకు రూ. 150 కోట్లు ప్రజా ప్రభుత్వం కేటాయించిందని గుర్తు చేశారు. అవసరమైతే ఇతర శాఖల సహాయంతో మరిన్ని నిధులు కేటాయిస్తామన్నారు. జాతర నిర్వహణ ఏర్పాట్లు, మేడారం మాస్టర్ ప్లాన్ డిజైన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఆయన అనుమతి తీసుకున్న తర్వాత ముందుకు వెళతామన్నారు. మేడారం అభివృద్ధి ప్రతి దశలో పూజారుల ను భాగస్వామ్యం చేస్తామన్నారు. సమ్మక్క సారలమ్మల త్యాగాన్ని ఔన్నత్యాన్ని మరింత చాటి చెప్పే విధంగా మేడారం ఆలయ ప్రాంగణాన్ని సిద్ధం చేస్తామన్నారు. సమ్మక్క, సారలమ్మ దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతూ వస్తుందని మంత్రులు చెప్పారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారి కోసం సకల సౌకర్యాలు కల్పించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు జరిగితే మేడారం జాతరమరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జాతర సమయంలో వెహికల్ మేనేజ్మెంట్ సరైన విధంగా ఉండేలా డిజైన్‌లు రూపకల్పన చేయాలని, ప్యూరిఫైడ్ వాటర్ అందించాలని మంత్రి సురేఖ సూచించారు. బెల్లం కింద పడకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అడ్లూరి సలహానిచ్చారు. బ్యాటరీ వెహికల్స్‌ను వినియోగించుకోవాలన్నారు. క్రౌడ్ మేనేజ్‌మెంటుకి ఏఐ ఎనబుల్డ్ కెమెరాలను ఉపయోగించాలని, సేవా పద్ధతిన భక్తులను మ్యాన్ పవర్ కింది వినియోగించుకోవాలన్నారు. వనజాతర వస్తున్న తరుణంలో దారి పొంటి ఉన్న టెంపుల్స్‌ను కూడా అవసరమైన మేరకు అలంకరణ చేయాలన్నారు. ఈ క్రమంలో భక్తులు ఆయా టెంపుల్‌లను దర్శించుకుంటారని మంత్రి సురేఖ చెప్పారు. జాతర వెళ్ళే దారి ఇందిరా మహిళా క్యాంటీలను ద్వారా తినుబండారాలను అందే విధంగా చూడాలన్నారు. అవసరమైతే అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలను వివిధ ప్రదేశాల్లో ఉపయోగించుకొని తగు సేవలు భక్తులకు అందజేయాలన్నారు. జాతర విజయవంతం రహదారులపై ఆధారపడి ఉంటుందని అందుకే, మేడారం ఊరట్టం, మేడారం కన్నెపల్లితో పాటు మరో నాలుగు మార్గాల విస్తరణ పనులు చేపడుతున్న వివరాలు మంత్రులకు అధికారులు తెలిపారు. నేషనల్ హైవే అధికారులతో అవసరమైతే మరొకసారి రివ్యూ చేయాలని మంత్రులు నిర్ణయించారు. సమ్మక్క, సారక్క అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో పూర్వం నుంచి చోటుచేసుకున్న మార్పులు, పూజారుల ప్రమేయం, అంగీకారంతోనే చేయాలని మంత్రులు అధికారులకు సూచించారు. గద్దెల ప్రాంగణంలో భక్తుల రద్దీ అధికంగా ఉంటుందని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా దాన్ని క్రమబద్ధీకరించే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. డిసెంబర్ వరకు ఎంతమేరకు వర్కులు పూర్తవుతాయో చెప్పాలన్నారు. మాస్టర్ ప్లాన్‌లో మొత్తం రెండు ఫేజ్‌లుగా స్థానికంగా అభివృద్ధి పనులు చేపడుతున్నరని అన్నారు. గతం కంటే ఈ సారి చాలా ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎండోమెంటు ప్రిన్స్‌పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ములుగు కలెక్టర్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. పలుమార్లు కుంభమేళలు నిర్వహించిన సంస్థకు మాస్టర్ ప్లాన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినట్లు అధికారులు మంత్రులకు వివరించారు. మొత్తం రూ.236.2 కోట్లతో మాస్టర్ రూపొందించగా, గద్దెల అభివృద్ధికి రూ. 58.2 కోట్లు గద్దెల వద్ద కళాకృతి పనులకు రూ. 6.8 కోట్లు జంపన్న వాగు అభివృద్ధి కోసం రూ. రూ39 కోట్లు. భక్తుల అకామిడేషన్ నిమిత్తం రూ. 50 కోట్లు రోడ్ల అభివృద్ధి నిమిత్తం రూ. 52.5కోట్లు మిగతావి ఇతరత్రా ఖర్చుల నిమిత్తం వెచ్చించనున్నారు.



బుధవారం జరిగిన సమీక్షలో పాల్గొన్న మంత్రులు కొండాసురేఖ, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్

# అక్రమ సంబంధం అడ్డుతోనే డబుల్ మర్డర్..

### జూన్ 25న కవిత భర్త కుమారస్వామి, ఆగస్టు 3న వర్షిణీ హత్య

### క్షుద్రపూజలుగా చిత్రీకరించిన వైనం

### హత్య కేసును ఛేదించిన కాటారం పోలీసులు



మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ కిరణ్ ఖరే

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:** కాటారం పోలీస్ స్టేషన్‌లో గత నెల ఆగస్టు 25న నమోదైన కప్పల వర్షిణీ హత్య కేసుకు సంబంధించిన వివరాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మీడియాకు వివరాలు వెల్లడించారు. జిల్లా ఎస్పీ కథనం మేరకు గత నెల 28న కాటారం పోలీస్ స్టేషన్ పరిధిలో కమలాపూర్ క్రాస్ రోడ్డు సమీపంలో గుర్తుతెలియని అమ్మాయి మృతదేహంపడి ఉందని, శవానికి చుట్టు పక్కల క్షుద్ర పూజలు చేసినట్టుగా ఆనవాళ్లు ఉన్నాయని సమాచారం రాగా కాటారం ఎస్సై ఆకుల శ్రీనివాస్,సిఐ నాగార్జునరావు, డిఎస్పి సూర్యనారాయణ సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా చనిపోయిన అమ్మాయి కప్పల వర్షిణీ గుర్తించారన్నారు. గత నెల 3వ తేదీ నుండి కనిపించడం లేదని వర్షిణి తల్లి అయిన కప్పల కవిత స్థానిక పోలీస్ స్టేషన్ చిట్యాలలో గత నెల 6న ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా మంగళవారం కాటారం సిఐ నాగార్జున రావు తన సిబ్బందితో గంగారం క్రాస్ రోడ్ సమీపంలో వాహన తనిఖీ చేస్తుండగా టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పైన మృతురాలి తల్లి అయిన కప్పల కవిత, మరొక వ్యక్తితో కొయ్యూరు నుండి కాటారం వైపుగా వస్తుండగా పోలీసు చూసి తమ వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోయే ప్రయత్నం చేయగా వెంబడించి పట్టుకొని విచారించగా వారి నేరమును అంగీకరించినట్లు తెలిపారు. ఈమేరకు పోలీసు విచారణలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు. చిట్యాల మండలం ఒడితల గ్రామానికి చెందిన కప్పల కుమారస్వామి తండ్రి సమ్మయ్య మొదటి భార్య చనిపోగా కొయ్యూరు మండలం తాడిచర్ల గ్రామానికి చెందిన మాదరవేణి కవితను రెండో వివాహం చేసుకొన్నారు. వీరి ఇరువురికి ఇద్దరు ఆడ సంతానం. కాగా వారిలో పెద్ద అమ్మాయి కప్పల వర్షిణీ(22), చిన్న అమ్మాయి కప్పల హన్సిక (21) ఉన్నారు. కాగా చిన్న అమ్మాయికి వివాహమై ఇంటి నుండి వెళ్లిపోగా ఒడతల గ్రామంలో పెద్దమ్మాయి వర్షిణీతో పాటు భార్య భర్తలు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. కాగా గత ఐదు సంవత్సరముల క్రితం కవిత భర్తకు పక్షవాతం వచ్చి ఇంటికి పరిమిత మయ్యాడు. కాగా కప్పల కవితకు అదే గ్రామానికి చెందిన అవివాహితుడైన జంజర్ల రాజ్ కుమార్ తండ్రి మారయ్య (24) పరిచయంతో అక్రమ సంబంధం ఏర్పడిందన్నారు. ఈ విషయం కప్పల కవిత భర్త కుమారస్వామికి తెలియడంతో తరచూ తగాదాలు జరుగుతున్నాయన్నారు. భర్తఅడ్డును తొలగించాలని భావించి జూన్ 25న తన కూతురు ఇంట్లోలేని సమయంలో భర్తను కవిత కదలకుండా కాళ్లు పట్టుకోగా రాజ్ కుమార్ నోరు మూసి గొంతు నొలిమి హత్య చేసి, అక్కడి నుండి వెళ్లిపోగా కవిత తన భర్త అనారోగ్యంతో చనిపోయాడని ఊరివారిని, బంధువులని నమ్మించి అంత్యక్రియలు జరిపించారు. తర్వాత కొన్ని రోజులకు వర్షిణీ తన తల్లిని నిలదీయడంతో అమ్మాయిని అడ్డు తొలగిస్తే, అక్రమ సంబంధానికి ఎటువంటి అడ్డంకులు ఉండవని రాజ్ కుమార్ తెలుపగా దానికి అంగీకరించిన కవిత ఇద్దరు కలిసి ముందస్తు పన్నాగంతో గత నెల 2న అర్ధరాత్రి తెల్లవారితే 03/08/2025 ఉదయం రెండు గంటల సమయంలో ఇంట్లో గాఢ నిద్రలో ఉన్న తన కూతురు వర్షిణీని తన భర్తను చంపిన విధంగానే హత్య చేసి మృతురాలిని తన ఇంట్లో ఉన్న సంచిలో మూటకట్టి ఇంటి వెనకాల ఉన్న చెట్ల పొదలలో దాచిపెట్టి, అదే రోజు రాత్రి అక్కడి నుండి ఒడితల గ్రామ శివారులో ఉన్న గవర్నమెంట్ హాస్పిటల్ వెనకాల ఉన్న దుబ్బగట్టుగుట్ట చెట్ల పొదలలో పడవేశారన్నారు. కాగా గత నెల 6న కప్పల కవిత చిట్యాల పోలీస్ స్టేషన్‌కి వచ్చి తన కూతురైన వర్షిణీ కనిపించడం లేదని ఫిర్యాదు చేయగా చిట్యాల పోలీస్ స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారన్నారు. ఇదిలా ఉండగా దుబ్బగట్టు గుట్టలో దాచిన శవంను రాజకుమార్ రెండు రోజులకు ఒకసారి వెళ్లి చూసి వస్తూ ఆట్టి శవాన్ని ఎవరైనా చూస్తే వారి ఇరువురి పైకి వస్తుందనే భయంతో గత నెల 25సాయంత్రం ఏడు గంటల సమయంలో శవాన్ని రాజ్ కుమార్ యూరియా సంచిలో ఉంచి దానికి తాడుకట్టి టీవీఎస్ ఎక్సెల్ మోటార్ సైకిల్ పైన మధ్యలో శవాన్ని ఉంచుకొని ఒడితల గ్రామం నుంచి తీసుకొని వచ్చి కమలాపూర్ క్రాస్ రోడ్ దాటిన తర్వాత నేషనల్ హైవేకి పక్కన పడేయడం జరిగిందన్నారు. పోలీసువారి దృష్టి మరల్చడం కోసం శవం పైన పసుపు, కుంకుమ చల్లి, నిమ్మకాయలు ఉంచి శవం చుట్టూ ఇనుప మేకులు కొట్టి క్షుద్ర పూజలు చేసి చంపినట్లుగా చిత్రీకరించి అక్కడ నుండి ఒడితల గ్రామానికి వెళ్లిపోయి ఎవరికి ఏమీ తెలియనట్లుగా ఎవరింట్లో వారు ఉన్నారన్నారు. కవిత తన భర్తను, కూతురిని చంపిన విషయం ఎప్పటికైనా బయటకి వస్తుందన్న భయంతో రాజ్‌కుమార్‌తో కలిసి ఒడితల గ్రామంనుండి బస్వాపూర్ రోడ్డు మీదుగా కొయ్యూరు నుండి గంగారం క్రాస్ మీదుగా మహారాష్ట్రవెళ్లే ఉద్దేశంతో వస్తూ ఉండగా పోలీసు వారు వారినిపట్టుకుని అరెస్టు చేసికోర్టుకు తరలించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హత్య కేసులను చాకచక్యంగా ఛేదించిన అధికారులను జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అభినందించినట్లు తెలిపారు.

## విధుల్లో చేరిన లెఫ్టినెంట్ జనరల్ హార్పల్ సింగ్

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాహుల్ బొజ్జాలను మర్యాద పూర్వకంగా కలిసిన సింగ్

**హైదరాబాద్,సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్ర నీటిపారుదల శాఖా సలహాదారుడిగా నియమితులైన లెఫ్టినెంట్ జెనరల్ కల్నల్ హార్పల్ సింగ్ విధుల్లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తి చేసేందుకు రూపొందించిన ఎస్.ఎల్.బి.సి పనుల పునరుద్ధరణ నిమిత్తం బుధవారం రోజున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖ ప్రధాన కార్యదర్శి రాహుల్‌బొజ్జ, సలహాదారు ఆదిత్యా దాస్ నాథ్, ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, సహాయ కార్యదర్శి కె. శ్రీనివాస్ లతో పాటు ఇ. ఎన్.సిలు అంజద్ హుస్సేన్, శ్రీనివాస్, రమేష్ బాబులను ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. సివిల్ ఇంజినీరింగ్ లో పట్టభద్రుడైన లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ టన్నెల్ నిర్మాణ రంగంలో అపార అనుభవం గడించిన దృష్ట్యా ఆయనను ఈ శాఖలో నియమించిన విషయం విదితమే. ముఖ్యంగా మూడు లక్షల ఎకరాలకు సాగు నీటితో పాటు ఫ్లోరోసిస్ బారిన పడిన నల్లగొండ జిల్లా ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు ఉద్దేశించ బడిన ఎస్.ఎల్.బి.సి సొరంగ మార్గం తవ్వకంలో జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం లెఫ్టినెంట్ జెనరల్ హార్పల్ సింగ్ అనుభవాన్ని వినియోగించుకునేందుకు వీలుగా ఈ నియామకం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి ఎస్.ఎల్. బి.సి పనులు పూర్తి చేసి త్వరితగతిన పూర్తి చేయాలని నియమించిన నేపద్యంలో ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి తెనుంది. ఈ క్రమంలోనే సొరంగ మార్గం తవ్వకాలలో అపార అనుభవం గడించిన హార్పల్ సింగ్ సేవలు వినియోగించుకోనుంది.



## పార్టీని ధిక్కరిస్తే సస్పెండ్ చేయాల్సిందే : మాజీ మంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** పార్టీలో కొనసాగుతూ.. పార్టీ నియమాలు, విధానాలను ధిక్కరిస్తేవారు ఎంతటివారైనా సరే నిరాక్షిణ్యంగా సస్పెండ్ చేయాల్సిందేనని బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం కల్వకుంట కవిత మాజీ మంత్రి హరీష్‌రావు, మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ రావులపై చేసిన ఆరోపణలపై మలారెడి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కవిత ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారన్నారు. పార్టీకి నష్టం చేకూర్చే ఎవరినీ ఊపేక్షించేది లేదని, తమ పార్టీ అధినేత కెసిఆర్‌కు కన్నబిడ్డ కన్నా ప్రజలు, తెలంగాణే ముఖ్యమన్నారు. కుటుంబంలో సమస్యలు సర్వసాధారణమని అవన్నీ త్వరలోనే సమసిపోతాయని కామెంట్ చేశారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రపంచంలోనే గొప్ప ప్రాజెక్ట్ అని.. కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, మండిపడ్డారు. సిబిఐ పేరుతో కేసి ఆర్‌ను ఇబ్బంది పెటాలనుకోవడం సరికాద న్నారు. తెలంగాణ తెచ్చిన వ్యక్తి మనందరికీ నాయకుడిగా ఉండటం అదృష్టమని మాజీ మంత్రి మల్లారెడ్డి అన్నారు.

## మైక్రోబ్రూవరీల ఏర్పాటుకు దరఖాస్తులకు ఆహ్వానం

**హైదరాబాద్,సెప్టెంబరు 3,ప్రభాతవార్త:** టీసీయుఆర్ (తెలంగాణ కోర్ అర్బన్ రీజన్),6 మునిసిఫల్ కార్పోరేషన్లలో మైక్రోబ్రీవరీల ఏర్పాటుకు ఎక్సైజ్‌శాఖ నిర్ణయం తీసుకుంది. దీంతోమైక్రోబ్రీవరీల ఏర్పాటుకు పలు సంస్థలకు దరఖాస్తు చేసుకునే అవకాశం కలగడంతోప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ కొత్త మైక్రోబ్రీవరీ 25 పాలసీకి శ్రీకారం చుట్టినట్లయ్యింది. ఈ పాలసీ వల్ల పలు సంస్థలు కొత్తగా మైక్రోబ్రీవరీలను ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఏర్పడనుంది. ఈ మేరకు కొత్త మైక్రోబ్రీవరీల ఏర్పాటుకు అవసరమైన నోటి పికేషన్‌ను జారీ చేశారు. ఈ నెల 3 నుంచి 25 వరకు దరఖాస్తులు చేసుకోవడానికి అవకాశం కల్పించారు. ప్రతి దరఖాస్తుకు రూ.1,00,000 (లక్ష)గా నిర్ణయించారు. మైక్రోబ్రీవరీలను బార్లు, ఎక్లెట్ బార్లు, క్లబ్‌లకు, టూరిజం స్థలాల్లోను, హోటల్, రెస్టారెంట్, ఆహార పదార్థలను అందజేసే సంస్థలు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంటుంది. మైక్రో బ్రీవరీల ఏర్పాటుకు అవసరమైన 1000 స్క్వేర్ ఫిట్ స్థలాన్ని ఉండే విధంగా చూసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తులు సంబంధిత శాఖలు జారీ చేసిన అనుమతి పత్రాలను కలిగిన వారు మాత్రమే దరఖాస్తులకు అర్హులుగా ఉంటారని పేర్కొన్నారు.

## సహకార సంఘాల బలోపేతానికి కృషి: నాబార్డు ఛైర్మన్ శాజి

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ లోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పిఎసిఎస్)బలోపేతానికి కృషి చేస్తున్నట్లు జాతీయ వ్యవసాయ మరియు గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) ఛైర్మన్ కెవి శాజి తెలిపారు. సహకార సంఘాల బలోపేతంపై హైదరాబాద్‌లో బుధవారం వర్క్‌షాప్ జరిగింది. ఇందులో పాల్గొన్న ఛైర్మన్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా సహకార సంఘాల కంప్యూటరైజేషన్ ప్రాజెక్టు మంచిఫలితాలు ఇస్తోందన్నారు. ఇప్పటి వరకు 52,500కి పైగా పిఎసి ఎస్ డే-ఎండ్ ఆపరేషన్స్ పూర్తి చేశాయని వివరించారు. 9 వేల కుపైగాసంఘాల డైనమిక్-డే ఎండ్ నిర్వహిస్తున్నాయని వెల్లడిం చారు. కాగా 33 వేలకు పైగా ఆడిట్లు ఈపాస్ సాఫ్ట్‌వేర్ ద్వారా పూర్తయ్యాయని చెప్పారు. సహకార మం త్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సిద్దార్థ్ జైన్ మా ట్లాడుతూ సహకార సంఘాలు గ్రామీణ సమృద్ధిని పెంచడంలో, ఆహార భద్రతను మెరుగు పరచడంలో, సమగ్ర అభి వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. ఈ వర్క్‌షాప్‌లో నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరక్టర్ గోవర్ధన్ సింగ్ రావత్, తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ బి.ఉదయ భాస్కర్, నాబార్డు ప్రధాన కార్యాలయం సిజిఎం సంజయ్ గుప్తా, డాక్టర్ సుమన్‌కుమార్ పాల్గొన్నారు.

## కారుణ్య ఉద్యోగులకు డిగ్రీ ఉంటే క్లర్క్: సిఎండి బలరామ్

**హైదరాబాద్, సెప్టెంబరు 3, ప్రభాతవార్త:** బొగ్గు గని ప్రమాద ఘటనల్లో కారుణ్య వారసులకు డిగ్రీ విద్యార్హత ఉంటే అటువంటి వారికి గ్రేడ్3 క్లర్క్ పోస్టులకు అర్హత కలిగి ఉంటుందని సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ తెలిపారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో జరిగిన చర్చల్లో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనికి సంబంధించి త్వరలోనే ఆదేశాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గతంలో ఈ విద్యార్హత కలిగిన వారు జనరల్ అసిస్టెంట్లుగా మాత్రమే పనిచేసే అవకాశం ఉండేదన్నారు.

అయితే 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీ రింగ్, డిప్లొమా (మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రి కల్), ఐటీఐ (ఎలక్ట్రికల్, ఫిట్టర్, వెల్డర్) కోర్సులు పూర్తి చేసిన వారికి విద్యార్హతలకు తగిన ఉద్యో గాలు కల్పించడానికి అంగీకరించడం జరిగిం దన్నారు. తాజాగా డిగ్రీ అర్హతను కూడా చేర్చినట్లు చెప్పారు.

# తెలుగును కాపాడుతున్నది పేద గ్రామీణులే

## పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం

## ఘనంగా వర్సిటీ 2023 కీర్తిపురస్కారాల ప్రదానోత్సవం

## వర్సిటీకి 5లక్షల విరాళం అందించిన అశ్విని గ్రూప్ ఛైర్మన్ బి.సి.వి.సుబ్బారావు




ప్రతిష్టాత్మక కీర్తిపురస్కార గ్రహీతలతో బుర్రా వెంకటేశం, నిత్యానందరావు, హనుమంతరావు, అశ్వినిసుబ్బారావు, రింగురామమూర్తి తదితర ప్రముఖులు

**హైదరాబాద్ (నాంపల్లి), సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** ప్రస్తుతం ప్రపంచంలోనే అధికంగా మాట్లాడుతున్న మొదటి పదిహేను భాషల్లో తెలుగు నిలుస్తుందని, అయితే తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయాలైన కట్టు, బొట్టు, మాటామంతి, కళా, ఆచార వ్యవహారాలు, పండుగలు జరుపుకుంటూ నేటికీ సజీవంగా కాపాడుతుంది నిరుపేద, గ్రామీణ ప్రజలేనని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం అన్నారు. ఆధునిక సాంకేతిక, యాంత్రిక జీవితాన్ని గడుపుతున్న నగరవాసులు, ఉద్యోగస్తులు, పెద్దపెద్ద హోదాల్లో ఉన్నవారు కాదని, కేవలం మాట వరుసకే తప్ప మరేదానికి కాదని స్పష్టం చేశారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసి గౌరవించాల్సి ఉందని హితవుపలికారు. నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఆశయం, ఆలోచనలతో స్థాపింపబడిన తెలుగు విశ్వవిద్యాలయం ప్రభావం కూడా తగ్గుతూ వస్తోందని, లక్షలాదిమంది విద్యార్థులు చదవాల్సిన విశ్వవిద్యాలయంలో వందల్లోకి దిగజారిపోయిందన్నారు. ఉపాధ్యక్షులు నిత్యానందరావు తన పదవీకాలంలో ఈ సంఖ్యను కనీసం వేలలోకైనా పెంచే ప్రయత్నం చేయాలని సూచించారు. తెలుగు విశ్వవిద్యాలయం ప్రతీయేటా తెలుగుభాషా సాహిత్య సాంస్కృతిక రంగాల్లో విశేష సేవలందిస్తున్న 48మంది ప్రముఖులు గుర్తించి ఎంపికచేసి వారిని కీర్తిపురస్కారాలతో సత్కరించడమంటే విశ్వవిదాలయం తననితాను గౌరవించుకోవడమేనన్నారు. విశిష్ట అతిథి అశ్విని గ్రూప్ ఛైర్మన్ బిసివి. సుబ్బారావు విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి. రమణాచారి సలహా సూచనమేరకు తెలుగు భాష, సాహిత్యం, కళలకు విశేష కృషిచేస్తున్న తెలుగు విశ్వవిద్యాలయానికి తనవంతుగా 5లక్షల రూపాయల విరాళాన్ని సభాముఖంగా ఉపాధ్యక్షుడు, రిజిస్ట్రార్‌కు వెంకటేశం చేతులమీదుగా అందజేశారు. సభకు రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు స్వాగతం పలుకగా, ఉపాధ్యక్షుడు నిత్యానందరావు అధ్యక్షోపన్యాసంలో విశ్వవిద్యాలయ, పురస్కారాల నేపథ్యాన్ని, గ్రహీతలను పరిచయం చేశారు. రింగు రామమూర్తి వారి విశేషాలను సవివరపరిచారు. అనంతరం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయ కీర్తి పురస్కారాల ప్రదానోత్సవంలో ఆచార్య వెలుదండ నిత్యానందరావు అధ్యక్షతన నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళావేదికలో రెండవరోజు బుధవారం మధ్యాహ్నం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన బుర్రా వెంకటేశం విశిష్ట అతిథులు అశ్విని సుబ్బారావు, ఆచార్య కోట్ల హనుమంతరావు, విస్తరణ విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ రింగు రామమూర్తి తదితరులతో కలిసి వివిధ విభాగాల్లో విశేష కృషిచేసిన 24మంది ప్రముఖులు డా. అయ్యగారి సీతారత్నం, హెచ్. హేమవతి, రామలక్ష్మి రంగాచార్య, మంగ్లి, పద్మాలయ ఆచార్య, పొత్తూరి సుబ్బారావు, హిమజ మంగారి, ఆచార్య వెలువోలు నాగరాజ్యలక్ష్మి, కె.మంగాదేవి, పి. వెంకటేశ్వరరావు, డా. చింతోజు మల్లికార్జునాచారి, జె.రతన్‌కుమార్, వైవి.రామమోహన చలపతి శాస్త్రి, పాలకుర్తి రామమూర్తి, చేగిరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఆచార్య సి.మురళీకృష్ణ, కదెంపల్లి సుధాకర్‌గౌడ్, వి.ఎస్.రాజ్యలక్ష్మి, డా. ఎస్.మనోహరరావు, షేక్‌సుభాని, డా. పండితారాధ్యుల వీరేశలింగం, పాతూరి మహేందర్‌రెడ్డి, కందినర్సింలు, పిల్లిట్ల ముకుందంలను ఘనంగా శాలువాతో సత్కరించి కీర్తిపురస్కారాలను ప్రదానం చేశారు. పురస్కారం తోపాటు ఒక్కొక్కరికి 5116 రూపాయల నగదు, ప్రశంసాపత్రం అందజేసి శుభాభినందనలు తెలిపారు. చివరిగా పురస్కార గ్రహీతలు తమ స్పందనను తెలిపారు.



# రీసైక్లింగ్ యూనిట్ల కోసం రూ.1500 కోట్ల ప్రోత్సాహకపథకం

## ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3 :** దేశంలో కీలకమైన ఖనిజాల రీసైక్లింగ్‌ను ప్రోత్సహించడానికి రూ. 1,500 కోట్ల ప్రోత్సాహక పథకానికి ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో ఆమోదం పొందిన ఈ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 సంవత్సరం వరకు ఆరు సంవత్సరాల కాలానికి వర్తిస్తుంది. ఇది కీలకమైన ఖనిజాల వెలికితీత కోసం బ్యాటరీ వ్యర్థాలు, ఈవ్యర్థాలను రీసైకిల్ చేసే సామర్థ్యాన్ని ప్రోత్సహిస్తుంది. కొత్త యూనిట్లలో పెట్టుబడి పెట్టడంతో పాటు ఇప్పటికే ఉన్న యూనిట్ల విస్తరణ, ఆధునీకరణ, వైవిధ్యీకరణకు ఈ పథకం వర్తిస్తుంది. యూనిట్‌కు మొత్తం ప్రోత్సాహకం సబ్సిడీ పెద్ద యూనిట్లకు రూ.50కోట్లు, చిన్న యూనిట్లకు రూ.25 కోట్ల గరిష్ట పరిమితి ఉంటుంది. ఈ పథకం దాదాపు రూ.8,000 కోట్ల పెట్టుబడిని తీసుకువస్తుందని దాదాపు ప్రత్యక్షంగా, పరోక్షంగా 70వేల ఉద్యోగాలను తీసుకువస్తాయని భావిస్తున్నారు. ఈ పథకం నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ లో భాగంగా ఉంటుంది. భారత్‌లో ఇలాంటి ఖనిజాల దేశీయ సరఫరా పెంచడం, సరఫరా గొలుసును బలోపేతం చేయడం దీని లక్ష్యం. వీటిని ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలు, ఇతర హైటెక్ పరిశ్రమలలో ఉపయోగిస్తారు. ప్రస్తుతం ఈ ఖనిజాల గనులు సిద్ధంగా ఉంటే ఉత్పత్తిని ప్రారంభించడానికి చాలా సంవత్సరాలు పడుతుంది. రీసైక్లింగ్ కోసం ఉపయోగించే ముడి పదార్థంలో ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, లిథియం అయాన్ బ్యాటరీ స్క్రాప్, పాత వాహనాల ఉత్ప్రేరక కన్వర్టర్లు, ఇతర స్క్రాప్ ఉంటాయి. ఇది పెద్ద పారిశ్రామికవేత్తల నుంచి చిన్న వ్యవస్థాపకులు, స్టార్టప్‌ల వరకు ప్రయోజనం కలుగుతుంది. మొత్తం రూ.1500 కోట్లలో మూడింట ఒక వంతు చిన్న, కొత్త రీసైక్లర్లకు కేటాయించారు. ఈ పథకం కింద రెండు రకాల సబ్సిడీలు అందుబాటులో ఉంటాయి. మొదటిది కాపెక్స్ సబ్సిడీ, దీని కింద ప్లాంట్, యంత్రాలను ఏర్పాటు చేయడానికి 20శాతం సబ్సిడీ అందుబాటులో ఉంటుంది. సకాలంలో ఉత్పత్తిని ప్రారంభించే వారికిపూర్తి సబ్సిడీ ఇవ్వబడుతుంది. ఆలస్యమైతే తక్కువ సబ్సిడీ ఇస్తారు. రెండోది ఒపెక్స్ సబ్సిడీ. దీని కింద బేస్ ఇయర్ (2025-26)తోపోలిస్తే పెరిగిన అమ్మకాలకు బహుమతులు సైతం ఇస్తారు. 2026-27 నుండి 2030-31 వరకు, మొదటి దశలో 40శాతం సబ్సిడీ ఉంటుంది. ఐదవ సంవత్సరం వరకు 60శాతం సబ్సిడీ ఇస్తారు. ఈ పథకం కింద కొన్ని పరిమితులు విధించారు. పెద్ద పరిశ్రమలకు మొత్తం సబ్సిడీ రూ.50కోట్ల వరకు చిన్న పరిశ్రమలు, స్టార్టప్‌లకు రూ.25కోట్ల వరకు ఉంటుంది. ఇందులో ఒపెక్స్ సబ్సిడీ పరిమితి వరుసగా రూ.10 కోట్లు రూ.5 కోట్లుగా నిర్ణయించారు. భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఈవ్యర్థాలను ఉత్పత్తి చేసే దేశాలలో ఒకటి. లిథియం, కోబాల్ట్, నికెల్, రాగి వంటి విలువైన ఖనిజాలు పాత మొబైల్స్, ల్యాప్‌టాప్‌లు, బ్యాటరీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు ఉన్నాయి.

# ఆహార భద్రతను మెరుగుపరచడంలో సహకార సంఘాలు కీలకపాత్ర

## కేంద్ర సహకార మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సిద్ధార్థ్ జైన్




కేంద్ర సహకార మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సిద్ధార్థ్ జైన్, చిత్రంలో నాబార్డు తెలంగాణ సీజీఎం ఉదయ్‌భాస్కర్ తదితరులు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న సహకార సంఘాలు గ్రామీణ సమృద్ధిని పెంచడంలో, ఆహార భద్రతను మెరుగుపరచడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని కేంద్ర సహకార మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి సిద్ధార్థ్ జైన్ అభిప్రాయపడ్డారు. బుధవారం సహకార తెలంగాణలో సహకార సంఘాల బలోపేతానికి నాబార్డ్ వర్క్షాప్ మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం భాగస్వామ్యంతో హైదరాబాద్లో నిర్వహణ జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్), తెలంగాణ ప్రాంతీయ విభాగం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సహకార మంత్రిత్వశాఖ తెలంగాణ సహకార శాఖతో కలిసి "అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025" లోని "సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయి" అంశంపై డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో "సహకార సంఘాల బలోపేతం" పై ప్రాంతీయ వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ సహకార మంత్రిత్వశాఖ, రాష్ట్ర సహకార శాఖలు, ఎఫీసీఐ, ఆహారపౌర సరఫరా శాఖలు, రాష్ట్ర సహకార బ్యాంకులు, ఎస్ఐడీబీ, ఎస్ఎఫ్ఏబీ తెలంగాణ డీడీడీసీఎఫ్ నుండి సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సహకార సంఘాలు సమగ్రాభివృద్ధిని సాధించడంలో ముఖ్యభూమిక పోషిస్తున్నాయని ప్రశంసించారు. ముఖ్యంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు సాంకేతికతను స్వీకరించడం ద్వారా గ్రామీణపట్టణ అంతరాలను తగ్గించాలని సూచించారు. అదే విధంగా జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల బోర్డు సభ్యులు, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలకు క్షేత్రస్థాయిలో పర్యటించి కొత్త వ్యాపార ప్రణాళికలను సిద్ధం చేయడం, స్టార్టప్లతో అనుసంధానం కల్పించాలని సూచించారు. నాబార్డ్ ఛైర్మన్ శాజి కె.వి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో చేపట్టిన కంప్యూటరీకరణ ప్రాజెక్టుకు మంచి ఫలితాలు లభిస్తున్నాయని, ఇప్పటి వరకు 52,500కి పైగా సంఘాలకు డేఎండ్ ఆపరేషన్స్ పూర్తయ్యాయని, 9వేల సంఘాలు డైనమిక్ డే-ఎండ్ నిర్వహిస్తున్నాయి, అలాగే 33వేలకుపైగా ఆడిట్లు ఇపిఎసిఎస్ సాఫ్ట్‌వేర్ ద్వారా పూర్తి చేశామని, అదనంగా 7,500కి పైగా సంఘాలను ఇప్పటికే ఇపిఏసిఎస్ ఓన్లీ'గా గుర్తించామన్నారు. రాష్ట్ర సహకార బ్యాంకులను 'సహకారి సారథి" ప్లాట్‌ఫామ్‌లో చేరి రైతులకు సులభమైన సేవలు అందించాలని సూచించారు. కంప్యూటరైజేషన్ ద్వారా ఏర్పడిన డిజిటల్ వేదిక సహకార సంఘాలకు వ్యాపార నమూనాలను విస్తరించడానికి, ఈ-మార్కెటింగ్ ప్రారంభించడానికి, గ్రామీణ సమాజానికి డిజిటల్ సేవలు అందించడానికి దోహదం చేయడంతో పాటు వ్యాపార ప్రక్రియల పునర్వ్యవస్థీకరణ, ఉన్నతస్థాయి సహకార సంస్థలు కోర్ బ్యాంకింగ్ సిస్టమ్లతో సమీకరణ ద్వారా పనితీరు మెరుగవడంతో పాటు పునరావృతం తగ్గడంతో పాటు ఆర్థిక సమగ్రత పెరుగుతుందన్నారు. ఇదే సమయంలో 29వేల ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలలో ధాన్య నిల్వ కేంద్రాల నిర్మాణం జరుగుతున్న 'గ్రేయిల్ స్టోరేజ్ ప్లాన్' రైతులకు మద్దతు ఇవ్వడంలో, మౌలిక సదుపాయాలు బలోపేతం చేయడంలో, గ్రామీణ ఆదాయాన్ని పెంపొందించడంలో సహాయపడుతుందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గోవర్ధన్ సింగ్ రావత్, నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ బి. ఉదయ్ భాస్కర్, నాబార్డ్ ప్రధాన కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్లు శ్రీ సంజయ్ గుప్తా, డా. సుమన్ కుమార్ పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో కొత్త మల్టీపర్పస్ ప్రైమరీ అగ్రికల్చరల్ క్రెడిట్ సొసైటీల (ఎంపిఎసిఎస్) స్థాపన, ఇప్పటికే ఉన్న పిఎసిఎస్, ఎంపిఏసిఎస్‌ల కార్యకలాపాల విస్తరణ, రైతుల ఉత్పత్తిని కాపాడేందుకు ధాన్య నిల్వ సదుపాయాల నిర్మాణం వేగవంతం చేయడం, సంఘాల కంప్యూటరైజేషన్ ద్వారా పారదర్శకతప్రభావిత్వం సాధించడం వంటి అంశాలపై చర్చించారు.

# చైనా చేతిలో 'మహాక్షిపణి'

## విక్టరీడే పేరేడ్‌లో ప్రదర్శించిన డ్రాగన్




**బీజింగ్, సెప్టెంబరు 3:** రెండోప్రపంచ యుద్ధం ముగిసిన తర్వాత జపాన్‌తమ దేశంపై ప్రయత్నించిన దురాక్రమణను ఎదుర్కొని విజయం సాధించిన 80వ సంవత్సరం కావడంతో డ్రాగన్ భారీ ఎత్తున ఆయుధ ప్రదర్శన నిర్వహించింది. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోపాటు ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్‌జాంగ్ ఉన్ ఇతర ప్రముఖ మిత్ర దేశాలు కూడా ఈ ప్రదర్శనకు హాజరయి చైనా రక్షణరంగ సామర్థ్యం చూసి విస్తుపోయారు. ఇపుడు తొలిసారిగా తన అమ్ములపొదిలోని అత్యాధునికమైన భారీ అణు క్షిపణిని ప్రదర్శించింది. విక్టరీ డే మిలిటరీ పరేడ్ లో ఈ క్షిపణిని ప్రదర్శించి, ప్రపంచ దేశాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ భారీ అణు క్షిపణిని 'డీఎఫ్5సీ (దీనీ5ది)' గా వ్యవహరిస్తున్నట్లు గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. ఈ సరికొత్త మిసైల్ రేంజి 20 వేల కిలోమీటర్లుగా ఉంది.ఎందుకంటే ఈ భూగోళం మొత్తం కూడా ఈ భారీ మిస్సైల్ రేంజిలోకి వస్తుంది. అంటే ఈ భూమండలంలో ఎక్కడున్న లక్ష్యాన్నైనా ఈ భారీ అణుక్షిపణి ధ్వంసం చేయగలదని, అత్యాధునిక గగనతల రక్షణ వ్యవస్థలను సైతం ఛేదించుకొని వెళ్లగలదని నిపుణులు చెబుతున్నారు.డీఎఫ్5సీ క్షిపణిగా చెపుతున్న ఈ మిసైల్‌ను ఒక్క వాహనంపై తీసుకెళ్లడం సాధ్యం కాదు. దీనిని మూడు భాగాలుగా తరలించి, ఆ తర్వాత అసెంబ్లింగ్ చేసి ప్రయోగిస్తారు. గత డీఎఫ్5 కన్నా డీఎఫ్5సీని వేగంగా ప్రయోగానికి సిద్ధం చేయవచ్చని అణ్వాయుధ నిపుణుడు ప్రొఫెసర్ యాంగ్ చెంగ్జిన్ వెల్లడించారు. దీన్ని భారీ గుంతనుంచి నుంచి కూడా ప్రయోగించవచ్చు. ఈ మిసైల్ భూమిపై ఏ మూలన ఉన్న లక్ష్యాన్ని అయినా ఛేదించగలదు. చైనా ఈ క్షిపణిని ప్రయోగిస్తే శత్రువు ఎక్కడా దాక్కొనే అవకాశమే ఉండదు. శత్రు దేశంలోని భూగర్భ స్థావరాలను కూడా ఇది ఛేదించగలదు. డీఎఫ్5సీని ప్రయోగించే విధానం కూడా విభిన్నంగా ఉంటుందని యాంగ్ చెప్పారు. ఈ భారీ ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి దాడి సమయంలో శబ్దం కంటే 10 రెట్లు వేగంగా ప్రయాణించగలదు. దాంతో ప్రస్తుతం ఉన్న గగనతల రక్షణవ్యవస్థలకు దీన్ని ఎదుర్కోవడానికి అతి తక్కువ సమయం మాత్రమే ఉంటుంది.

# దుబ్బుల కళాకారులను ఆదుకుంటాం

## రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు, అడ్లూరి లక్ష్మణకుమార్ హామీ



మంత్రులు జూపల్లికృష్ణారావు, అడ్లూలి లక్ష్మణ్‌కుమార్‌లను కలిసిన దుబ్బులు కొలుపు కళాకారులు

**హైదరాబాద్,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** దుబ్బులు కొలుపు కళాకారులను ఆదుకుంటామని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ హామీ ఇచ్చారు. తెలంగాణ వ్యాప్తంగా దుబ్బుల కొలుపు కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం రాష్ట్ర కమిటీ నాయకత్వంలో 50 మంది కళాకారులు మంత్రుల నివాస సముదాయంలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్‌ను, రవీంద్రభారతిలో జూపల్లి కృష్ణారావు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు సానుకూలంగా స్పందించిన జూపల్లి కృష్ణారావు, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణతో మాట్లాడారు. వెంటనే గుర్తింపు కార్డులు అందజేసేలా చర్యలు తీసుకోవాలని సాంస్కృతిక శాఖ అధికారులకు ఆదేశాలిచ్చారు. 600 మందికి 3 రోజులు వృత్తి నైపుణ్యత శిక్షణ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు, ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు లెల్లెల బాలకృష్ణ, సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జునగరి దుర్గయ్య బోయిరి శ్రీకాంత్, కార్యనిర్వాహణ అధ్యక్షులు జూనగరి గణేష్, మాటూరి సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 6 వేల కుటుంబాలు దుబ్బుల కొలుపు వృత్తిపై ఆధారపడి బతుకుతున్నారని, దుబ్బుల కళాకారులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, భాష సాంస్కృతిక శాఖ నుండి గుర్తింపు కార్డులతో పాటు అర్హులైనవారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుండి ఐడి కార్డుల మంజూరు కోసం ఉచిత శిక్షణ తరగతులు కోసం లలిత కళాతోరణంలో శిక్షణ తరగతులకు ఏర్పాటు చేసి భవిష్యత్తులో ప్రతి దుబ్బుల కొలుపు కళాకారులను ఆదుకుంటామని హామీఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కోశాధికారి బోగిరి, సదానందం, పెద్దపల్లి, కరీంనగర్, మంచిర్యాల, భూపాల్‌పల్లి, ములుగు, అసిఫాబాద్ కొమురం బీమ్ జిల్లా అధ్యక్షులు గిరుగుల సమ్మయ్య, జునగారి లక్ష్మణ్, జునగరి నారాయణ, బోగిరి రమేష్, బోగిరి మనోహం, భామినీ రాజకుమార్, రాష్ట్ర నాయకులు బామిని పోచం, బోగిరి సంతోష్, బోగిరి లక్ష్మణ్ సొతకారి రవీందర్.సొతకారి సంపత్, లక్ష్మణ్, లద్దు రాజ్ కుమార్, బోగిరి రాజు కుమార్, నాందేవ్, విక్రమ్, సొతాకారి అశోక్, బామ్మడ్ల పల్లి రాములు, బొయిరే వెంకటేష్, బామ్మడ్ల పల్లి అంజి తదితరులు పాల్గొన్నారు.

# హీరో రాజ్ తరుణ్‌పై మరో కేసు నమోదు

**నార్సింగి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :** కొన్నాళ్లు స్తబ్దుగా ఉన్న హీరో రాజ్ తరుణ్-లావణ్యల గొడవ మళ్లీ తెరపైకి వచ్చింది. రాజ్ తరుణ్ తన మనుషులతో నాపై మూడు సార్లు భౌతికంగా దాడి చేయించాడని, నా ఒంటిపై ఉన్న బంగారు నగలు అపహరించారని పేర్కొంటూ లావణ్య నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గండిపేట మండలం కోకాపేట్‌లోని విల్లాను 2016.లో రాజ్ తరుణ్, నేను కలిసి కొన్నామని, వ్యక్తిగత కారణాల వలన 2024. మార్చిలో రాజ్ తరుణ్ ఆ విల్లాను ఖాళీ చేసి వెళ్లాడని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో లావణ్య పేర్కొంది. ఆ తరువాత రాజ్ తరుణ్ తన మనుషులు మణికంఠ తంబాడి, రాజ్ శేఖర్, సుశీ, అంకిత్‌గౌడ్, రవితేజలతో నాపై మూడుసార్లు భౌతిక దాడి చేయించారని, దుర్భాశలాడారని,నా ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాలు అపహరించుకెళ్లారని ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు రాజ్ తరుణ్‌తో పాటు మరోఐదుగురిపై కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు నార్సింగి పోలీసులు వివరించారు.

# గుత్తా సుఖేందర్‌రెడ్డికి కల్వకుంట్ల కవిత ఫోన్

**హైదరాబాద్,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లా సానిక సంసల ఎమ్మెల్సీ పదవికి కల్వకుంట కవిత చేసిన రాజీనామా లేఖను బుధవారం తెలంగాణ శాసన మండలి కార్యాలయంలో మండలి చెర్మన్ గుతా సుఖేందర్ రెడ్డి ఓఎసీకి తెలంగాణ జాగృతి నాయకులు అందజేశారు. అనంతరం గుతా సుఖేందర్ రెడ్డికి కవిత ఫోన్ చేశారు.తన రాజీనామాను ఆమోదించాలని కోరారు. ప్రస్తుతం తాను అందుబాటులో లేనని..రేపు మరోసారి ఫోన్లో మాటాడి రాజీనామాపై నిరయం తీసుకుంటా నని చెర్మన్ గుతా చెప్పారు. అంతేకాదు. బిఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి చేసిన రాజీనామా లేఖను తెలంగాణ భవన్‌లో పార్టీ ప్రధాన కార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డికి తెలంగాణ జాగృతినాయకులు అందజేశారు. లేఖను తీసుకొని రిసీవ్డ్ కాపీ భవన్ సెక్రటరీకి అందచేశారు.

# ఎయిరిండియా ప్రయాణీకులకు బంపర్ ఆఫర్లు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** దేశీయ దిగ్గజ విమానయాన సంస్థ ఎయిరిండియా సినియర్ సిటిజన్లకు ప్రకటించిన డిస్కౌంట్లతోపాటు సాధారణ ప్రయాణీకులకు కూడా పలు ఆఫర్లుప్రకటించింది. బిజినెస్ క్లాస్, ప్రీమియం, ఎకానమీ టికెట్లపై ప్రత్యేక ఆఫర్లుప్రకటించింది. ఎంపికచేసిన అంతర్జాతీయ మార్గాలకు కూడా వర్తిస్తుంది. ఈ ఆఫర్‌తో తక్కువధరకే విలాసవంతమైనప్రయాణం అందిస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. దక్షిణాసియా, పశ్చిమాసియా ప్రాంతాలకు ప్రయాణంచేయాలనుకునేవారికోసమే ప్రత్యేకంగా ఈకొత్త ఆఫర్‌ను తీసుకొచ్చారు. ఇందులో ప్రీమియం ఎకానమి రౌండ్‌ట్రిప్‌ధర రూ.13,300 నుంచి ప్రారంభం అవుతుంది. బిజినెస్ క్లాస్ టికెట్లు రూ.34,400 నుంచి అం దుబాటులో ఉంటాయని అధికారిక వెబ్‌సైట్‌లో ప్రకటించింది. వెబ్‌సైట్, మొబైల్ యాప్‌ల్లోబుక్ చేసుకునేవారికి అదనపు రాయితీలుంటాయి. ప్రతి టికెట్‌పై ప్రోమోకోడ్‌తో రూ.2400 వరకూ డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపింది. వీసాకార్డుతో బుకింగ్‌చేస్తే వీసాపైకోడ్‌ద్వారా రూ.2500వరకూ రాయితీ ఉంటుంది. ఈనెల 2నుంచి ఏడో తేదీవరకూ మాత్రమే ఈ ఆఫర్ ఉంటుంది. 2026 మార్చి 31వరకూ చేసే ప్రయాణాలకు ఈ ఆఫర్‌కింద టికెట్లు బుక్‌చేసుకోవచ్చు. మొదట వచ్చినవారికి మొదటి ప్రాధాన్యం కింద ఈ టికెట్లు ఉంటాయి. ఎక్స్ఛేంజిరేట్లు, ట్యాక్స్‌లకా రణంగా నగరాల్లో ఛార్జీలు స్వల్ప తేడాతో ఉంటాయి. కస్టమర్లు ముందుగానేబుక్ చేసుకోవడం వారికి సౌలభ్యంగా ఉంటుందని ఎయిరిండియా తెలిపింది.

# ఎక్సైజ్‌లో పెరుగుతున్న శిక్షలు

## తెలంగాణ ఏర్పడిన అనంతరం మెదక్‌లో తొలి జెలు శిక్ష

## రెండేళ్లలో డబుల్ ఫిగర్ నిందితులకు 10, 5 సంవత్సరాల శిక్షలు

**హైదరాబాద్,సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** కేసుల నమోదు శిక్షలు పడడమే ప్రమాణికం.కేసులు నమోదు చేయడమే కాదు.. నమోదు చేసిన కేసుల్లోని నిందితులకు శిక్షలు ఎంత మందికి పడుతు న్నాయని అనేదే అసలు సిలైన ప్రశ్న.కేసులనమోదు చేసే పవర్ లాండ్అర్డర్ నిర్వహించే పోలీస్ శాఖకు,ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్)తోపాటు నాన్ డ్యూటి పెయిడ్ లిక్కర్,నాటుసారా తయారీ అమ్మకాలు,కల్తీ మద్యాం తయారీపై కేసులు నమోదు చేసే అధికారం అవకాశం ఎక్సైజ్ శాఖకు ఉంది.ఈ రెండు శాఖలు నమోదు చేసే కేసుల పంచానామా,చార్జీషీట్, సాక్ష్యుల వాగ్మూలాలు కేసుల్లో శిక్షలు పడడానికి ప్రధాన పాత్ర పోషిస్తాయి.నిన్న మొన్నటి వరకు మర్డర్, మానభంగం, దొంగతనం, చీటింగ్‌పై పలువురు నిందితులకు శిక్షలు పడడం, వినడం, చూడడం జరిగింది. కాని ఈ మధ్య ఎక్సైజ్ శాఖ పరిధిలో నమోదు అవుతున్న కేసుల్లో కూడ నిందితులకు పదేళ్లు, ఐదేళ్ల 2జెలు శిక్షలు, రూ. లక్ష, రూ.50 వేల జరిమానాలు న్యాయమూర్తులు విధిస్తూ వస్తున్న తీర్పులతో ఎక్సైజ్ శాఖ సిబ్బందిలో ఆత్మ స్థైర్యం పెరిగింది.ఎక్సైజ్‌శాఖ సిబ్బందికి పోలీస్ శిక్షణ..ఎక్సైజ్ శాఖ అంటే అమ్మకాలు, కల్తీ మద్యాన్ని అరికట్టడంపైనే ఎక్కువ దాష్టి పెట్టేవారు. కాని తెలంగాణలో కొత్త ప్రభుత్వం రావడం, గంజాయి, డ్రగ్స్ పై ఉక్కు పాదం మోపాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదేశించారు.దీంతో పోలీసులతోపాటు ఎక్సైజ్ శాఖ గంజాయి,డ్రగ్స్‌ను పట్టుకోవడంపై దాష్టి సారించారు. ఇదే సమయంలో కేంద్రప్రభుత్వం 2021లో ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకో ట్రోపిక్ సబ్ స్టాన్సెస్) కొత్త చట్టం తీసుకరావడం జరిగింది.ఎన్‌డీపీఎస్ చట్టంపై అవగహన కోసం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి.హరి కిరణ్, ఎన్‌ఫొ ర్స్‌మెంట్ డెరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి టీజీ న్యాబ్ పర్య వేక్షణలో పోలీస్ అకాడమీలో ఎక్సైజ్‌శాఖకు సంబంధించిన 1190 మందికి కానిస్టేబుల్ నుంచి అన్ని స్థాయి అధికారులకు శిక్షణ ఇప్పించారు.ఎన్‌పీడీఎస్ శిక్షణతోపాటు చార్జీషీట్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పంచానామాలో రాసే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులను సాక్షులగా ఎ చేర్చడం వంటి వాటిపై ఎక్సైజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. శిక్షణ తీసుకున్న ఎక్సైజ్ యంత్రాంగం గంజాయి, డ్రగ్స్, ఆల్ప్రోజోలం లాంటి మత్తు పదార్థాల కేసులో చాల జాగ్రత్తలు తీసుకుంటూ ఉండడంతో ఎక్సైజ్ శాఖ కేసుల్లో శిక్షలు పడుతున్నాయని ఎక్సైజ్ అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఎన్‌డీపీఎస్‌లో కేసులు నమోదు..2022 ఎన్‌సీఆర్ ( నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో) కేంద్ర హోం మంత్రిత్వశాఖ సమాచారం మేరకు దేశంలో ఎన్‌పీడీఎస్ చట్టం కేరళలో 22,619 కేసులు, మహారాష్ట్రలో 13,830, పంజాబ్‌లో 12,442, ఉత్తర ప్రదేశ్‌లో 11,541, తమిళనాడ్‌లో 10,385, ఏపీలో 1391, తెలంగాణలో 1279 కేసులు నమ్మోదైనట్లు రికార్డులు చెపుతున్నాయి. పంజాబ్‌లో 132, ఉత్తర ప్రదేశ్‌లో 2925, ఏపీలో 325, తెలంగాణలో 365 మధ్యాప్రదేశ్‌లో 2689, హార్యానాలో 1189 మందికి శిక్షలు పడినట్లు రికార్డులు చెపుతున్నాయి. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి..ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ 2014లో ఏర్పడింది. తెలంగాణలో ఏర్పడిన అనంతరం రెండుమూడేళ్లు పాలసీల మార్పులకు సమయం పొయింది. మరో రెండేళ్లు కరోనాతో అన్ని రకాల కేసులు స్తంభించి పోయాయి.

# రోజుకు రెండు గంటలే మొబైల్ వాడాలి

## జపాన్‌లో ఓ నగరం వింతనిబంధన

**టోక్యో, సెప్టెంబరు 3:** జపాన్‌లోని ఓ పట్టణం ఒక వినూత్న ప్రతిపాదనను పరిశీలిస్తోంది. పట్టణంలోని పౌరులు అందరూ రోజుకు గరిష్ఠంగా రెండు గంటల పాటు మాత్రమే స్మార్ట్‌ఫోన్‌లు ఉపయోగించాలని నిబంధనను తీసుకురావాలని యోచిస్తోంది. ఇది ఎలాంటి చట్టబద్ధమైన కఠినమైన నియమం కాదు, కేవలం ఒక సలహా మాత్రమే. ఈ ప్రతిపాదన ప్రకారం 6 నుంచి 12 సంవత్సరాల పిల్లలు రాత్రి 9 గంటల తర్వాత స్క్రీన్‌లకు దూరంగా ఉండాలి.

# క్రిమిసంహారక మందు తాగి తండ్రి మృతి

## ముగ్గురు చిన్నారుల ఆచూకీ గల్లంతు

**వెల్దండ, సెప్టెంబరు 3 ప్రభాతవార్త:** భార్యభర్తల కుటుంబ కలహాలతో భర్త మృతి చెందడంతో పాటు ముగ్గురు పిల్లలు ఆచూకీ గల్లంతైంది. వివరాలకు వెళ్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాకు పెద్ద బోయలపల్లికి చెందిన గుత్తా వెంకటేశ్వర్లు(36) ఫర్టిలైజర్ వ్యాపారం నిర్వహిస్తుండేవాడు. తన భార్య దీపికతో గొడవ జరగగా గత నెల 30వ తేదీన ఎవరికి చెప్పకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి తన బైక్ తీసుకొని తన ఇద్దరు కూతుళ్ల మోక్షిత (8) రఘువర్షిని (6), కొడుకు శివ ధర్మ (4) సంవత్సరాలు కలిసి బైక్ పై తీసుకెళ్లాడు. ఎంత వెతికినా దొరకకపోవడంతో ప్రకాశం జిల్లా ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్లోలో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. మండలంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై గల పెద్దాపూర్ గ్రామ సమీపంలో బుధవారం పోలే జంగయ్య పొలంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి పురుగుల మందు తాగి చనిపోయి ఉన్నాడని పోలీసులకు సమాచారం అందించగా సంఘటన స్థలానికి ఎస్సై కురుమూర్తి చేరుకొని పరిశీలించారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బైక్‌పై ఉన్న అటాచ్ నెంబర్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా కుటుంబ సభ్యులు చేరుకొని చనిపోయిన వ్యక్తిని మా కుటుంబ సభ్యుడిని గుర్తించినట్లు శవం కొద్దిగా కూలిపోయినట్లు ఇంటి దగ్గర నుంచి తీసుకొచ్చిన పిల్లల ఆచూకీలభ్యం కావడం లేదని మృతుని తమ్ముడు గుత్తా మల్లికార్జునరావు ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# 'ఘాటీ'లో శీలావతి క్యారెక్టర్ నా కెరీర్‌లో ఎప్పటికీ నిలిచిపోతుంది

## - క్వీన్ అనుష్క శెట్టి

**క్వీన్ అనుష్క శెట్టి** మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ డ్రామా ఘాటి. విక్రమ్ ప్రభు మేల్ లీడ్‌గా నటించిన ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించారు. యువి క్రియేషన్స్ సమర్పణలో ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్మెంట్ బ్యానర్‌పై రాజీవ్ రెడ్డి, సాయి బాబు జాగర్లమూడి నిర్మించారు. ఇప్పటికే అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్‌తో సినిమా హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. సెప్టెంబర్ 5న ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో క్వీన్ అనుష్క శెట్టి విలేకర్ల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**మీ ఫిలిం జర్నీలో 20 ఇయర్ ఇది. ఇలాంటి సందర్భంలో ఘాటి లాంటి యాక్షన్ అడ్వెంచర్ సినిమా చేయడం ఎలా అనిపిస్తుంది?** చాలా ఎక్సైటింగ్‌గా ఉంది. ఘాటీలో చేసిన శీలావతి అమేజింగ్ క్యారెక్టర్. చాలా బ్యూటిఫుల్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్. కంఫర్ట్ జోన్ ని దాటి చేసిన సినిమా ఇది. అరుంధతి, రుద్రమదేవి, బాహుబలి, భాగమతి.. ఈ సినిమాలన్నిటిలోనూ చాలా బలమైన పాత్రలు చేశాను. ఘాటిలో చేసిన శీలావతి క్యారెక్టర్ కూడా అంత బలంగా ఉంటూనే ఒక డిఫరెంట్ షేడ్ తో ఉంటుంది.

**ఘాటీ కథ విన్నప్పుడు మీ రియాక్షన్ ఏమిటి?** క్రిష్ గారు, రచయిత శ్రీనివాస్ గారు ఈ కథ చెప్పినప్పుడు ఆ కల్చర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా అనిపించింది. లొకేషన్స్‌కి వెళ్లిన తర్వాత ఒక కొత్త క్యారెక్టర్, కల్చర్, ఒక కొత్త విజువల్‌ని ఆడియన్స్‌కి చూపించబోతున్నామనే ఎక్సైట్మెంట్ కలిగింది.

**ఘాటిలో గంజాయి ఎలిమెంట్ ఉంది కదా.. అది ఎలాంటి ఇంపాక్ట్ క్రియేట్ చేస్తుంది?** క్రిష్‌గారు ఎప్పుడుకూడా సోషల్‌గా రెలెవెంట్‌ఉండే కథలనే ఎంచుకుంటారు. సొసైటీలో ఉండే సీరియస్ ఇష్యూ ఇది. మేము ఈ సినిమాని యాక్షన్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ గానే తీసాం. ఐతే ఈ కథలోనే చక్కని సందేశం కూడా ఉంది. అది చాలా పాజిటివ్‌గా ఉంటుంది.

**వేదం తర్వాత క్రిష్ గారు మీరు కలిసి చేస్తున్న సినిమా ఇది. ఆ అంచనాల్ని ఉంటుందా?** కచ్చితంగా. వేదంలో సరోజ పాత్రకి కొనసాగింపుగా ఒక సినిమా చేద్దాం అనుకున్నాం. అలాంటి సమయంలో ఘాటి లాంటి అద్భుతమైన కథ కుదిరింది. క్రిష్ గారు నాకు ఎప్పుడు కూడా చాలా అద్భుతమైన పాత్రలు ఇస్తున్నారు. ఇందులో శీలావతి క్యారెక్టర్ నాఫిల్మోగ్రఫీలో ఎప్పటికీ నిలిచిపోతుంది.

**ఘాటీ నిర్మాతల గురించి?** రాజీవ్ రెడ్డి గారికి, యువి క్రియేషన్స్‌కి థాంక్స్ చెప్పాలి. ఇలాంటి ఒక డిఫరెంట్ సబ్జెక్ట్ ని బిలీవ్ చేసి నాపై నమ్మకం ఉంచి ఇంత గ్రాండ్ స్కేల్లో సినిమా చేసినందుకు వారికి కృతజ్ఞతలు. వారితో జర్నీ ఎప్పుడూ అద్భుతంగానే వుంటుంది.

**విక్రమ్ ప్రభు గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?** విక్రమ్ ప్రభుగారు నాకు ముందు నుంచే తెలుసు. ఆయన కుమ్కి సినిమా నాకుచాలా ఇష్టం. విక్రమ్‌గారు వెరీనైస్ జెంటిల్మెన్.

**డిఒపి మనోజ్ గురించి?** మనోజ్ కెమెరా వర్క్, సాగర్ మ్యూజిక్ ఈ సినిమాకి ఫ్రెష్ నెస్ తీసుకొచ్చాయి. ఈ సినిమాలో మ్యూజిక్ ఒక క్యారెక్టర్ లాగా ఉంటుంది. క్రిష్ గారు ఈ సినిమా కోసం మూడు పాటలు రాశారు. ఆయన చిన్నచిన్న మాటలతో కథలో గొప్ప డెప్త్‌ని తీసుకొస్తారు.

**మీరు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండరు. బయట కూడా ఎక్కువగా కనిపించరు. మీ లిజర్ టైం లో ఏం చేస్తుంటారు?** నేను చాలా ఎక్కువ ట్రావెల్‌చేస్తాను, చదువుతాను. ప్రస్తుతం మహాభారతం చదువుతున్నాను. మూవీస్‌కూడా చూస్తాను. గత రెండేళ్లుగాఎక్కువగా ఫ్యామిలీతో సమయం గడుపుతున్నాను.

**మీరు ఇంకా చేయాలనుకునే క్యారెక్టర్ ఏదైనా ఉందా?** అవుట్ అండ్ అవుట్ నెగిటివ్ క్యారెక్టర్ చేయాలని ఉంది. ఒక బలమైన క్యారెక్టర్ కుదిరితే కచ్చితంగా నెగిటివ్ రోల్ చేస్తాను.

**కొత్తగా కథలు వింటున్నారా?** వింటున్నాను. మంచి లైన్ అప్ ఉంది. మలయాళంలో ఓ సినిమా చేస్తున్నాను. అది నా ఫస్ట్ మలయాళం ఫిల్మ్. తెలుగులో కొత్త సినిమా అనౌన్స్మెంట్ ఉంటుంది. అది కూడా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది.

# 'జటాధర'లో శిల్పా శిరోద్కర్ అవార్డ్ విన్నింగ్ పెర్ఫార్మెన్స్

**సుధీర్ బాబు,** సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలో 'జటాధర' చిత్రానికి సంబంధించిన బజ్ ఎలా ఉందో అందరికీ తెలిసిందే. సుధీర్ బాబు చాలా కొత్తగా కనిపించబోతోన్న ఈ మూవీని ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్ బాబు ప్రొడక్షన్స్ పతాకం నిర్మిస్తోంది. ఈ సినిమాను వెంకట్ కల్యాణ్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు వదిలిన పోస్టర్లు, గ్లింప్స్ మూవీపై అంచనాలు పెంచేశాయి. ఈ క్రమంలో ఈ చిత్రం నుంచి శిల్పా శిలోద్కర్ పాత్రకు సంబంధించిన అప్డేట్ ఇచ్చారు. ఖుదా గవా, మృత్యుదండ్ వంటి చిత్రాలలో అద్భుతమైన నటనతో అందరినీ ఆకట్టుకున్న శిల్పా శిరోద్కర్ 'జటాధర చిత్రంలోని పర్ఫామెన్స్‌తో అవార్డులన్నీ గెలిచేస్తారని ప్రేరణ అరోరా అన్నారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ.. 'జటాధర'లోని శోభ అనే పాత్రలో నటించిన శిల్పా శిరోద్కర్‌కు అన్ని అవార్డులు వస్తాయని ఎంతో నమ్మకంగా చెబుతున్నాను.



శోభ ఒక శక్తివంతమైన, సంక్లిష్టమైన పాత్ర. ఈ పాత్రకు ఆమె తన నటనతో ఎంతో ఇంటెన్స్‌ను తీసుకు వచ్చి న్యాయం చేశారు. ఆమె ప్రేక్షకులకు పూర్తిగా ఆశ్చర్యపరుస్తుంది' అని అన్నారు. 'జటాధర' సూపర్ నేచురల్ థ్రిల్లర్‌గా అందరినీ ఆకట్టుకునేలా తెరకెక్కిస్తున్నారు. సస్పెన్స్, యాక్షన్, మిస్టరీల ప్రత్యేకమైన కథతో ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. 'జటాధర'లో శిల్పా శిరోద్కర్, సోనాక్షి సిన్హా, సుధీర్ బాబు, ఇందిరా కృష్ణ, రవి ప్రకాష్, దివ్య ఖోస్లా, రాజీవ్ కనకాల, శుభలేఖ సుధాకర్, రోహిత్ పాఠక్ వంటి వారు ముఖ్య పాత్రల్ని పోషించారు. ఇప్పటికే శోభ పాత్రలో నటి శిల్పా శిరోద్కర్ ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. 'జటాధర' ప్రేక్షకులకు ఒక విజువల్ వండర్, సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇవ్వబోతోంది


# శివ కార్తికేయన్ లాంటి మాస్ హీరోతో 'మదరాసి' కథ చెబితే ఎక్కువ రీచ్ అవుతుంది

## - దర్శకుడు ఎఆర్ మురుగదాస్



**శివ కార్తికేయన్,** రుక్మిణి వసంత్, విద్యుత్ జమ్వాల్ ప్రధాన పాత్రలో ఎఆర్ మురుగదాస్ తెరకెక్కించిన చిత్రం 'మదరాసి'. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతాన్ని అందించారు. ఈమూవీని సెప్టెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. తెలుగులో ఈచిత్రాన్ని శ్రీలక్ష్మి మూవీస్ బ్యానర్ మీద భారీ ఎత్తున రిలీజ్ చేయనున్నారు. ఈ క్రమంలో దర్శకుడు మురుగదాస్ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఆయన ఏం చెప్పారంటే..

**సెప్టెంబర్ 5న 'మదరాసి' చిత్రం రాబోతోంది? డైరెక్టర్‌గా మీకు ఎలా అనిపిస్తోంది?** నేను ప్రతీ సినిమాను మొదటి సినిమాగానే భావిస్తాను. 'మదరాసి' విషయంలోనూ అలాంటి ఫీలింగ్‌తోనే ఉన్నాను. డిఫరెంట్ కథతో అందరి ముందుకు రాబోతోన్నాను. ఈ మూవీ అందరినీ ఆకట్టుకుంటుందనే కాన్ఫిడెంట్‌తో ఉన్నాను. **'మదరాసి' టైటిల్ పెట్టడానికి గల కారణం ఏంటి?** మామూలుగా మన దక్షిణాది వారిని ఉత్తరాదిలో మదరాసి అని పిలుస్తుంటారు. ఈ చిత్రం ఎక్కువగా విలన్ పాయింట్ ఆఫ్ వ్యూలో సాగుతుంది. విలన్ ఈ మూవీలోని హీరోని మదరాసి అని పిలుస్తుంటాడు. అందుకే టైటిల్ కూడా 'మదరాసి' అని పెట్టాను. **'మదరాసి' టైటిల్‌ను ఇతర ప్రాంతాల వారు రిసీవ్ చేసుకుంటారని భావిస్తున్నారా?** 'మదరాసి' కథ మొత్తంగా తమిళనాడు నేపథ్యంలో సాగుతుంది. అందుకే టైటిల్ అలాపెట్టాం. ఇందులోని కంటెంట్, కథ అన్ని ప్రాంతాలకు కనెక్ట్ అవుతుంది. **'మదరాసి'లో కథ ఎలా ఉండబోతోంది?** వెస్ట్రన్ కంట్రీస్‌లో ఆల్రెడీ ఉన్న సమస్యలు, మన దేశంలోకి వస్తున్న ఇలాంటి ఓ కొత్త సమస్యను బేస్ చేసుకుని ఈ 'మదరాసి' కథను రాసుకున్నాను. ఇందులోని సబ్జెక్ట్ చాలా డిఫరెంట్‌గా, కొత్తగా ఉంటుంది. అందరూ తెలుసుకోవాల్సిన పాయింట్ అనుకుని.. ఈ 'మదరాసి' మూవీని తెరకెక్కించాను. **'మదరాసి' కోసం శివ కార్తికేయన్‌ను ఎందుకు అప్రోచ్ అయ్యారు?** 'మదరాసి' చిత్రంలో హీరో పాత్ర చాలా డిఫరెంట్‌గా, కొత్తగా ఉంటుంది. శివ కార్తికేయన్‌కు ఈ కథ చెప్పిన వెంటనే నచ్చడం, వెంటనే ఓకే చెప్పడం జరిగిపోయింది. ప్రస్తుతం శివ కార్తికేయన్‌కు మాస్‌లో మంచి ఇమేజ్ పెరిగింది. అలాంటి మాస్ హీరోతో నేను చెప్పాలనుకున్న ఈ పాయింట్‌ను చెబితే ఎక్కువ రీచ్ అవుతుంది. **'మదరాసి'లో రుక్మిణి వసంత్ పాత్ర ఎలా ఉంటుంది?** 'మదరాసి' చిత్రంలో రుక్మిణి వసంత్ పాత్ర చాలా రియలిస్టిక్‌గా ఉంటుంది. అందరికి రిలేటే అయ్యే కారెక్టర్‌ను ఆమె చేశారు. ప్రస్తుతం రుక్మిణి వసంత్‌గారు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిపోయారు. **విద్యుత్ జమ్వాల్ ప్రస్తుతం హీరోగా చేస్తున్నారు. మీరు మళ్లీ విలన్ పాత్రకి ఎలా ఒప్పించారు?** 'తుపాకి' కథను విద్యుత్ జమ్వాల్‌కి చెప్పినప్పుడు చాలా ఎగ్జైట్ అయి ఒప్పుకున్నారు. ప్రస్తుతం ఆయన హీరోగా సినిమాలు చేస్తున్నారు. ఈ 'మదరాసి' కథను ఆయనకు చెప్పిన వెంటనే చాలా నచ్చడంతో విలన్‌గా చేసేందుకు ఒప్పుకున్నారు. **'మదరాసి'లో అనిరుధ్ మ్యూజిక్ ఎలా ఉండబోతోంది?** ప్రస్తుతం అనిరుధ్ మ్యూజిక్‌కు బ్రాండ్‌గా ఉన్నారు. ఇంత వరకు మ్యూజిక్ అంటే.. పాటలు, లిరిక్స్ అనుకునేవారు. కానీ అనిరుధ్ మాత్రం బిజిఎంతో దేశాన్ని ఊపేస్తున్నారు. ఈ చిత్రంలో అనిరుధ్ అద్భుతమైన మ్యూజిక్, ఆర్ఆర్ ఇచ్చారు. **'మదరాసి' విషయంలో నిర్మాత సపోర్ట్ ఎలా ఉంది?** శ్రీ లక్ష్మీ మూవీస్, ఎన్వీ ప్రసాద్ గారితో నాకు ఎన్నో ఏళ్ల నుంచి అనుబంధం ఉంది. ఆయన ఈ మూవీ కోసం ఎంతో ఖర్చు పెట్టారు. **దర్శకుడిగా నెక్స్ట్ ప్రాజెక్ట్ గురించి చెప్పండి?** ప్రస్తుతానికి నా వద్ద చాలా ఐడియాలు, కాన్సెప్ట్‌లు ఉన్నాయి. కానీ పర్టిక్యులర్‌గా ఏమీ అనుకోలేదు. స్క్రిప్ట్ ఫైనలైజ్ అయ్యాక నెక్స్ట్ చెబుతాను.



# 'మార్క్' టైటిల్ గ్లింప్స్ రిలీజ్

**కన్నడ స్టార్ హీరో** కిచ్చా సుదీప్ నటిస్తున్న 47వ చిత్రానికి 'మార్క్' టైటిల్ ఖరారు చేశారు. ఈ రోజు ఈ సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. 'మార్క్' చిత్రాన్ని టిజి త్యాగరాజన్ సమర్పణలో సత్యజ్యోతి ఫిలింస్, కిచ్చా క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. సెంథిల్, త్యాగరాజన్, అర్జున్ త్యాగరాజన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భారీ యాక్షన్ డ్రామా కథతో దర్శకుడు విజయ్ కార్తికేయా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. "మార్క్" సినిమా ఈ క్రిస్మస్ పండగకు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

'మార్క్' సినిమా టైటిల్ గ్లింప్స్ పవర్ ఫుల్‌గా ఉండి ఆకట్టుకుంటోంది. మ్యాడ్, ఆటిట్యూడ్, రూత్ లెస్, కింగ్...అంటూ మార్క్ పేరులోని అక్షరాలకు డెఫనేషన్ ఇచ్చారు. ఈ గ్లింప్స్‌లో అజయ్ మార్కండేయ పాత్రలో కిచ్చా సుదీప్‌ను ఇంటెన్స్ లుక్‌లో పరిచయం చేశారు. ఆయన క్యారెక్టర్ పేరుతోనే టైటిల్ 'మార్క్' ఉండబోతోంది. ఈ గ్లింప్స్‌కు అజనీష్ లోకనాథ్ అందించిన బిజిఎం ఆకర్షణగా నిలుస్తోంది. కిచ్చా సుదీప్ కెరీర్‌లో బిగ్గెస్ట్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న "మార్క్" సినిమా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# 'కిష్కింధపురి' ట్రైలర్ లాంచ్



**బెల్లంకొండ సాయి శ్రీనివాస్** మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కింధపురి' అలరించబోతున్నారు. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై అంచనాలు పెంచింది. ఈ చిత్రం సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ లాంచ్ చేశారు.

'ఊరికి ఉత్తరాన, దారికి దక్షిణాన పశ్చిమ దిక్కున ప్రేతాత్మలన్నీ పేరు వినగానే తూర్పుకు తిరిగే ప్రదేశం' అనే డైలాగులతో మొదలైన ట్రైలర్ ఆద్యంతం కట్టిపడేసింది. హీరో, హీరోయిన్ సహా కొంతమంది స్నేహితుల ఆత్మలని అన్వేషిస్తూ సువర్ణ మాయ ఇంటిలోకి వెళ్తారు. అక్కడ వారు ఊహించని భయంకరమైన పరిస్థితులు ఎదురుకావడం మైండ్ బ్లోయింగ్ థ్రిల్ ని అందించాయి. దర్శకుడు కౌశిక్ పెగల్లపాటి ఒక యూనిక్ హారర్ థ్రిల్లర్ ని ప్రజెంట్ చేశారు. మిస్టరీ, టెర్రిఫిక్ విజువల్స్, ఉత్కంఠభరితమైన సన్నివేశాలు డిఫరెంట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చాయి. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టారు. ట్రైలర్ క్లైమాక్స్‌లో అనుపమ పరమేశ్వరన్ కనిపించిన తీరు హైలెట్‌గా నిలిచింది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. 'మా సినిమాని సపోర్ట్ చేయడానికి వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఆడియన్స్‌కి మంచి థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఉండాలని కిష్కింధపురి చేయడం జరిగింది. మంచి సినిమా వస్తే తప్పకుండా జనం థియేటర్స్‌కి వస్తారు. అది నేను నమ్ముతున్నాను. మా కిష్కింధపురి అలాంటి సినిమానే. ఒక మంచి థియేటర్ సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతున్నాం. మా డైరెక్టర్ గారు చాలా అద్భుతమైన కథ చేసుకున్నారు. మీకు ఒక ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ లాగా అనిపిస్తుంది. అంత మంచి కథ తీసినందుకు డైరెక్టర్ గారికి థాంక్యూ. మా మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భరద్వాజ్ గారు ఈ సినిమాతో నెక్స్ట్ లెవెల్‌కి వెళ్తారు. ఈ సినిమా వీఎఫ్ఎక్స్ కూడా చాలా ఇంపార్టెంట్. ఎక్స్ట్రార్డినరీ విజువల్ ఎఫెక్ట్స్ ఉంటాయి. చాలా నమ్మకంతో ఈ సినిమా చేశాం. మీ అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మా నిర్మాత సాహుగారి పాషన్ ప్రతిఫ్రేంలో కనిపిస్తుంది అన్నారు. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ.. 'మీ అందరికీ ట్రైలర్ నచ్చడం చాలా ఆనందంగా ఉంది. హారర్ నాకు ఇష్టమైన జానర్. డైరెక్టర్ కౌశిక్ ఈ సినిమా కథ చెప్పిన వెంటనే నాకు నచ్చింది. చాలా డిఫరెంట్ క్యారెక్టర్ ఇచ్చిన డైరెక్టర్ కౌశిక్‌కి థాంక్యూ అన్నారు.

డైరెక్టర్ కౌశిక్ మాట్లాడుతూ... 'సాహు గారికి ఈ కథ చెప్పగానే సింగిల్ సిట్టింగ్లో ఓకే చెప్పారు. అలాగే సాయి గారికి కథ చెప్పిన వెంటనే నచ్చింది. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. నాకు సపోర్ట్ చేసిన మా టెక్నికల్ టీంఅందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. సినిమాలో ఫెంటాస్టిక్ విజువల్స్ ఉంటాయి. చైతన్ అద్భుతమైన బ్యాగ్రౌండ్ స్కోర్ చేశారు. టెక్నికల్ గా సినిమా చాలా ఉన్నతంగా ఉంటుంది. మమ్మల్ని బిలివ్‌చేసిన నిర్మాత సాహు గారికి థాంక్‌యూ. కచ్చితంగా మీకుచాలామంచి ఎక్స్పీరియన్స్ ఉంటుంది. ప్రొడ్యూసర్ సాహు గారపాటి మాట్లాడుతూ..'ట్రైలర్‌కి ఆడియన్స్ నుంచి వచ్చిన రెస్పాన్స్ చాలా ఆనందాన్ని ఇచ్చింది. మేము ఎలాగైతే ఎక్సైట్ అయ్యామో ఆడియన్స్ కూడా అదే రకంగా ఎక్సైట్ అయ్యారు. ఈ సినిమా మీ అంచనాలకు తగ్గకుండా ఉంటుంది. సినిమా మీద చాలా నమ్మకంగా ఉన్నాం. ఖచ్చితంగా ఆడియన్స్‌కి సినిమా నచ్చుతుంది. మా హీరో హీరోయిన్ టీమ్ అందరూ చాలా కష్టపడి పనిచేశారు. వారి కష్టానికి మంచి గుర్తింపు తెచ్చే సినిమా అవుతుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భరద్వాజ్ మాట్లాడుతూ.. 'చాలా కొత్తగా చేసిన సినిమా ఇది. ఇలాంటి అవకాశాన్ని ఇచ్చిన దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు. మన నిర్మాత సాహు గారు చాలా ప్యాషన్ తో చాలా బిగ్ స్కేల్ లో ఈ సినిమా చేశారు. మా మ్యూజిక్ టీమ్ అందరికీ థాంక్యూ. సినిమాలో చాలా హై మూమెంట్స్ ఉన్నాయి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చేసినప్పుడు చాలా ఎక్స్ట్రాడినరీగా అనిపించింది. ఖచ్చితంగా థియేటర్స్‌లో చూడండి. మంచి సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ఉంటుంది అన్నారు.



నభా నటేష్

# 'నిశాంచి' ట్రైలర్ విడుదల



**అమెజాన్ ఎంజిఎం స్టూడియో ఇండియా** తన రాబోయే నిశాంచి ట్రైలర్ ను ఈరోజు విడుదల చేశారు .. అనురాగ్ కశ్యప్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రానుంది. జార్ పిక్చర్స్ బ్యానర్‌పై అజయ్ రాయ్, రంజన్ సింగ్ నిర్మాణంలో, ఫ్లిప్ ఫిల్మ్స్ సహకారంతో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రసూన్ మిశ్రా, రంజన్ చండేల్, అనురాగ్ కశ్యప్ కథనాన్ని అందించారు. డెబ్యూటెంట్ ఐశ్వరి థాకరే బబ్లూ - డబ్లూ అనే కవల సోదరుల ద్విపాత్రాభినయం చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నారు. వేదిక పింటో, మోనిక పన్వర్, మొహమ్మద్ జీషాన్ ఆయుబ్, కుముద్ మిశ్రా తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 2000వ దశకపు చిన్న పట్టణ ఉత్తర్ ప్రదేశ్ నేపథ్యంలో సాగిన ఈ కథలో యాక్షన్, డ్రామా, రొమాన్స్, హాస్యం, మా కా ప్యార్తో పాటు ఫుల్ మసాలా ఎంటర్టైయిన్‌మెంట్ ప్యాకేజీని అందించేలా ట్రైలర్ రూపొందింది. భారతీయ సినిమాకు తనదైన ముద్ర వేసిన అనురాగ్ కశ్యప్‌తో కలిసి పనిచేయడం ఎంతో ఆనందంగా ఉంది. ఐశ్వరి, వేదిక పింటో సహా మొత్తం తారాగణం అద్భుతమైన నటనను ప్రదర్శించారు. థియేటర్లలో ఈ మాయాజాలాన్ని చూడాలని ఎదురుచూస్తున్నాం," అని నిఖిల్ మధోక్, డైరెక్టర్ హెడ్ ఆఫ్ ఇండియా ఒరిజినల్స్, అమెజాన్ MGM స్టూడియో ఇండియా ప్రైమ్ వీడియో అన్నారు.



# నేటినుంచి అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ కానున్న 'కన్నప్ప'

**డైనమిక్ హీరో** విష్ణు మంచు 'కన్నప్ప'తో అద్భుతమైన విజయాన్ని అందుకున్నారు. బాక్సాఫీస్ వద్ద డివైన్ బ్లాక్ బస్టర్‌గా 'కన్నప్ప' నిలిచింది. థియేటర్లలో దూసుకుపోయిన ఈ 'కన్నప్ప' చిత్రం ప్రస్తుతం ఓటిటిలోకి రాబోతోంది. జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వచ్చిన ఈ చారిత్రక చిత్రం ఇక సెప్టెంబర్ 4 నుండి అమెజాన్ ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కానుంది. 'కన్నప్ప' చిత్రం విష్ణు మంచు కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచింది. తిన్నడు పాత్రలో ఓ గిరిజన యోధుడిగా ఆయన పోషించిన పాత్ర అన్ని వర్గాల వారిని ఆకట్టుకుంది. ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలను సైతం అందుకుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, శరత్‌కుమార్, మోహన్‌లాల్, అర్పిత్ రాంకా, ప్రీతి ముకుందన్ వంటి తారాగణం కీలక పాత్రల్లో నటించారు. ఇక ప్రభాస్, అక్షయ్ కుమార్ ప్రత్యేక పాత్రలు పోషించడం వల్ల ఈ చిత్రం మరింత ఆకర్షణీయంగా మారింది. వీరి స్పెషల్ అప్పియరెన్స్ సినిమాను అందరి దగ్గరకు తీసుకు వెళ్లింది. కాజల్ అగర్వాల్, మధుబాలా ఇతర ముఖ్యమైన పాత్రలను పోషించారు. విష్ణు మంచు కుమారుడు అవ్రామ్ మంచు నటుడిగా అరంగేట్రం చేయడం, అతని కుమార్తెలు అరియానా, వివియానా ఓ పాటలో నటించడంతో మరింత స్పెషల్‌గా మారింది. స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందరి హృదయాల్ని తాకింది. శివా శివా శంకర్తా అనే పాట దేశవ్యాప్తంగా అగ్రస్థానంలో నిలిచింది. 'కన్నప్ప' చిత్రం తిన్నడు అనే గిరిజన యోధుడి ఆకర్షణీయమైన కథను చూపిస్తుంది. ఇది విశ్వాసం, పరివర్తన, అంతర్గత బలానికి సంబంధించిన కాలాతీత కథగా ప్రతిధ్వనిస్తుంది. ఇక సెప్టెంబర్ 4 నుంచి ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్‌లో రానుంది. ఈ డివైన్ బ్లాక్ బస్టర్ చిత్రాన్ని అందరూ చూసి ఆస్వాధించండి.

# కూలీ ఇంట్లో కొలువుల లక్ష్మి

**మారుమూల గ్రామం.. సరైన రహదారి లేని ప్రాంతం... 20 ఏళ్లలో గ్రామంలో ఒక్క ఉపాధ్యాయ ఉద్యోగమూ రాలేదు. అలాంటిది ఏకంగా మూడు ఉపాధ్యాయ, ఒక సివిల్ పోలీసు ఉద్యోగాలు సాధించి సత్తా చాటారు... రామలక్ష్మి.**



విజయనగరం జిల్లా మెంటాడ కారణంగా కుంటినవలస గ్రామం రామలక్ష్మిది. అమ్మానాన్నలు పెదిరెడ్ల అప్పారావు, బంగారమ్మలకు సెంటు భూమి కూడా లేదు. దీనితో వ్యవసాయ కూలీపనులు చేసేవారు. తాము చదువుకోకపోయినా పిల్లలు మాత్రం బాగా చదువుకోవాలని కోరుకున్నారు. వాళ్ల ఉన్నతంగా ఎదిగితే చూడాలని కష్టపడి రామలక్ష్మిని ఆమె సోద రుడిని చదివించారు. వాళ్ల ఆశయాలకు అనుగుణంగానే రామలక్ష్మి కష్టపడి చదివి, చిన్నతనం నుంచి అన్ని తరగతుల్లో ప్రతిభ చూపారు. డిగ్రీ, ఆపై బీఈడీ పూర్తిచేసి... 2018లో ఎస్జీటీ ఉపాధ్యాయుల కొలువు కోసం డీఎస్సీ పరీక్ష రాశారు. అప్పట్లో 61వ ర్యాంకు వచ్చింది. ధ్రువపత్రాల వెరిఫికేషన్ అనంతరం ప్రభుత్వం జీవో 63 విడుదలతో ఉద్యోగం పొందలేకపోయింది. 2021లో మాదిరెడ్డి మోహన్‌తో వివాహం జరగక తన ప్రయత్నం ఆపలేదు. 202123లో బీడీలో మేథ్స్, ఫిజిక్స్ పూర్తి చేశారు. 2024లో మెగాడీఎస్సీ రాశారు. ఈసారి మూడు విభాగాల్లో.. ఎస్టీ (జిల్లాలో 4వ ర్యాంకు), స్కూల్ అసిస్టెంట్ (మూడో ర్యాంకు), టీజీటీ (రెండో ర్యాంకు) కొలువులు సాధించారు. ఆమె ఏపీ కానిస్టేబుల్ కొలువునీ దక్కించుకున్నారు. ఇది నా కొన్నేళ్ల నాన్న చదువుకోలేదు. మేమూ తనలా మిగిలిపోకూడదని బాగా చదివారు. నన్ను ప్రభుత్వ ఉపాధ్యాయులుగా చూడాలన్నది ఆయన కోరిక. మా గ్రామంలో 20 ఏళ్లుగా ఎవరూ గవర్నమెంట్ టీచర్ గా కొలువు సాధించలేదు. ఇప్పుడు నాకు ఒకేసారి

# వెయ్యి గ్రామాలను అభివృద్ధి చేయాలి..

**అనగనగనగా అంటూ ఎవరు కథ మొదలు పెట్టినా చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఆసక్తిగా వింటారు. ఈమె చెప్పేదీ కథలే! కాకపోతే జీవిత కథలు. వాటి ద్వారా పల్లెటూరు కళాకారులను ప్రపంచానికి పరిచయం చేయడం కాదు, వారి అభివృద్ధికి సాయపడుతున్నారు. సాహితీ దేవి. ఆమె యజ్ఞానికి తాజాగా ప్రభుత్వ సహకారమూ తోడైంది. గురించి తెలుసుకుందాం...**

అడవిపాలెంలో 80ఏళ్ల నేతకారుడు ఉండేవారు. నేతే జీవనభృతి. మగ్గం పాడైనా దానితోనే ఎలాగోలా నెగ్గుకొస్తున్నారు. ఆయన చీర నేసే వీడియో తీసి సోషల్మీడియాలో పెట్టా. మగ్గం రావడమే కాదు, అందిన సాయంతో ఆయనకి కాటరాక్ట్ సర్జరీ చేయించాం. ఇల్లూ కట్టించాం. ఎన్నో దేశాలకు చెందినవారి స్పందన ఆయన జీవితాన్ని మార్చింది. ఇలాంటి ఎన్నో కథలు... వాటిని ప్రపంచానికి పరిచయం చేయాలనుకుంటున్నా. మాది ఏలూరు. నా చిన్నతనమంతా భోపాల్లో గడిచింది. నాన్న రామ్ కుమార్ స్పెన్సరీ సీఈఓగా చేశారు. అమ్మ నాగమణి. సెలవుల్లో ఊరొచ్చినప్పుడు గోదావరి, స్థానిక వంటలు, నేత... వంటివన్నీ ఆకర్షించేవి. వాటికోసం... నానమ్మ, తాతయ్యలతో కలిసుండొచ్చనీ బీఫార్మసీ చీరలలో చదివా. అప్పుడు సహకరించిన నాయకులు, జాలర్లు, రైతులకు వెస్ట్ మేనేజ్‌మెంట్ మీద అవగాహన, వారి ఉత్పత్తులు మార్కెటింగ్ చేయడం చేశా. ఈ అంశాలపై పట్టు తెచ్చుకోవాలంటే పై చదువులకు అమెరికా వెళ్లా. అక్కడ సోషల్ ఆంత్రప్రెన్యూర్‌షిప్‌లో మాస్టర్స్, శ్రీలంకలో ఇంటర్న్‌షిప్ చేసి 2016లో తిరిగొచ్చా. ఎంఎన్‌సిలో, స్టార్టప్‌కి పనిచేశాక ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి నా కలల ప్రాజెక్టు 'ఇంపాక్ట్ సైంటిస్ట్' ప్రారంభించా. రాజమండ్రిలో నేత, క్రాఫ్ట్ వంటివి రూపొందడంపై లైవ్ డాక్యుమెంట్ తీసి.. వివిధ సంస్థల సాయంతో కళాకారులకు కావాల్సిన సాయాన్ని అందించేదాన్ని. అవసరమైతే నేనూ వాళ్లతో కలిసి పనిచేస్తుంటా. అలా వచ్చిందే 'గూడపల్లి సిల్క్' బ్రాండ్ కూడా. దీనికోసం 3-4 నెలలు అక్కడే ఉన్నా.


**ప్రభుత్వం తోడుగా...**



ఆపై నేను తమిళనాడులోని ఆరోవిల్లే అనే ఇంటర్నేషనల్ టౌన్‌షిప్‌కి వెళ్లాను. 3ఏళ్లు అక్కడో ఎన్జీఓకి డైరెక్టర్‌గా, 'బాంబూ సెంటర్' అనే మరో సంస్థకు సీనియర్ కన్సల్టెంట్‌గా చేశా. ఇంతలో తెలంగాణ 'వీహబ్'లో కమ్యూనికేషన్ స్ట్రాటజిస్ట్‌గా అవకాశమొచ్చింది. దాదాపు 300మంది ఆంత్రప్రెన్యూర్లకి బ్రాండింగ్, ఆలోచన స్టార్టప్‌గా తీసుకెళ్లడం వంటి వాటిల్లో సాయపడ్డాడు. ఆ సమయంలోనే... సొంత ఊళ్లో స్థానిక సంస్థల నైపుణ్యాలను వాడుతూ కల్పించే పెట్టుబడులకు పెట్టుబడి పెట్టే 'అల్సిసార్ ఇంపాక్ట్' అనే సంస్థతో పరిచయమైంది. వాళ్లతో కలిసి పశ్చిమబంగాలో 'ఎంపవరింగ్ విమెన్ గ్లోబల్లీ' ప్రాజెక్టులో పనిచేశా. మనసు ఆంధ్రా వైపు మళ్లింది. మనవాళ్లకి సాయపడాలని తిరిగొచ్చి సోల్ ఆఫ్ స్వదేశ్ ప్రారంభించా. దీనికోసం పనిచేస్తున్నప్పుడే ఏపీ ప్రభుత్వంలో టూరిజం డిపార్ట్‌మెంట్‌లో సీనియర్ కన్సల్టెంట్‌గా అవకాశం వచ్చింది. రూరల్ టూరిజం, బ్రాండింగ్ మార్కెటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ క్లస్టర్స్... ఇదివరకు దృష్టి పెట్టిన అంశాలే! కాకపోతే ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున, ప్రభావవంతంగా చేయొచ్చు. ప్రస్తుతం 100 గ్రామాలను గ్లోబల్ రూరల్ టూరిజం విలేజ్‌లుగా తీర్చిదిద్దబోతున్నాం.


**అప్పుడు నమ్మారు....** దాదాపు 15 ఏళ్ల క్రితం ఈ ప్రయాణం మొదలు పెట్టా. 250కి పైగా గ్రామాలు తిరిగా. ఎంతోమంది గ్రామీణులతో పనిచేశా. భాషా ఇబ్బందులొచ్చేవి. పల్లెవాళ్లు... త్వరగా నమ్మేవారు కాదు. ఏమన్నా నవ్వుతూ మళ్లీమళ్లీ వెళ్లేదాన్ని. వాళ్ల ఉత్పత్తులను మార్కెటింగ్ చేసేదాన్ని. ఫొటోలు తీసుకోవడానికి కాదు... నిజంగా సాయం చేస్తానని గుర్తించాకే నమ్మారు. ప్రేమ, ఓపికతో వాళ్ల హృదయాలను గెలిచా. కానీ వ్యక్తిగత జీవితానికే దూరమయ్యా. అయినా నా లక్ష్యం పెద్దది. కాబట్టే, ప్రతిచోటా నన్ను నేనుబట్టే తీర్చిదిద్దుకున్నా. ఈ నేర్చుకున్న అంశాలు, అనుభవం, నెట్‌వర్క్... ఇవే నా బలం. వెయ్యి గ్రామాలను అభివృద్ధి చేయాలి. కనీసం 100 గ్రామాలను మోడల్ పల్లెలుగా నిలపాలన్నవి నా కలలు. నాన్నెప్పుడూ 'నువ్వు స్పెషల్. నీకు నచ్చింది చెయ్యి. ఎవరికోసమూ మారొద్దు' అంటుంటారు. ఇంట్లో వాళ్ల అండతోనే నచ్చింది చేయగలుగుతోంది!

# కురులకీ లేస్ అందం !


అమ్మయా మీలో అమ్మయ్యా ఎలాంటి సాదా చీర... దానికి హంగులద్దుతూ లేస్ వర్క్... ఒక్క చీరైనా ఇలా చేయించుకోని అమ్మాయి ఉండదు. బ్లవుజు అందాన్ని పెంచడానికి దీన్ని ఆశ్రయిస్తాం. మరి కురులకు పెడితే ఎలా ఉంటుంది... ఎప్పుడైనా ఇలా ఆలోచించారా? ఓవైపు శ్రావణం, మరోవైపు పెళ్లిళ్లు. వేడుకలకైతే కొదవే లేదు. ఇలాంటప్పుడు మన ఓటు సంప్రదాయ వస్త్రధారణకే! ఆ దుస్తులకు జోడీగా పూలు పెడితేనో, పూలజడ వేస్తేనో, జడబిళ్లలు, జడతోనో అలంకరిస్తే ఆ అందమే వేరు. అన్నీ చూడటానికి బాగానే ఉంటాయి. కానీ... కొద్దిసేపటికే భారంగా తోస్తాయి. మెడంతా పట్టేసినట్లుగానూ అనిపిస్తుంది. అలాగని ఊరికే కురులను వదిలినా, జడవేసినా బాగుంటుందా? దానికీ కాస్త మెరుపుల హంగులుంటేనే కదా అలంకరణ పూర్తయ్యేది కాబట్టే, ఈ లెస్ బ్రెయిడ్లకు ఆదరణ పెరుగుతోంది. గోటపట్టీ, స్టోన్, పెరల్ లెస్లన్నీ వీటికి అనువే బబుల్ బ్రెయిడ్, సింపుల్ జడ, ఫ్రెంచ్ ప్లీట్, సెమీ, ఫుల్ హెయిర్ లీవ్... ఎంపిక హెయిర్టైల్ ఏదైనా నప్పేస్తాయి. కావాలంటే ఈ ఫొటోలను చూడండి... ఈ స్టైల్సే అందుకు ఉదాహరణ. బాగా ఉన్నాయి కదూ! వేణినో కొన్ని పూలనో పైన పెట్టేస్తే సరి. జడ మెరుస్తుంది. కోరుకున్న లుక్కూ దొరుకుతుంది. కాబట్టే, అమ్మాయిల నుంచి వధువుల వరకూ ప్రతి ఒక్కరూ ఈ స్టైల్ని ఇష్టపడుతున్నారు. ఈ జాబితాలో తారలూ ఉన్నారు. మరి మీ సంగతేంటి? ప్రయత్నించారా ఓసారి? అయితే ఏ వేడుకకు మరి?

ఫ్యాషన్ ఫ్యాషన్



# సహజంగా మెరిసిపోదాం !



అందంగా కనిపించాలనే ప్రయత్నంలో మేకప్ తప్పనిసరి అని భావించేవారి సంఖ్యలో రోజుకి పెరుగుతోంది. అయితే,కరణ ఎబ్బెట్టుగా కాకుండా సహజంగా

- ఫౌండేషన్ వేస్తే తెల్లగా, అందంగా కనిపిస్తామనేది చాలామంది అపోహ. అయితే, అ శరీరంలో కలవకపోయినా, మీ చర్మ ఛాయకు, తత్వానికి పరిపడకపోయినా... ముఖ వర్చస్సుని చెడగొడుతుంది. ఇలాంటప్పుడు ఒక రంగుని ఎంచుకునే కంటే మీ ఛాయకు దగ్గరగా వచ్చేలా చిత్రాలను కలిపి చూడండి. దాన్ని లైటింగ్ కింద కాకుండా ఆరుబయట వెలుతురులో చెక్ చేసుకోండి, ఇక, ఫౌండేషన్ ప్యాచుల్లా కనిపించకూడదంటే ఆయిల్ ఫ్రీ ధకాలను ఎంచుకోవాలి.
- లైట్ ఫౌండేషన్ లేదా టింటెడ్ మాయిశ్చరైజర్ని ఎంచుకుంటే చర్మం మేకప్కి అనువుగా మారుతుంది. అయితే, అలంక రణకు ముందు తప్పనిసరిగా ముఖాన్ని శుభ్రంగా, తేమగా ఉంచుకోవడం తప్పనిసరి. చివరిగా నుదురు, ముక్కు కణతల దగ్గర బ్రాంజ్ పౌడర్ తో టచప్ చేయాలి... చర్మం ఎక్కువగా మెరుస్తున్నా. జిడ్డుగా కనిపిస్తున్నా కాంపాక్ట్ పౌడర్ పూర్తిగా అద్దేయండి. అప్పుడు సహజంగా కనిపించొచ్చు.
- పెడాలకు లేత గులాబీ న్యూ, పీచ్ షేడ్స్ లిప్ స్టిక్ ను ఏంచుకుంటే బాగుంటుంది. అయితే, ముందుగా బామ్ రాసి పెదవులను తేమగా ఉంచడం మరిచిపోవద్దు. తక్కవ కళ్ల మేకుతో చాలా సహజంగా కనిపించొచ్చు. ఇతర బ్లాక్ ఐలైనర్ వాడండి. కనురెప్పలపై బ్రాంజ్ షేడ్ని ఎంచుకుని లైట్‌గా అద్దండి.

## సామెతలు

- బ్రతికుంటే బలుసాకు తినొచ్చు.
- బావ మరుదల బ్రతుకకోరును, దాయాదుల చావు కోరును.
- బిడ్డ వచ్చిన వేళ, గొడ్డు వచ్చినవేళ.
- బాలహక్కు, బ్రహ్మ వాక్కు
- బూడిదలో పోసిన పన్నీరు.

# వ్యథ మీ సమస్యలకు మీరే బాధ్యులు



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న:** దేవుడు నాకు తీరని ద్రోహం చేశాడు. నేను బాగా చదువుకున్నప్పటికి ఉద్యోగం ఆలస్యం చేశాడు. చదువు ఉద్యోగం ఉన్నప్పటికీ పెళ్లి ఆలస్యం చేశాడు. భర్త మంచి వాడే అయినప్పటికీ గయ్యాళి అత్తను ఇచ్చాడు. పెళ్లయిన ఐదేళ్లకు ఒక ఆడబిడ్డను ప్రసాదించాడు. పుట్టిన బిడ్డకు అనారోగ్యం శాపం పెట్టాడు. దీనితో మనశాంతి కరువై జీవితం బరువుగా మారింది. 35 సంవత్సరాల వయస్సుకే 60 ఏళ్ళ కష్టాలు అనుభవించాను. ఇక ఓపిక నశించి మరణమే శరణ్యం అనుకుంటున్నాను. నేను మధ్యతరగతి కుటుంబంలో పుట్టాను. మా తల్లిదండ్రులకు మేము ఇద్దరం ఆడపిల్లలం. మా అక్క బి.టెక్ చదివి ఉద్యోగం సంపాదించి, పెళ్ళి చేసుకుని హాయిగా ఉంది. నేను బి.టెక్ తరవాతే ఎంబిఎ చేశాను. అతి కష్టం మీద ఉద్యోగం సంపాదించాను. ఐదేళ్ళు వెతికి, వెతికి మా తల్లిదండ్రులు ఒక అబ్బాయిని చూసి పెళ్ళి చేశారు. పెళ్లయిన తరువాత పిల్లల కోసం తపించాము. గుళ్ళు గోపురాలు తిరిగాము. ఆఖరికి డాక్టర్ ద్వారా చికిత్స తీసుకోవలసి వచ్చింది. నా గర్భసంచి, ఫెలోఫిన్ ట్యూబ్స్ లోపాలను సరిదిద్దిన తరువాత గర్భం దాల్చాను. రోజు మా అత్త వేధింపులు, సాధింపుల వల్ల మానసిక ఒత్తిడి డిప్రెషన్‌కు గురయ్యాను. దీనితో నిద్ర, ఆహారాలకు దూరమై బరువు తగ్గాను. దీనితో పుట్టిన బిడ్డ బలహీనంగా ఉంది. బోర్లా పడటం, కూర్చోవడం, లేవడం, నడవడం లాంటివి అన్నీ ఆలస్యం అవుతోంది. ఇంకా సరిగా మాటలు రావడం లేదు. మా అత్త దీనికీ నన్నే ఆడిపోసు కుంటోంది. నాది దరిద్ర జన్మ కాబట్టే రోగిష్టి కూతురు పుట్టిందని హేళన చేస్తోంది. మావారు బెల్లం కొట్టిన రాయిలా చూస్తుంటారు తప్ప తల్లికి చెప్పలేరు. అన్నింటికి నన్నే సర్దుకోమంటున్నారు. నేను చాల బలహీనంగా ఉన్నాను. డిప్రెషన్‌తో బాధపడుతున్నాను. ఈ సమస్యల నుంచి బయట పడే మార్గం చెప్పండి.

**- ఒక సోదరి, కాకినాడ**



**జవాబు :** అమ్మా మీ సమస్యలు అర్థం అయ్యాయి. మీ సమస్యలకు మీరే బాధ్యులు తప్ప దేవుడుకాదు. ఒకసారి ఆత్మ విమర్శ చేసుకుంటే మీకే అర్థం అవుతుంది. కేవలం బి.టెక్, ఎంబిఎ చదివి ఉద్యోగం సంపాదిస్తే సర్వ సుఖాలు సిద్ధించవు. శారీరక ఆరోగ్యం, మానసిక వికాసం, సామాజిక స్పృహ, మానవ సంబంధాలు, జీవన నైపుణ్యాలు చాల అవసరం. మీరు కష్టపడి చదివారు అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. అయితే శారీరకంగా బలహీనంగా ఉన్నారని అర్థం అవుతోంది. మీరు ఎంత బరువు, ఎత్తు ఉన్నారో చెప్పనప్పటికి తక్కువ బరువు ఉన్నారని అర్థం అవుతోంది. అలాగే పెళ్ళయిన తరువాత అత్తను నిందిస్తూ కూర్చున్నారు. తప్ప సమస్యను పరిష్కరించు కోవడానికి ప్రయత్నం చేయలేదు. పెళ్ళయిన తరువాత పిల్లల్ని కనడానికి తగిన ఆరోగ్యం పట్ల కూడ శ్రద్ధ చూపలేదు. తల్లి ఆరోగ్యం బిడ్డ ఆరోగ్యం ఎదుగుదలపై ప్రభావం చూపుతుంది. మీలో గర్భకోశ సమస్యలు ఉండ టానికి కూడ బరువు తక్కువ, బలహీనతలే కారణంగా భావించాలి. డాక్టర్ల చికిత్స తరువాత గర్భం దాల్చినప్పటికి మీ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోలేదని తెలుస్తోంది. తల్లి తీసుకునే పోషక ఆహారం, తల్లి మానసిక ఆరోగ్యం లాంటి పలు అంశాలు కడుపులో బిడ్డపై ప్రభావం చూపుతాయి. అయితే జరిగిన అనర్థాన్ని తలుచుకుని కుమిలి పోవడం వల్ల ప్రయోజనం లేదు. డాక్టర్లు, నిపుణుల సలహా మేరకు పాప ఆరోగ్యం మెరుగు పరచుకోండి మీరు కూడా మారడానికి ప్రయత్నించండి.

# ఇంట్లోనే వెన్న చేద్దామిలా !



పెరుగు, మజ్జిగ వినియోగం పెరుగుతుంది. పాత రోజుల్లో అయితే... మజ్జిగని ఇంట్లో చిలికేవారు. దీనికోసం కవ్వాలుండేవి. ఇప్పుడైతే మజ్జిగ, వెన్న, పెరుగు అన్నీ రెడీమేడ్గానే తెచ్చుకుంటున్నాం. కానీ పిల్లలకి అన్నీ తెలియాలన్నా, ఇంట్లోనే కమ్మని వెన్నని తయారు చేసుకోవాలన్నా ఈ పరికరం మీకు సహకరిస్తుంది. ఇది బటర్ చర్నర్. కిందున్న గాజు సీసాలో పెరుగు వేసి మూత బిగించి ఆ పిడిని తిప్పితే చాలు. నాలుగైదు నిమిషాలకు పాల నుంచి తాజా వెన్న వెరవుతుంది. వంటల్లోకి, పిల్లలకు పెట్టడానికి బాగుంటుంది. పైగా ఇలా చిలకడాన్ని పిల్లలు ఆస్వాదిస్తారు కూడా.

# వారణాసి రుచులు

ఆధ్యాత్మిక కేంద్రం బెనారస్ అదేనండీ వారణాసి వివిధ రకాల వంటకాలకీ ప్రసిద్ధి. ముఖ్యంగా పాన్లకి పెట్టింది పేరు. అమితాబ్ నటించిన కైకే పాన్ బెనారస్ వాలా.. ఎంత పెద్ద హిట్టో తెలుసా! పాన్‌తో పాటు అక్కడ దొరికే ఆ వంట కాలేంటో తెలుసుకుందాం ...



**సబ్జి కచోరీ** వేడివేడి కచోరీలు వాటితో పాటే వేడి అలూకూర వారణాసి ప్రత్యేకం.ఒక్క కచోరీ తిన్నా చాలు కడుపు నిండిపోతుంది. అంత రుచిగా, పెద్దగా ఉంటాయి.

**చెనాదహేవడా,** తీయని పెరుగులో ముంచిన వడలు.. జీలకర్రపొడి, నల్లుప్పు రుచితో భలే ఉంటాయి.

**బట్టిచోక** గోధుమ పిండితో చేసిన చిన్నచిన్న ముద్దలని బొగ్గులమీద కాల్చి, వంకాయ కూరతో పెడుతుంటారు. వారణాసిలో ఏ మూలకెళ్లినా వేడివేడి బట్టీ చోకాలు దొరుకుతాయి. **బనారసీ తండాయి;** చిక్కని పాలతో చేసిన లస్సీలు వివిధ రకాల పండ్ల ఫ్లేవర్లతో దొరకడం ఈ లస్సీల ప్రత్యేకం. **చూడా మేటర్:** అటుకులని వేయించి, పచ్చి బఠాణీలతో చేసే వంటకం ఇది. ఇంగువ, మిరియాలపొడి వేసి చేస్తే ఈ వంటకాన్ని పర్యటకులు చాలా ఇష్టంగా తింటారు.

# ద్వారకలో తిలక్ మహాశయుడు

లోకమాన్యుడు **'స్వాతంత్ర్యము** నా జన్మ హక్కు' అని గర్జించాడు. గర్జించుటే కాదు, అనేక యోగులను కూడా ధరించాడు ఆ విషయంలో. తిలక్ వస్తున్నాడు అన్నారు సాయి ద్వారకామాయిలో కూర్చుని. అందరూ వామన్ మహారాజ్ తిలక్ అనబడే యోగి వస్తున్నాడని అనుకున్నారు. ఆ రోజు మే 19, 1917. బాలగంగాధర తిలక్ రావటాన్ని చూచి అందరు అవాక్కయ్యారు. ఈ విషయాన్ని శ్రీ సాయి చరిత్ర రచయిత గ్రంథస్తం చేయలేదు. గ్రంథస్తం చేసిన వారిఓ ఒకరు కపర్దే వివరాలు ఇలా ఉన్నాయి.



ఆధ్యాత్మికం

మేము సంగమనేరులో పెద్ద లాయరైన పంత్‌గారి ఇంటినుండి షిరిడి 10 గంటలకు చేరి దీక్షిత్ వాడాలో బస చేసాము. అప్పటికే అక్కడ బాపూ సాహెబ్ బూటీ, నారాయణ రావు పండిట్ ఉన్నారు. నా పాత స్నేహితులు మాధవరావ్ దేశ్‌పాండే, జోగ్, ఇతరులు కూడా కలిసారు.



మేము మసీదుకు వెళ్లి సాయి మహారాజ్‌కు వందనములు తెలిపాము. ఆయన అంతగా ఆనందంగా ఉండటం ఇంతకు మునుపెన్నడూ మేము చూడలేదు. మామూలు ప్రకారం ఆయన దక్షిణ అడిగితే మేమంతా సమర్పించాం. సాయి తిలక్‌ను చూస్తూ మనుషులు చెడ్డవారు. నీ ఆలోచనలు గుప్తంగా ఉంచు అన్నారు. నేను నమస్కరించాను. ఆయన నా నుండి కొన్ని రూపాయలు తీసుకున్నారు. కేల్కర్, అక్కడ ఉన్న వారు కూడా దక్షిణ సమర్పించారు. మాధవరావు మేమంతా యావలా వెళ్లడానికి బాబాను అనుమతి వేడగా ఈ ఎండలో ఎందుకు వెళదామనుకుంటున్నారు? దోవలో చావటానికా? సాయంత్రం చల్లబడ్డ తరువాత వెళ్లండి శ్యామా! వీళ్లకు భోజనం పెట్టు అన్నారు సాయి. మాధవరావు ఇంట్లో భోజనం చేసి, కాసేపు విశ్రమించి మళ్లీ మసీదుకు వెళ్ళాం. సాయి మహారాజు నిద్రపోతున్నట్లు పడుకు న్నారు. భక్తులు తిలక్‌కు చావడి దగ్గర తాంబూలం ఇచ్చారు. మళ్ళీ మేము మసీదుకు వెళ్ళాం. సాయి మహా రాజు లేచి కూర్చొని మాకు ఊదీ ప్రసాదాన్ని ప్రసాదించి, మేము వెళ్ళటానికి అనుమతించారు. మేమందరము మోటారు వాహనంలో బయలుదేరి మా స్వస్థలాలకు వెళ్ళాం. సాయిబాబా ఆశీస్సులు సామాన్యుల పైనా, కుటుంబాలపైనే కాదు దేశ నాయకుల మీదా వారి ఆశీస్సులుంటాయి.

**- యం.పి.సాయినాథ్**

## యుఎస్ ఓపెన్..
# లెజెండ్ వీనస్ విలియమ్స్ ఓటమి



**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్, మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్ ఓటమితో వీనస్ విలియమ్స్ జోడీ ప్రచారం ముగిసింది. న్యూయార్క్‌లో జరిగిన ఈ టర్నీలో అమెరికన్ లెజెండ్ వీనస్ విలియమ్స్, ఆమె కెనడా భాగస్వామి లేలా ఫెర్నాండెజ్ యుఎస్ ఓపెన్ మహిళల డబుల్స్ డ్రా నుండి నిష్క్రమించారు, తర్వాత నంబర్ 1 సీడ్ అమెరికన్ టేలర్ టౌన్సెండ్-చెక్ రిపబ్లిక్‌కు చెందిన కాటెరినా సినియాకోవా చేతిలో ఓడిపోయారు.

దీంతో టౌన్సెండ్-సినియాకోవా జంట వీనస్/ఫెర్నాండెజ్ జోడీని 6-1, 6-2 తేడాతో ఓడించి సెమీఫైనల్లోకి ప్రవేశించారు. డిఫెండింగ్ ఛాంపియన్స్, ఆల్ ఇటాలియన్ జట్టు సారా ఎర్రానీ, జాస్మిన్ పావోలిని వరుసగా యుఎస్ ఓపెన్ మహిళల డబుల్స్ టైటిళ్లను గెలుచుకునే అన్వేషణతో ఉండగా, వారి తుది స్కోరు, 61, 76(5). అలాగే మరో చోట, 3వ సీడ్ కెనడాకు చెందిన గాబ్రియేలా డబ్రోవ్స్కి-న్యూజిలాండ్‌కు చెందిన ఎరిన్ రౌట్‌లిఫ్ మొదటి సెట్‌ను 11వ సీడ్ హంగేరీకి చెందిన టిమియా బాబోస్-బ్రెజిల్‌కు చెందిన లూయిసా స్టెఫానీ చేతిలో 0-6 తేడాతో ఓడిపోయారు. 2023 యుఎస్ ఓపెన్ మహిళల డబుల్స్ ఛాంపియన్లైన ఈ అభిమాన ద్వయం రెండవ రెండు సెట్‌లను కైవసం చేసుకునే ప్రయత్నంలో డబ్రోవ్స్కి/రౌట్‌లిఫ్‌తో జరిగిన చివరి మ్యాచ్ స్కోరు 0-6, 6-4, 6-4గా ఉంది. ఇక వింబుల్డన్ ఛాంపియన్లు, 4వ ర్యాంక్ సీడ్లు వెరోనికా కుడెర్మెటోవా-జర్మనీకి చెందిన ఎలిస్ మెర్టెన్స్ 5వ ర్యాంక్ సీడ్లు మిర్రా ఆండ్రీవా-దయానా ష్నైడర్‌పై 6-4, 6-2 తేడాతో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసింది.

# నంబర్ 1 వన్డే ఆల్ రౌండర్‌గా సికందర్




**న్యూఢిల్లీ:** హరారేలో శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల సిరీస్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత జింబాబ్వేకు చెందిన సికందర్ రజా తాజా ఐసిసి పురుషుల ఒడిఐ ర్యాంకింగ్స్‌లో తొలిసారిగా ఆల్ రౌండర్ శిఖరాగ్రానికి చేరుకున్నాడు. ఈ ర్యాంకింగ్స్‌లో వరుసగా 2, 3 స్థానాల్లో ఉన్న ఆఫ్ఘనిస్తాన్ జంట అజ్మతుల్లా ఒమర్జాయ్, మహ్మద్ నబీలను అధిగమించాడు. రజా చేసిన 151 పరుగుల మొత్తం బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తొమ్మిది స్థానాలు ఎగబాకి 22వ స్థానానికి చేరుకున్నాడు. బౌలర్లలో కూడా అతను ఒక స్థానం ఎగబాకి 38వ స్థానానికి చేరుకున్నాడు. ఇక శ్రీలంక ఓపెనర్ పాతుమ్ నిస్సాంక ఏడు ఎగబాకి 13వ స్థానానికి చేరుకోగా, శ్రీలంకకు చెందిన జనిత్ లియానేజ్ (13 ఎగబాకి 29వ స్థానానికి), జింబాబ్వేకు చెందిన సీన్ విలియమ్స్ (3 ఎగబాకి 47వ స్థానానికి) చేరుకున్నారు. ప్రొటీస్ స్పిన్నర్ కేశవ్ మహారాజ్ శ్రీలంక స్పిన్నర్ మహీష్ తీక్షణను ఓడించి ఏకైక నంబర్ 1 స్థానాన్ని దక్కించుకున్నాడు, జోఫ్రా ఆర్చర్ (ఆరు ఎగబాకి 19వ స్థానానికి) మరియు లుంగి న్గిడి (ఐదు ఎగబాకి 23వ స్థానానికి) మ్యాచ్ తర్వాత బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో మెరుగయ్యారు. శ్రీలంకకు చెందిన అసిత ఫెర్నాండో ఆరు స్థానాలు ఎగబాకి 31వ స్థానానికి చేరుకోగా, దిల్షాన్ మధుశంక తొలి హరారే వన్డేలో 462తో మ్యాచ్ గెలిచేలా చేసిన హ్యాట్రిక్ అతనిని 60వ స్థానం నుండి 52వ స్థానానికి చేర్చింది. జాద్రాన్ 12 ఎగబాకి 20వ స్థానానికి చేరుకోగా, అటల్ 346 ఎగబాకి 127వ స్థానానికి చేరుకున్నారు. బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో పాకిస్తాన్ బ్యాటర్ హసన్ నవాజ్ (రెండు ఎగబాకి 31వ స్థానానికి) ఎగబాకగా, సుఫియాన్ ముఖీమ్ (11 ఎగబాకి 22వ స్థానానికి), షాహీన్ అఫ్రిది (ఎనిమిది ఎగబాకి 26వ స్థానానికి, మహ్మద్ నవాజ్ (15 ఎగబాకి 43వ స్థానానికి) బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో పైకి ఎగబాకిన వారిలో ఉన్నారు.



## బుచ్చిబాబు ట్రోఫీ ఫైనల్‌కు హైదరాబాద్

**న్యూఢిల్లీ:** బుచ్చిబాబు ట్రోఫీ 2025లో హర్యానాను ఓడించి హైదరాబాద్ ఫైనల్‌కు చేరుకుంది. బుచ్చిబాబు ఇన్విటేషనల్ టోర్నమెంట్‌లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో హర్యానా కంటే హైదరాబాద్ మెరుగ్గా రాణించి ఫైనల్‌కు చేరుకుంది. 272 పరుగుల లక్ష్య ఛేదనలో డిఫెండింగ్ ఛాంపియన్ హర్యానాను 181 పరుగులకే కుప్పకూల్చడంతో ఎడమచేతి వాటం స్పిన్నర్ నితిన్ సాయి 44 పరుగులకు 7 వికెట్లు పడగొట్టాడు. మూడో రోజు ఒకే ఓవర్‌లో రెండు వికెట్లు తీసిన నితిన్ సాయి, ఇన్నింగ్స్ అంతటా హర్యానా బ్యాటర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఓవర్‌నైట్ బ్యాటర్లు హిమాన్షు రాణా, లక్ష్య దలాల్ మర్నాడుమ్యాచ్‌ను ఉత్సాహంతో ప్రారంభించారు. ముఖ్యంగా ఎడమ చేతి వాటం స్పిన్నర్ అనికేత్‌పై బౌండరీలు బాదారు. మునుపటి ఇన్నింగ్స్‌లో హర్యానా తరఫున అత్యుత్తమ బ్యాట్స్‌మన్ హిమాన్షు మరోసారి సత్తా చూపించాడు. వారి భాగస్వామ్యం పెరిగేకొద్దీ, హర్యానా జట్టు లక్ష్యాన్ని ఛేదించడానికి మరింత కష్టపడాల్సి వచ్చింది. అయితే కెప్టెన్ రాహుల్ సింగ్ రెండు ఓవర్లు మాత్రమే వేగంగా బౌలింగ్ చేశాడు. లక్ష్య (91 బంతుల్లో 36) ఇచ్చిన బంతిని బంతితో స్లిప్‌లోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాతి ఓవర్‌లో, హిమాన్షు (76 బంతుల్లో 46) రోహిత్ రాయుడు బౌలింగ్‌లో షార్ట్ లెగ్ వద్ద అద్భుతమైన క్యాచ్‌కు దొరికాడు. సుమిత్, ధీరు సింగ్ 84 బంతుల్లో 41 పరుగులు జోడించి హర్యానా ఆశలను సజీవంగాఉంచారు. అయితే, లంచ్‌తర్వాత, హర్యానా జట్టు ప్రతిఘటన విఫలమైంది. తర్వాత యశ్వర్ధన్ దలాల్ ధీరు (72 బంతుల్లో 35) స్టంప్‌లను కొట్టాడు. పార్థ్ వాట్స్ (40 బంతుల్లో 32) మూడు సిక్సర్లు మరియు రెండు ఫోర్లు బాదాడు, కానీ అనివార్యమైన విజయాన్ని ఆలస్యం చేశాడు. 4 వికెట్లకు 125 పరుగుల నుండి, హర్యానా మిగిలిన వికెట్లను కేవలం 56 పరుగులకే కోల్పోయింది.

# ఆసియా కప్‌లో హైటెన్షన్ మ్యాచ్‌లు

**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2025కు కౌంటౌన్ ప్రారంభమైంది. ఈ నెల 9వ తేదీ నుండి ఈ టోర్నీ ప్రారంభం కానుంది. ఆసియాకప్ టోర్నీ లెక్కలేనన్ని ఉత్కంఠభరిత మ్యాచ్‌లను సృష్టించింది. అటువంటి ఆసియా కప్ చరిత్రలో అత్యంత హైటెన్షన్ కలిగిన మ్యాచ్‌ల్లో బంగ్లాదేశ్, ఇండియా 2018 ఫైనల్స్ ఒకటిగా ఉంది. 2018 ఫైనల్ నిజంగా ఒక క్లాసిక్. మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ లిట్టన్ దాస్ చేసిన అద్భుతమైన 121 రన్స్ సాయంతో 222 పరుగులు చేసింది. కుల్దీప్ యాదవ్ 3/45 గణాంకాలతో రాణించాడు. రోహిత్ శర్మ 48 పరుగులు మాత్రమే అత్యధిక స్కోరు. ముఖ్యంగా కెప్టెన్‌గా రోహిత్‌కు ఇది తొలి బహుళజాతి టోర్నమెంట్. మిడిల్ ఆర్డర్ పతనం, దినేష్ కార్తీక్, ఎంఎస్ ధోని నెమ్మదిగా రాణించడంతో మ్యాచ్ ఫలితాన్ని తగ్గించింది. లాస్టోవర్లో 6 రన్స్ అవసరమైనప్పుడు, కేదార్ జాదవ్, కుల్దీప్ చివరి 3 వికెట్లు తేడాతో భారత్ నాటకీయ విజయాన్ని సాధించింది. ఇక 2014 ఎడిషన్‌లో అత్యంత గుర్తుండిపోయే ఆటలలో ఒకటైన బంగ్లాదేశ్, పాకిస్తాన్ మ్యాచ్. అనాముల్ హక్ సెంచరీ (100), ఇమ్రుల్ కాయేస్,



మోమినుల్ హక్, ముష్ఫికర్ రహీమ్‌ల అర్ధ సెంచరీలతో 326 పరుగులు చేశారు. పాకిస్తాన్ ప్లేయర్స్ అహ్మద్ షెహజాద్ (103), మహ్మద్ హాఫీజ్ (52), ఫవాద్ ఆలం (74), షాహిద్ అఫ్రిది (25 బంతుల్లో 59) అద్భుతమైన ఛేదనకు దోహదపడ్డారు. అల్ అమీన్ హుస్సేన్ బౌలింగ్‌తో మ్యాచ్ చివరి ఓవర్ వరకు కొనసాగింది. కేవలం ఒక బంతి మిగిలి ఉండగానే 3 వికెట్ల తేడాతో ఉత్కంఠభరితమైన విజయాన్ని నమోదు చేసింది. ఇక భారత్, పాకిస్థాన్ మధ్య జరిగిన మ్యాచ్ 2014 అంచనాలకు తగ్గట్టుగానే ఆడాయి. మొదట బ్యాటింగ్ చేసిన రోహిత్ శర్మ (56), అంబటి రాయుడు (58), రవీంద్ర జడేజా (52) సారథ్యంలో 245 పరుగులు చేసింది. కెప్టెన్ విరాట్ కోహ్లీ తన అంచనాలను అందుకోలేక ఉమర్ గుల్ చేతిలో 5 రన్స్‌కే ఔటయ్యాడు. పాకిస్తాన్ తరఫున సయీద్ అజ్మల్ తన 10 ఓవర్లలో 40 రన్స్‌కు 3 వికెట్లు పడగొట్టాడు. చివరి ఓవర్లో లక్ష్యాన్ని ఛేదించిన పాకిస్తాన్ ఇంకా




రెండు బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది. మహ్మద్ హాఫీజ్ 75 రన్స్, 2 వికెట్లు తీసుకుని కీలక ఆటగాడిగా నిలిచాడు. అయితే, మ్యాచ్‌లో నిజమైన హీరో షాహిద్ అఫ్రిది చివరి ఓవర్‌లో 2 రెండు సిక్సర్లు కొట్టి మెన్ ఇన్ గ్రీన్ జట్టుకు విజయాన్ని అందించాడు.



# దక్షిణాఫ్రికా ఏకపక్ష విజయం
## 175 బాల్స్ ఉండగానే ఇంగ్లాండ్ చిత్తు

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికా ఇంగ్లాండ్ పర్యటనను విజయంతో ప్రారంభించింది. 3 మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తొలి మ్యాచ్ లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో జరిగింది. టాస్ ఓడిన తర్వాత, మొదట ఆడుతున్నప్పుడు ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ కేవలం 131 పరుగులకు కుదించబడింది. దక్షిణాఫ్రికా దూకుడుగా బ్యాటింగ్ చేసి 20.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 7 వికెట్ల తేడాతో గెలిచింది. ఇంగ్లాండ్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో పేలవమైన ఆరంభాన్ని నమోదు చేసింది. బెన్ డకెట్ మూడో ఓవర్‌లోనే ఔటయ్యాడు. దీని తర్వాత, జో రూట్, జేమీ స్మిత్ రెండో వికెట్‌కు 32 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. రూట్ 14 పరుగులు చేసి పెవిలియన్‌కు వచ్చాడు. కెప్టెన్ హ్యారీ బ్రూక్ 12 పరుగులు చేసి రనౌట్ అయ్యాడు. ఈలోగా జేమీ స్మిత్ తన అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. 48 బంతుల్లో 54 పరుగుల ఇన్నింగ్స్ ఆడి అతను ఔటయ్యాడు. దీని తర్వాత, వికెట్లు పడటం ప్రారంభించాయి. ఇంగ్లాండ్ జట్టులోని చివరి 7 మంది బ్యాట్స్‌మెన్ 29 పరుగులు చేసిన తర్వాత ఔటయ్యారు. ఏడుగురు ఇంగ్లాండ్ బ్యాట్స్‌మెన్ రెండంకెల మార్కును చేరుకోలేకపోయారు. దక్షిణాఫ్రికా తరఫున కేశవ్ మహారాజ్ 4 వికెట్లు పడగొట్టగా, వియాన్ ముల్డర్ 3 వికెట్లు పడగొట్టాడు. ఇక ఐడెన్ మార్క్రామ్ దక్షిణాఫ్రికాకు విస్ఫోటనకరమైన ప్రారంభాన్ని ఇచ్చాడు. తొలి ఓవర్లోనే, మార్క్రామ్ అరంగేట్ర ఆటగాడు సోనీ బేకర్ పై 3 ఫోర్లు కొట్టాడు. అతను కేవలం 23 బంతుల్లోనే అర్ధశతకం బాదాడు. అయితే, ర్యాన్ రికెల్టన్ 55 బంతుల్లో 86 పరుగులు చేసిన తర్వాత, మార్క్రామ్‌ను ఆదిల్ రషీద్ అవుట్ చేశాడు. విజయానికి ముందు, రషీద్ వరుసగా రెండు బంతుల్లో కెప్టెన్ బావుమా, ట్రిస్టన్ స్టబ్స్‌ను అవుట్ చేశాడు. కానీ డెవాల్డ్ బ్రెవిస్ వచ్చిన వెంటనే ఒక సిక్స్ కొట్టి తన జట్టుకు విజయాన్ని అందించాడు.

# గడువు సమీపిస్తున్న ఐటిఆర్!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** రిటర్నులు ఫైల్ చేసేందుకు గడువు సమీపిస్తోంది. అయితే, మరింత సమయం ఇవ్వాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ఈక్రమంలో ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం ఎలాంటి నిర్ణయం తీసుకోనుంది, 2025, మే నెలలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఐటీ రిటర్నులు ఫైల్ చేసేందుకు గడువును జూలై 31 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకు పెంచిన సంగతి తెలిసిందే. సాంకేతిక, నిర్వహణ కారణాలతో గడువు పొడిగించినట్లు చెప్పింది. ఐటీఆర్ ఫారుల, యుటిలిటీల్లో చాలా మార్పులు చేసింది. అదనంగా 46 రోజుల పాటు గడువు పొడిగించడం అనేది ట్యాక్స్ పేయర్లు సన్నద్ధమయ్యేందుకు సరిపోతుందని పేర్కొంది. మరోసారి ఐటీఆర్ గడువు పొడిగించాలని ట్యాక్స్ పేయర్లు, ఛార్టర్డ్ అకౌంటెంట్లు, ట్యాక్స్ కన్సల్టెంట్లు డిమాండ్ చేస్తున్నారు. ఐటీఆర్ ఫారాలను ఆలస్యంగా విడుదల చేయడం, ఎక్సెల్ యుటిలిటీల్లో జాప్యం, సాంకేతిక సమస్యలు, ఇఫైలింగ్ పోర్టల్‌లో ఇబ్బందులు, ఆర్థిక వివరాల్లో తేడాల వంటి కారణాలు చెబుతున్నారు. గతేడాదితో పోలిస్తే ఈసారి ఐటీఆర్ ఫైల్ చేస్తున్న వారి సంఖ్య చాలా తక్కువగా ఉంది. జూలై 31, 2024 వరకే 7 కోట్లకుపైగా ఐటీ రిటర్నులు ఫైల్ అయ్యాయి. కానీ ఈసారి చాలా తక్కువగా రావడం గమనార్హం. ఈ క్రమంలో సెప్టెంబర్ 2వ తేదీ వరకు ఎన్ని రిటర్నులు ఫైల్ అయ్యాయి, ఎన్ని వెరిఫై చేశారు, ఎన్ని ప్రాసెస్ అయ్యాయి అనే గణాంకాలు తెలుసుకుందాం. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం అధికారిక వెబ్‌సైట్‌లోని గణాంకాల ప్రకారం సెప్టెంబర్ 2, 2025 నాటికి మొత్తం 4,35,441 ట్యాక్స్ రిటర్నులు ఫైల్ అయ్యాయి. వీటిల్లో 4,12,74,275 రిటర్నులను ట్యాక్స్ పేయర్లను వెరిఫై చేశారు. అయితే, అందులో కేవలం 2,92,10,555 రిటర్నులను మాత్రమే ట్యాక్స్ విభాగం ప్రాసెస్ చేసింది. ఇంకా కోటికిపైగా ప్రాసెస్ చేయాల్సి ఉంది. వివిధ కారణాలతో ప్రాసెస్ జాప్యం జరుగుతున్నట్లు ఐటీ విభాగం చెబుతోంది. అలాగే ఐటీఆర్ ఫైల్ చేసిన తర్వాత్ దానిని ఇవెరిఫై చేసేందుకు ట్యాక్స్ పేయర్లకు 30 రోజుల గడువు ఉంటుంది. ఆలోపు వెరిఫై చేస్తేనే దానిని వాలిడ్ ఐటీఆర్‌గా ట్యాక్స్ విభాగం పరిగణించి ప్రాసెస్ చేస్తుంది. గత ఆర్థిక సంవవత్సరం గణాంకాలు ఓసారి పరిశీలిస్తే గడువు తేదీ జూలై 31, 2024 నాటికి మొత్తం 7.28 కోట్ల ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్నులు ఫైల్ అయ్యాయి. మొత్తం ఏడాదిలో 9.19 కోట్ల ట్యాక్స్ రిటర్నులు ఫైల్ కావడం గమనార్హం. అయితే, ఈసారి భారీగా తగ్గవచ్చన్న అంచనాలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు ట్యాక్స్ రిబేట్ కల్పిస్తున్న సంగతి తెలిసిందే. దీంతో చాలా మంది ట్యాక్స్ కట్టాల్సిన అవసరం లేకుండా పోయింది. దీంతో గతంలో రిటర్నులు ఫైల్ చేసిన చాలా మంది ఇప్పుడు చేయకపోవచ్చని ట్యాక్స్ నిపుణులు చెబుతున్నారు.

# ఐపిఒకు అర్బన్‌కంపెనీ, బోట్ కంపెనీలు
## 11 కంపెనీల ఐపిఒలు రూ.15వేల కోట్లు టార్గెట్

వాణిజ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** ఈవారంలో 11కంపెనీలు ఐపిఒలు జారీచేసుకునేందుకు స్టాక్ఎక్ఛేంజిల నియంత్రణ బోర్డు సెబీ ఆమోదం తెలిపింది. ఈ ఐపిఒల ద్వారా మొత్తం 15 వేల కోట్ల నిధులు సమీకరించేందుకు కంపెనీలు మాయత్తం అవుతున్నాయి. స్టాక్ ఎక్ఛేంజిల్లో లిస్టింగ్ అయ్యేందుకు సెబీ ఇటీవలే చిన్న కంపెనీలను కూడా ప్రోత్సహిస్తున్న సంగతి తెలిసిందే. వీటిలో భాగంగా ప్రముఖ కంపెనీ అర్బన్ కంపెనీ పబ్లిక్ ఇష్యూకు వస్తోంది. మరో ఎలక్ట్రానిక్స్ కంపెనీ బోట్స్ కూడా ఐపిఒకు వస్తోంది. మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నుంచి అనుమతులు లభించాయి. రూ. 1,900 కోట్లు సమీకరించే లక్ష్యంతో ఐపీఓకు వస్తోంది.

మంచి గ్రోత్ ఉన్న రంగాల్లో వ్యాపారం నిర్వహిస్తోన్న కంపెనీల్లో ఒకటైన అర్బన్ కంపెనీ ఐపీఓ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించింది. ఈ ఐపీఓ ద్వారా రూ. 472 కోట్లు విలువైన తాజా ఈక్విటీ షేర్లు జారీ చేస్తున్నారు. రూ.1,428 కోట్లు విలువైన ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నట్లు అర్బన్ కంపెనీ తెలిపింది. ఇక ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ సెప్టెంబర్ 10, 2025 రోజున ప్రారంభమవుతోంది. సెప్టెంబర్ 12వ తేదీ వరకు కొనసాగుతుంది. ఆసక్తి ఉన్న ఇన్వెస్టర్లు మూడు రోజులు బిడ్డింగ్‌లో పాల్గొనొచ్చు. సెప్టెంబర్ 15వ తేదీన షేర్లు కేటాయింపు ఉంటుంది. ఇక స్టాక్ మార్కెట్ లిస్టింగ్ సెప్టెంబర్ 27వ తేదీన జరుగుతుంది.

ఈ ఐపీఓకు బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా కోటక్ మహీంద్రా క్యాపిటల్ కో లిమిటెడ్ వ్యవహరిస్తోంది. అలాగే ఎంయూఎఫ్‌జీ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తోంది. వినియోగదారులు తమ ఇంటి క్లీనింగ్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ వర్క్, గృహోపకరణాల మరమతు, బ్యూటీ చికిత్సలు, మసాజ్ థెరపీ వంటి సర్వీసులు అందిస్తోంది. నేటివ్ బ్రాండ్ పేరుతో హోమ్ సొల్యూషన్స్ అందిస్తోంది ఈ కంపెనీ. వాటర్ ప్యూరిఫయర్లు, ఎలక్ట్రానిక్ డోర్ లాక్స్ సైతం అందిస్తోంది. అలాగే బోట్ కంపెనీ కూడా రూ.2వేల కోట్ల నిధులు సేకరించేందుకు సెబీనుంచి అనుమతులు పొందింది.



## లాభాల్లో దూసుకెళ్లిన
# సెన్సెక్స్ నిఫ్టీ

**ముంబయి, సెప్టెంబరు 3:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిశాయి. పరోక్ష పన్నుల వ్యవస్థలో ఇకపై రెండే రెండు శ్లాబులను ఏర్పాటుచేయాలన్న నిర్ణయంతో జరుగుతున్న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంపై ఇన్వెస్టర్లు, ట్రేడర్లు ఎక్కువ ఫోకస్ పెంచారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ సమావేశం ఫలితాలపై ట్రేడర్లు ఆసక్తిచూపించారు. జీఎస్టీ స్లాబులను మార్చానున్నట్లు ఇప్పటికే ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన విషయం తెలిసిందే. కౌన్సిల్ నిర్ణయానికి ముందు ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలపడింది. ఈ క్రమంలో మార్కెట్లు లాభాల్లో కొనసాగాయి. ఏఏ రంగాలకు లాభం చేకూరుతుందన్న అంశాలపైనే ట్రేడర్లు ఎక్కువ ఆశచూపించారు. క్రితం సెషన్‌తో పోలిస్తేసెన్సెక్స్ 80, 295.99 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,004.60 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్..గరిష్ఠంగా80,671.28 పాయింట్ల వరకు పెరిగింది. చివరకు 409.83 పాయింట్ల లాభంతో 80,567.71 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 135.45 పాయింట్లు పెరిగి 24,715.05 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,415 షేర్లు లాభపడగా..1,333 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో టాటా స్టీల్, హిందాల్కో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, కోల్ ఇండియా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, టైటాన్ కంపెనీ, ఎంఅండ్ఎం, ట్రెంట్, ఐటీసీ, ఎటర్నల్, టాటా మోటార్స్ లాభాల్లో కొనసాగాయి. ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ఎన్‌టీపీసీ, విప్రో, హెచ్‌యూఎల్, టీసీఎస్, నెస్లే, టెక్ మహీంద్రా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అదానీ పోర్ట్స్ నష్టాల్లో కొనసాగాయి.

# సంచార్‌సాథీతో 2కోట్ల మొబైల్‌ఫోన్లు కట్!
## డివోటి కార్యదర్శి నీరజ్ మిట్టల్





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 3:** మోసాలకు పాల్పడుతున్నారన్న అభియోగాలపై దేశంలో మొత్తం రెండుకోట్లకుపైగా ఫోన్ కనెక్షన్లను బ్లాక్‌చేసినట్లు కేంద్ర టెలికమ్యూనికేషన్ శాఖ డాట్ కార్యదర్శి నీరజ్ మిట్టల్ తెలిపారు. సంచార్‌సాథీతో ఇలాంటి వాటికి అడ్డుకట్టవేసామన్నారు. దక్షిణగోవాలో డివోటీ నిర్వహించిన సమావేశంలో ఆయన వర్చువల్‌ప్రసంగించారు. దేశంలో సైబర్‌భద్రతను పెంచేందుకు డివొటి అనేక చర్యలుచేపట్టిందన్నారు. ప్రతి రంగంలోనూ టెలికాం పాత్రపెరిగిందని, వినియోగార్ల సంఖ్య పెరిగినట్లే ఆర్తిక రంగంలో టెలికాం వనరుల దుర్వినియోగంకూడా పెద్ద ఎత్తున నమోదవుతోందన్నారు. ఆర్థిక సంస్థలకు ఉపకరించే డిజిటల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్‌ను డివోటి అభివృద్ధిచేసిందని, ఇది సైబర్ సురక్షిత వాతావరణం అందిస్తున్నట్లుమిట్టల్ తెలిపారు. డివోటి కేంద్రీకృత పర్యవేక్షణ వ్యవస్థను కూడా అప్‌గ్రేడ్‌చేస్తున్నట్లు మిట్టల్ తెలిపారు.

# వింటేజ్ జాబితాలోకి ఐఫోన్ పాత మోడళ్లు!

**ముంబయి, సెప్టెంబరు 3:** ప్రముఖ కంపెనీ ఆపిల్ త్వరలోనే ఐఫోన్ 17 సిరీస్‌ను లాంచ్ చేస్తున్న క్రమంలో పాత ఐఫోన్లు, ఐప్యాడ్లు, మ్యాక్‌లను 'వింటేజ్', ఆబ్సోలేట్' జాబితాలో చేర్చింది. ఆపిల్ ఈ విధానాన్ని చాలాకాలంగా అమలు చేస్తున్నది. పాత డివైజెస్‌ను దశలవారీగా సేవల నుంచి తొలగిస్తూ యూజర్లు కొత్త మోడల్స్‌కు మారేలా కంపెనీ ప్రోత్సహిస్తుంది. ఐఫోన్ ఎక్స్‌ఎస్, ఐఫోన్ 8 ప్లస్‌లను 'వెంటేజ్' జాబితాలో చేర్చింది. కంపెనీ ఐదు నుంచి 7 సంవత్సరాల కిందట డిస్‌కంటిన్యూ చేసిన డివైజ్‌లు వింటేజ్ లిస్ట్‌లోకి వెళ్తాయి. ఐఫోన్ ఎక్స్‌ఎస్ సెప్టెంబర్ 2018లో లాంచ్ అయ్యాక 2019లో ఆపేసింది. పెద్ద వేరియంట్ అయిన ఐఫోన్ ఎక్స్‌ఎస్ మాక్స్‌ని ఇప్పటికే 2004 నవంబర్‌లో వింటేజ్ లిస్టులో చేర్చింది. ఐఫోన్ 8 ప్లస్, 2017లో విడుదలైన ఈ ఫోన్ ఇప్పుడు అదే జాబితాలోకి వెళ్లింది. వింటేజ్ కేటగిరిలో ఉన్న ఫోన్లకు అధికారిక ఆపిల్ సర్వీసెస్ సెంటర్లలో మరమ్మతులు చేస్తే మాత్రమే అయ్యేందుకు అవసరమైన పార్ట్స్ అందుబాటులో ఉన్నంత వరకు సేవలు లభిస్తాయి. ఇక ఐపాడ్ 5ని ఆపిల్ ఇప్పుడు ఆబ్సొలెట్ జాబితాలో చేరింది. ఈ జాబితాలో ఉన్న డివైజ్‌లకు అధికారిక సేవలు, స్పేర్ పార్ట్స్, రిపేర్ చేసే అవకాశం ఉండదు. అలాంటి వినియోగదారులు ఇక థర్డ్ పార్టీ రిపేర్ షాపులపైనే ఆధారపడాల్సి ఉంటుంది. అదే సమయంలో మ్యాక్ మిని సైతం ఇప్పటికే వింటేజ్ జాబితాలో ఉంది. దాని అర్థం ఐఫోన్ ఎక్స్‌ఎస్‌లాంటి మోడల్స్‌కు భవిష్యత్తులో ఎలాంటి అధికారిక సపోర్ట్ ఉండదు. ఐఫోన్ ఎక్స్‌ఎస్, ఐఫోన్ 8 ప్లస్ వాడుతున్న యూజర్లు అంతా యథావిధిగా వాడుకోవచ్చు. కానీ, భవిష్యత్‌లో విడిభాగాలు దొరకడం కష్టంగా మారుతుంది. కానీ, మరమ్మతులు చేయడం కష్టం అవుతుంది. ఐపాడ్ 5 వినియోగదారులకు ఇక ఆపిల్ వైపు నుంచి ఎలాంటి సపోర్ట్ ఉండదు. మ్యాక్ మిని 2018 వాడుతున్నవారు ప్రతిసారి సర్వీస్ సపోర్ట్ కోరే ముందు సంబంధిత సెంటర్లలో అందుబాటులో పార్ట్స్ ఉన్నాయా లేదా అనేది ముందుగా తెలుసుకోవాల్సి ఉంటుంది.



## రూ.1.10 లక్షలకు చేరనున్న
# తులం బంగారం!
## ఐసిఐసిఐ రీసెర్చి గ్రూప్ అంచనా




**ముంబయి, సెప్టెంబరు 3:** పసిడి ధరలు కొనుగోలుదారులకు షాక్ ఇస్తున్నాయి. ఇటీవల వరుసగా పెరుగుతూ వస్తూ సరికొత్త గరిష్ఠాలను తాకాయి. రాబోయే రోజుల్లోనూ బంగారం ధరలు పెరుగుతూనే ఉంటాయని ఐసీఐసీఐ బ్యాంక్ ఎకనామిక్ రీసెర్చ్ గ్రూప్ వెల్లడించింది. ఈ ఏడాది బంగారం తులానికి రూ.99,500 నుంచి రూ.1.10లక్షల మధ్య ట్రేడవుతుందని అంచనా. వచ్చే ఏడాది తొలి అర్ధభాగం వరకు ధర తులం ధర రూ.1.10లక్షల నుంచి రూ.1.25లక్షలకు పెరుగుతుందని పేర్కొంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ అంచనా వేసిన దానికంటే బలహీనపడితే అదనపు నష్టాలు వచ్చే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ఈ సమయంలో సగటు డాలర్ రూపాయి మారకం రేటు రూ.87 నుంచి రూ.89 మధ్య ఉంటుందని అంచనా. ఈ ఏడాది ఇప్పటి వరకు బంగారం ధరలు దాదాపు 33శాతం పెరిగాయి. యూఎస్ ఫెడర్ రిజర్వ్ ద్రవ్య విధాన పరిమితి సడలింపు, ఆర్థిక వ్యవస్థపై సంస్థాగత ఆందోళనలు బంగారం పెరుగుదలకు దన్నుగా నిలుస్తున్నాయి. ఈ ఏడాదిలో ప్రపంచ బులియన్ సగటున ఔన్స్‌కు 3400 నుంచి 3600 డాలర్ల వరకు ఉంటుందని అంచనా. 2026 తొలి అర్ధభాగంలో ఔన్స్‌కు 3,600 నుంచి 3,800 డాలర్ల దాకా వరకు పెరుగుతుందని విశ్లేషకుల అంచనా. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరిగితే ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. అమెరికా ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక బలహీనతలపై కొనసాగుతున్న ఆందోళన కారణంగా మధ్యస్త కాలంలో బంగారం ధరలు పెరుగుతూనే ఉంటాయని భావిస్తున్నారు. సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నా బంగారం కొనుగోలు స్వల్ప తగ్గుదల ఉన్నప్పటికీ గోల్డ్ పెరిగే అంచనాలు అలాగే ఉన్నాయని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. భారతదేశ దిగుమతులు జూన్లో 1.8 బిలియన్ డాలర్ల నుంచి జూలై 2025లో 4.0 బిలియన్ డాలర్లకు పెరిగాయి. పండుగల సీజన్‌కు ముందు బలమైన డిమాండ్‌ను ప్రతిబింబిస్తుంది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ దాది గోల్డ్ ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు రెట్టింపయ్యాయి. గోల్డ్ ఎక్స్ఛేంజ్‌ట్రేడెడ్ ఫండ్స్ (ఇటిఎఫ్)లో పెట్టుబడిదారుల ఆసక్తి స్పష్టంగా కనిపించిందని కూడా నివేదిక పేర్కొంది. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఆంఫీ) డేటాను ఉదహరించింది. జూలైలో రూ.12.6 బిలియన్ల నికర పెట్టుబడి పెట్టినట్లు నివేదిక చూపించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.